చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో

# ప్రతి గడపకూ తాగునీటి కనెక్షన్



- భూగర్భ డ్రైనేజ్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం
- వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం
- మంగళగిరి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మొదలైంది



- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి
- మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్
- మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో 372మందికి శాశ్వత పట్టాలు

2

### రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా

## ఉచితంగా ఇంటి పట్టా ఇచ్చారు..

5

- పేదవారికి అండగా నిలిచిన నాయకుడు నారా లోకేష్
- మా సొంతింటి కలను నెరవేర్చారు -కుంచనపల్లిలో ఇంటి పట్టాల పంపిణీలో లబ్ధిదారుల హర్షాతిరేకాలు

*మంగళగిరిలో **2029** ఎన్నికలలోపు ప్రతి గడపకీ తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజీ పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకీ కట్టుబడి ఉన్నానని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా **372**మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరిలో **100** పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్దాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే ఏడాది మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.*

## గాడిలో.. సాగునీటి వ్యవస్థ



- కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల నిర్వహణ బిల్లులకు రూ.160 కోట్లు విడుదల
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

7

## వేగంగా పంట నష్టాల ఎన్యూమరేషన్



- బాధిత రైతులందరి వివరాలు నమోదు కావాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి పకడ్బందీగా నమోదు చేయండి
- అధికారులకు మంత్రి అచ్చెన్న ఆదేశాలు

6

## లోకేష్.. 'ది ఇన్వెస్ట్‌మెంట్ హంటర్'!

- పెట్టుబడులకు స్వర్గధామంగా



ఆంధ్రప్రదేశ్


- యువనేత సారథ్యంలో పారిశ్రామిక విప్లవం
- ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం

13

## పర్యాటక వైభవానికి శుభారంభం

- మన కళలు, సంస్కృతికి నిదర్శనం విజయవాడ ఉత్సవ్
- కర్టెన్ రైజర్ వేడుకలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- అక్టోబర్ 11 నుండి 20 వరకు వైభవంగా ఉత్సవాలు
- కృష్ణా తీరాన నేషనల్ లెవెల్ కార్నివాల్‌కు సన్నాహాలు
- విజయవంతం చేయాలంటూ మంత్రి పిలుపు

11





# టీడీపీలోకి వైసీపీ నేతలు

- మంగళగిరి నియోజకవర్గంలో భారీ చేరికలు
- పార్టీలో చేరిన పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షుడు మునగాల
- ఉండవల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లం సంజీవ్‌రెడ్డి
- వైసీపీ సీనియర్ నేతలు ప్రభాకర్ రెడ్డి, కట్టెపోగు బాబురావు
- గుంటూరు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వేమవరపు నారాయణ
- కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

4



## బీసీలకు చంద్రన్న భరోసా

- జగన్‌రెడ్డి పాలనలో రాజకీయ ద్రోహం
- 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారు
- బీసీల అభ్యున్నతికి రూ.32,534 కోట్లతో కూటమి చర్యలు
- 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో ఉన్నాం
- త్వరలోనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం: మంత్రి కొల్లు

8



చైతన్యరథం



## 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో

# ప్రతి గడపకూ తాగునీటి కనెక్షన్

- **భూగర్భ డ్రైనేజి, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం**
- **వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**
- **మంగళగిరి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మొదలైంది**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి**
- **మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్**
- **మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో 372మందికి శాశ్వత పట్టాలు**

తాడేపల్లి (చైతన్య రథం): మంగళగిరిలో 2029 ఎన్నికలలోపు ప్రతి గడపకీ తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజీ పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకీ కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్ధాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే ఏడాది మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### అత్యధిక మెజారిటీ నా బాధ్యత పెంచింది

"నేను మంగళగిరిలో పుట్టకపోయినా 2019లో మంగళగిరి నా సొంత ఊరుగా భావించి ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీచేశా. ఇక్కడ ప్రజలను అర్థం చేసుకునేలోపే ఎన్నికలు అయిపోయాయి. 5300 ఓట్ల తేడాతో నేను ఆనాడు ఓడిపోయా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ఐదేళ్లు కష్టపడి మీ మనసు గెలుచుకొని ఇక్కడనుంచే శాసనసభ్యుడిగా అసెంబ్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నా. ఎన్నికల ప్రచారంలో ఎన్ని ఓట్లతో నేను 2019లో ఓడిపోయానో, దానిపక్కన ఒక్క సున్నా పెట్టి ఆ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరా. మీరు నన్ను ఎంత ఎక్కువ మెజారిటీతో గెలిపిస్తే అంత బలం వస్తుంది. చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని ఆనాడు హామీ ఇచ్చా. మీ ఆశీస్సులతో ఆంధ్రరాష్ట్ర చరిత్రలోనే టాప్-3 మెజారిటీతో విజయం సాధించా. నేను 53వేల మెజారిటీ అడిగితే, 92వేల ఓట్ల ఆధిక్యతతో నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు. మీరిచ్చిన మెజారిటీతో నా బాధ్యత పెరిగింది. ఆనాటి నుంచి అహర్నిశలు మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తున్నా" అని లోకేష్ స్పష్టం చేశారు.

### రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం

"2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్ధాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చాను. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం. బట్టలు పెట్టి పసుపు, కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం" అని లోకేష్ ప్రకటించారు.

### రాష్ట్రానికి దిక్సూచిగా మంగళగిరి మోడల్

"మంగళగిరిలో మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రికి పేదలపట్ల ఉన్న కమిట్‌మెంట్" అని స్పష్టం చేశారు.

### దేశంలోనే ఆదర్శంగా నిడమర్రు స్కూలు


"ఇంకో పక్కన విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చా. కానీ సొంత నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏదోకటి చేయాలన్న ఉద్దేశంతో నిడమర్రు స్కూలును భారతదేశంలో ఎక్కడాలేని విధంగా తీర్చిదిద్దటం జరిగింది. మొన్న మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళితే

(తరువాయి 3లో..)

### నాపై ఉంచిన నమ్మకానికి రుణం తీర్చుకుంటా



"మంగళగిరి ప్రజలకి అన్ని రకాలుగా అండగా నిలబడాలి, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. 2019-24లో సొంత నిధులు ఖర్చుపెట్టి మంగళగిరి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశా. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పనులు మేము ఆపలేదు. ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళ్తున్నాం. మీరు నాపై ఉంచిన నమ్మకానికి మీ రుణం తీర్చుకుంటున్నా. మీకోసం అహర్నిశలు కష్టపడతా. ఎప్పుడూ మంగళగిరి ప్రజల గురించే ఆలోచిస్తున్నా. నేను వేరే ఏ పనీ పెట్టుకోవట్లేదు. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నా. మీ ఆశీస్సులు ఎప్పుడూ మాకు అవసరం. నాయకుల దగ్గరనుంచి ఓ కార్యకర్త నా వరకు అందరం మీ గురించే ఆలోచిస్తున్నాం. మీరు ఇచ్చిన మెజారిటీ వల్లే ఇంత పెద్దఎత్తున అభివృద్ధి చేయగలుగుతున్నాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గత ఎన్నికల్లో నన్ను గెలిపించినట్లుగానే కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించండి" అని నియోజకవర్గ ప్రజలకు మంత్రి లోకేష్ అప్పీల్ చేశారు.













## 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో

# ప్రతి గడపకూ తాగునీటి కనెక్షన్

(2వ పేజీ తరువాయి.. )

నిడమర్రు స్కూలులో వారి బిడ్డకు సీటు కావాలని నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే మొదలైంది. ఇది కేవలం ఒక నిడమర్రు స్కూలు కాదు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇదేవిధంగా తయారుచేయాలన్న ఆలోచనతో నేను పనిచేస్తున్నా. లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేస్తున్నాం. పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. మూసేసిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. సురక్షితమైన తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గుడులు, చర్చిలు, మసీదులను కూడా ఈరోజు ప్రజా ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చేస్తోంది. స్మశానాలను కూడా అభివృద్ధి చేస్తున్నాం" అని లోకేష్ వివరించారు.



### ఎక్కువ హామీలు ఇవ్వను...ఇచ్చినవన్నీ నిలబెట్టుకుంటా

"నేను ఎక్కువ హామీలు ఇవ్వను. కానీ ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటా. డోర్ టు డోర్ కార్యక్రమం సమయంలో మీరు చెప్పిన సమస్యలన్నీ రాసుకున్నా. ప్రతిదీ నేను మానిటర్ చేస్తున్నా. పురోగతిపై ప్రతివారం సమీక్ష చేస్తున్నా. దాంట్లో భాగంగా ఇంటి పట్టాల కార్యక్రమం చేపట్టాం.

ఇంకా చేయాల్సిన కార్యక్రమాలున్నాయి. యుద్ధ ప్రాతిపదికగా చేయాల్సిన పనులన్నీ తొలుత చేపడుతున్నాం. భూగర్భ డ్రైనేజీ, పైప్‌లైన్ ద్వారా తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రక్రియ పూర్తయిన చోట వెంటనే రోడ్లు వేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.













# టీడీపీలోకి వైసీపీ నేతలు

- మంగళగిరి నియోజకవర్గంలో భారీ చేరికలు
- పార్టీలో చేరిన పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షుడు మునగాల
- ఉండవల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లం సంజీవ్‌రెడ్డి
- వైసీపీ సీనియర్ నేతలు ప్రభాకర్ రెడ్డి, కట్టెపోగు బాబురావు
- గుంటూరు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వేమవరపు నారాయణ
- కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్



ఉండవల్లి (చైతన్య రథం): స్థానిక ఎన్నికలవేళ మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి, తాడేపల్లి, ఉండవల్లి మండలాలకు చెందిన పలువురు సీనియర్ వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. మంగళగిరి పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పట్టణ వైసీపీ మాజీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, ఆయన సతీమణి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్.. మంత్రి లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. తాడేపల్లి రూరల్ ఉండవల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కళ్లం సంజీవ్‌రెడ్డి, కళ్లం సాంబిరెడ్డి, కళ్లం శ్రీనివాసరెడ్డితోపాటు ఆరు కుటుంబాలు, తాడేపల్లి పట్టణానికి చెందిన సీనియర్ వైసీపీ నేత, దుర్గగుడి ట్రస్ట్ బోర్డు మాజీ ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సూరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొల్లి లక్ష్మారెడ్డి, బొమ్మి కోటిరెడ్డితోపాటు నాలుగు కుటుంబాలు, తాడేపల్లి పట్టణానికి చెందిన వైసీపీ నేత దొంతిరెడ్డి వినయ్ కుమార్‌రెడ్డితో పాటు రెండు కుటుంబాలు, మంగళగిరి రూరల్ నిడమర్రుకు చెందిన వైసీపీ సీనియర్ నేత కట్టెపోగు బాబురావుతో పాటు 6 కుటుంబాలు, మంగళగిరి రూరల్ యర్రబాలెంకు చెందిన గుంటూరు బ్రాహ్మణ సంఘం కార్యదర్శి వేమవరపు నారాయణతోపాటు ఐదు కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### మంగళగిరి అభివృద్ధిలో భాగస్వాములవుదాం

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మీరంతా తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉంది. ఎన్నికల ముందు, తర్వాత నాది ఒక్కటే నినాదం, మంగళగిరి అభివృద్ధి. మంచి మెజార్టీతో నన్ను గెలిపిస్తే దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1 తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చా. ప్రసుతం ఏపీ చూపు మంగళగిరి వైపు ఉంది. అందరం మంగళగిరి అభివృద్ధిలో భాగస్వాములవుదాం. ఆసుపత్రి నుంచి స్మశానాల వరకు మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్, గ్యాస్ అందిస్తాం. రెండేళ్లలోనే అన్ని పనులు పూర్తిచేస్తాం. కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందాం. మనందరం ఒక కుటుంబం లాంటివాళ్లం. నమ్మితే నేను ఏదైనా చేస్తా" అని భరోసానిచ్చారు.

మంగళగిరి ప్రజలు నన్ను గుండెల్లో పెటుకుని చూసుకున్నారు. 91వేల మెజార్టీతో గెలిపించారు. మనపై బాధ్యత పెరిగింది. తప్పులు చేయకూడదు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా. వారికి ఏ కష్టం వచ్చినా చూసుకుంటా. మూడొందలు, నాలుగొందల ఏళ్ల తర్వాత మంగళగిరిని అప్పట్లో నారా లోకేష్ అభివృద్ధి చేశారని ప్రజలు చెప్పుకుంటే చాలు. అందుకోసం నిరంతరం కష్టపడుతున్నా. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరికే నా ప్రథమ ప్రాధాన్యత. సమస్యలు ఏవైనా ఉంటే కలిసి పరిష్కరించుకుందాం. ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ తూచా తప్పకుండా పాటించాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం

### మంత్రి లోకేష్‌ను కలిసిన

# అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్

**రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన అంధ క్రికెటర్లకు అండగా నిలవాలని విజ్ఞప్తి**



ఉండవల్లి (చైతన్య రథం): భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. అజయ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో భారత అంధుల క్రికెట్ జట్టు మూడుసార్లు ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్‌ను కలిసిన అజయ్.. రాష్ట్రంలో అంధుల క్రికెట్ అభివృద్ధితోపాటు గతంలో రాష్ట్రం తరపున జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు ప్రోత్సహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేకంగా క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అజయ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తిపట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్.. తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుని అంధ క్రికెటర్లకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ అంధుల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జీ రవీంద్రబాబు పాల్గొన్నారు.





# రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా

## ఉచితంగా ఇంటి పట్టా ఇచ్చారు..

- **పేదవారికి అండగా నిలిచిన నాయకుడు నారా లోకేష్**
- **మా సొంతింటి కలను నెరవేర్చారు**
- **కుంచనపల్లిలో ఇంటి పట్టాల పంపిణీలో లబ్ధిదారుల హర్షాతిరేకాలు**

తాడేపల్లి (చైతన్య రథం): ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా విద్య, ఐటీ మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఉచితంగా శాశ్వత ఇంటి పట్టాలు అందించారని శాశ్వత ఇంటి పట్టాలు అందుకున్న లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. పేదవారికి అండగా నిలిచిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అంటూ మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో జరిగిన మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.


### ఇంటిపట్టాలను ఊహించలేదు



గత 50 ఏళ్లుగా మేం తాడేపల్లిలోని క్రిష్టియన్ పేటలో నివాసం ఉంటున్నాం. రైల్వే ఉద్యోగిగా నేను రిటైర్ అయ్యాను. శాశ్వత ఇంటి పట్టా అందిస్తారని మేం అసలు ఊహించలేదు. గతంలో ఇంటి పట్టా కోసం నేతలవద్ద అనేక అర్జీలు పెట్టుకున్నాం. ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ చేతులమీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది.

**-వై జేసు ప్రసాదరావు, మేరీ ద్వారక**
**క్రిష్టియన్ పేట, తాడేపల్లి**

### రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా ఉచితంగా ఇచ్చారు



క్రిష్టియన్ పేటలో 60 ఏళ్లకు పైగా నివాసం ఉంటున్నాం. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ చేతుల మీదుగా ఉచితంగా శాశ్వత ఇంటి పట్టా అందుకోవడం ఆనందంగా ఉంది. మా కలను నారా లోకేష్ నెరవేర్చారు. ఇలాంటి నాయకుడు దొరకడం మా అదృష్టం.

**-ఇసుకపల్లి ప్రసాద్, విజయ్**
**క్రిష్టియన్ పేట, తాడేపల్లి**


### ఇంటిపై రుణం దొరుకుతుంది



మా తాతల కాలం నుంచీ క్రిష్టియన్ పేటలో నివాసం ఉంటున్నాం. గతంలో మా ఇంటిపై ఎలాంటి రుణాలు అందేవి కావు. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఈ రోజు మా ఆస్తికి పట్టాలివ్వడంపట్ల మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇప్పుడు అందించిన పట్టాలతో మా ఆర్థిక అవసరాలకు ఇంటిపై రుణాలు తీసుకునే అవకాశం కలుగుతుంది.

**-దాసరి మరియదాసు**
**క్రిష్టియన్ పేట, తాడేపల్లి**

### పట్టా కాదు, హక్కు ఇచ్చారు



గతంలో మాకు ఎలాంటి ఇంటి పట్టాలు ఇవ్వలేదు. ఈ రోజు మా ఆస్తికి పట్టాలివ్వడంపట్ల మంగళగిరి ఎమ్మెల్యే, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇది ఇంటి పట్టా ఇవ్వడంకంటే.. మా ఇంటిపై మాకు హక్కులు ఇచ్చినట్టే ఫీలవుతున్నాం. చాలా ఆనందంగా ఉంది. మా ఇల్లు మా సొంతమైంది.

**-ఇసుకపల్లి ఆంటోనీ**
**క్రిష్టియన్ పేట, తాడేపల్లి**

### పేదవారికి అండగా నిలిచారు



గత 30 ఏళ్లుగా మేం వడ్డేశ్వరం గ్రామంలో నివసిస్తున్నాం. శాశ్వత ఇంటి పట్టా రావడం ఆనందంగా ఉంది. మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాత పేదవారికి అండగా నిలిచారు. మంగళగిరికి ఎమ్మెల్యేగా నారా లోకేష్ రావడం మా అదృష్టం. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. మంగళగిరి ఎమ్మెల్యేగా ఎప్పుడూ నారా లోకేషే ఉండాలి.

**-జి.గౌతమి**
**వడ్డేశ్వరం, తాడేపల్లి మండలం**

## దాజీకి సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు




అమరావతి (చైతన్య రథం): హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ద్వారా ప్రజలకు స్ఫూర్తినందిస్తున్న పద్మభూషణ్ అవార్డు గ్రహీత కమలేష్ డి పటేల్ (దాజీ)కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ పోస్టు చేస్తూ.. "దాజీకి మంచి ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలతో కూడిన జీవితం కలగాలి. తన సేవా కార్యక్రమాల ద్వారా మరెన్నో సంవత్సరాలు ప్రజలకు స్ఫూర్తినివ్వాలి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## జాషువా సాహిత్యం సమసమాజానికి స్ఫూర్తి: చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): కులవివక్షను ఎదుర్కొంటూనే తన కలంతో సమాజంలో సమానత్వపు వెలుగులు నింపిన మహాకవి గుర్రం జాషువా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. జాషువా జయంతి సందర్భంగా ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "తన సాహిత్యం ద్వారా సామాజిక అసమానతలపై పోరాడి, సమసమాజ నిర్మాణానికి జాషువా స్ఫూర్తిగా నిలిచారు. జాషువా జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నా" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## భగత్‌సింగ్ త్యాగం చిరస్మరణీయం: సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): యువతలో దేశభక్తిని నింపి, స్వాతంత్ర్య సంగ్రామంలో నవచైతన్యాన్ని రగిలించిన విప్లవవీరుడు భగత్‌సింగ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలోనే ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్టు చేశారు.

### పీఎంఏవై కింద గృహం మంజూరు చేశారు



గత 35 ఏళ్లుగా కుటుంబ సభ్యులతో కలిసి మేం నవులూరులో నివాసం ఉంటున్నాం. రేకుల ఇల్లు కావడంతో వర్షాకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఈదురుగాలులకు రేకులు పడిపోయాయి. మాకు సొంతంగా స్థలం ఉంది. దీంతో రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాం. పీఎంఏవై పథకం కింద మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గృహనిర్మాణ మంజూరు పత్రం అందుకోవడం సంతోషంగా ఉంది. మాకు రూ.2.5 లక్షలమేర సబ్సీడీ అందించారు. ఇందుకు లోకేష్‌కు ధన్యవాదాలు.

**కొత్తపల్లి సరోజిని, లక్ష్మీ**
**నవులూరు, మంగళగిరి మండలం**

### సొంతింటి కల నెరవేర్చారు



ఇలాంటి రోజు వస్తుందని మేం ఊహించలేదు. నూతన వస్త్రాలు బహూకరించి, భోజనం పెట్టి మరీ మంత్రి నారా లోకేష్ గృహనిర్మాణ మంజూరు పత్రం అందించారు. ఎన్నికల ముందు మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చారు. ఇలాంటి విజన్ ఉన్న నాయకుడిని ఇంతవరకు చూడలేదు. మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉంది.

**- సంకూరు గోపయ్య, భవాని**
**ప్రాతూరు, తాడేపల్లి మండలం**

# కూటమి పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష

- మరో 15-20 ఏళ్లు కొనసాగితే సంపూర్ణ అభివృద్ధి
- గొడ్డలి పార్టీకి శాశ్వత సమాధి కడితేనే ఇది సాధ్యం
- చీమకుర్తిలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- కారుమంచి మేజర్ కెనాల్ వద్ద జల హారతి



చీమకుర్తి (చైతన్యరథం): కూటమిపాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కారుమంచి మేజర్ కెనాల్ జల హారతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

సూపర్ ఎల్‌నినో వంటి విపత్కర పరిస్థితుల్లోనూ చీమకుర్తి వంటి మారుమూల ప్రాంతానికి తాగునీటిని అందించడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీటి నిర్వహణలో చూపుతున్న సమర్థత, ముందుచూపును జాతీయ మీడియా గుర్తించి ఆయనను 'వాటర్‌మ్యాన్'గా అభివర్ణించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమన్నారు.

ముఖ్యమంత్రి ముందుచూపుతో రాష్ట్రంలోని రిజర్వాయర్లలో కనీస నీటి నిల్వలను కాపాడుతూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చీమకుర్తి ప్రాంత ఇరిగేషన్ పనులకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు అందించిన విజ్ఞాపనలను స్వీకరించిన మంత్రి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం మరో 15-20 ఏళ్లు కొనసాగాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. అధికారాన్ని తరచూ మార్చుకుంటూ పోతే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

2019లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు 2021 నాటికే పూర్తయ్యేవని మంత్రి నిమ్మల అన్నారు. అయితే 'ఒక్క ఛాన్స్' అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలకులు ఇరిగేషన్ శాఖకు సుమారు రూ.18 వేల కోట్ల అప్పు వారసత్వంగా ఇచ్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పరిస్థితులతో పాటు ఇరిగేషన్ రంగాన్ని కూడా గాడిలో పెట్టారని మంత్రి తెలిపారు.

### రెండేళ్లలో సాగునీటి రంగంలో కీలక పురోగతి

కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే రాయలసీమకు జీవనాడిగా ఉన్న హంద్రీ-నీవా ప్రాజెక్టుకు రూ.3,850 కోట్లు ఖర్చు చేసి, 728 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను తరలించామని మంత్రి తెలిపారు. రూ.2,200 కోట్లు ఖర్చు చేసి మూడు దశాబ్దాల వెలిగొండ ప్రాజెక్టు కలను సాకారం చేశామని అన్నారు. వెలిగొండ ద్వారా కృష్ణా జలాలు నల్లమలసాగర్‌కు చేరి ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. రూ.1,800 కోట్లు ఖర్చు చేసి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా సెప్టెంబర్ 2న ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తిచేస్తామో చెప్పలేమని గత పాలకులు చేతులెత్తేశారని మంత్రి విమర్శించారు. అదే పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు ముందే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని తెలిపారు.

### ఓ అండ్ ఎం పనులకు భారీగా నిధులు

సాగునీటి వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులకు అత్యవసరంగా చేపట్టాల్సిన ఓ అండ్ ఎం పనులపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఓ అండ్ ఎం పనులకు రూ.1,320 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టి ఉంటే కారుమంచి మేజర్ కెనాల్‌కు ఇంతటి నష్టం జరిగేది కాదన్నారు.

గత పాలనలో జరిగిన మైనింగ్ పేలుళ్ల కారణంగా కారుమంచి మేజర్ కెనాల్ గట్టు తీవ్రంగా దెబ్బతిందని మంత్రి తెలిపారు. దీంతో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందకుండా పోయిందని, అలాగే 8 మంచినీటి చెరువులకు నీరు చేరక తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు.

అయినప్పటికీ గత పాలకులు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) నుంచి రూ.2.65 కోట్లు వెచ్చించి కారుమంచి మేజర్ కెనాల్‌ను పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని తెలిపారు.

### శేషయ్యకు మంత్రి అభినందనలు

కారుమంచి మేజర్ కెనాల్ నిర్మాణం, పటిష్టతకు సంబంధించిన సాంకేతిక అవరోధాలను తొలగించడంలో చీమకుర్తికి చెందిన, ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్న శేషయ్య అందించిన సహకారాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు.

కారుమంచి మేజర్ కెనాల్ కోసం రూ.25 లక్షల విరాళం అందించిన శేషయ్యకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించిన 'పి-4' కార్యక్రమానికి స్పందించి శేషయ్య ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామి కావడం అభినందనీయమన్నారు.

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ప్రవాసాంధ్రుడు నల్లూరి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో...

# వేగంగా పంట నష్టాల ఎన్యుమరేషన్

- బాధిత రైతులందరి వివరాలు నమోదు కావాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించి పకడ్బందీగా నమోదు చేయాలి
- వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టంపై అందిన ప్రాథమిక నివేదికలు, ఇప్పటివరకు జరిగిన ఎన్యుమరేషన్ పురోగతిని మంత్రి సమీక్షించారు. తుఫాన్ ప్రభావంతో వివిధ జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టాన్ని పక్కాగా గుర్తించడం అత్యంత ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధిత రైతుల వివరాల నమోదులో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ప్రతి రైతు పంట నష్టాన్ని సమగ్రంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఉద్యానవన పంటలకు 1,734 హెక్టార్లలో నష్టం

ఉద్యానవన శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 89 మండలాలు, 351 గ్రామాల్లో ఉద్యానవన పంటలు ప్రభావితమయ్యాయి. మొత్తం 1,734 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతినగా, 5,777 మంది రైతులు పంట నష్టానికి గురైనట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటివరకు 445 హెక్టార్లకు సంబంధించి 950 మంది రైతుల పంట నష్టం ఎన్యుమరేషన్‌ను పూర్తి చేశారు. ఇంకా 1,289 హెక్టార్లకు సంబంధించిన పంట నష్టం వివరాలను నమోదు చేయాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించారు.

### వ్యవసాయ పంటలకు 44,029 హెక్టార్లలో నష్టం

వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం 190 మండలాల్లోని 1,229 గ్రామాలు తుఫాన్ ప్రభావానికి గురయ్యాయి. మొత్తం 71,796 మంది రైతులకు పంట నష్టం జరిగినట్లు గుర్తించగా,



సుమారు 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటివరకు 19 మండలాల్లోని 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల పంట నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్‌ను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

### ఎన్యుమరేషన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రస్తుత ఎన్యుమరేషన్ పురోగతిని సమీక్షించిన మంత్రి అచ్చెన్నాయుడు, ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖల జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు సహా క్షేత్రస్థాయి సిబ్బంది పంట నష్టాల ఎన్యుమరేషన్‌ను అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంగా తీసుకోవాలని సూచించారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, ఏ ఒక్క బాధిత రైతు వివరాలు కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని మంత్రి స్పష్టం చేశారు. పంట నష్టం వివరాల నమోదులో పారదర్శకత, కచ్చితత్వం పాటించాలని, వాస్తవంగా నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, జిల్లాల వారీగా, పంటల వారీగా సమగ్ర నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# గల్ఫ్‌లో ఏపీ ఈడీబీ శాశ్వత కార్యాలయం



- సీఐఐ సమ్మిట్‌లో ప్రత్యేక పెవిలియన్
- వలస ఉద్యోగార్థులకు ప్రీ-డిపార్చర్ కౌన్సెలింగ్
- సీఎంను కోరిన ఏపీ మధ్యప్రాచ్య, దూర ప్రాచ్య దేశాల ప్రత్యేక ప్రతినిధి రాధాకృష్ణ రావి

అమరావతి (చైతన్య రథం): గల్ఫ్ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీ ఈడీబీ) శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యప్రాచ్య, దూర ప్రాచ్య దేశాల ప్రత్యేక ప్రతినిధి రాధాకృష్ణ రావి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరారు. అలాగే, రాబోయే సీఐఐ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధులు, ఏపీఎన్నార్టీ కోసం ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేయాలని, గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లే వలస ఉద్యోగార్థులకు తప్పనిసరి ప్రీ–డిపార్చర్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాధాకృష్ణ రావి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసే అవకాశం లభించడం ఎంతో గౌరవం గా భావిస్తున్నానని పేర్కొన్నారు. విదేశా ల్లోని పెట్టుబడిదారులను ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షించ డం, వారితో నిరంతరం సమన్వయం చేయడంవంటి అంశాలపై సీఎం నుంచి విలువైన సలహాలు, మార్గదర్శ కత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ప్రోత్సహించడం, పెట్టుబడిదారులతో నిరంతర సమన్వయం, పెట్టుబడుల పురోగతి పర్యవేక్షణకు గల్ఫ్ ప్రాంతం లో ఏపీ ఈడీబీ శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంవల్ల మరింత ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాబోయే సీఐఐ సమ్మిట్‌లో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధులు, ఏపీఎన్నార్టీ కోసం ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేయాలని కోరానన్నారు. దీని వల్ల విదేశీ పెట్టుబడిదారులతో ప్రత్య క్షంగా సమావేశమై, ఆంధ్రప్రదేశ్‌లోని పెట్టుబడి అవకాశాలను వారికి పరిచ యం చేసేందుకు మరింత అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లే ప్రతి ఆంధ్రప్రదేశ్ వలస ఉద్యోగార్థికి ప్రయాణానికి ముందు తప్పనిసరి ప్రీ–డిపార్చర్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలని కోరినట్టు రాధాకృష్ణ రావి పేర్కొన్నారు. ఉద్యోగ ఒప్పందాలు, వేతనాలు, వీసా నిబంధనలు, స్థానిక చట్టాలు, భద్రతా జాగ్రత్తలు, హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సి న సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించడం ద్వారా వలస కార్మికుల భద్రత, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

తాను చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలం గా స్పందించారని రాధాకృష్ణ రావి పేర్కొన్నారు. విలువైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, నిరంతర సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మధ్యప్రాచ్య, దూర ప్రాచ్య దేశాల ప్రత్యేక ప్రతినిధి రాధాకృష్ణ రావి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పీ గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జిగా మోకా ఆనంద సాగర్

అమరావతి (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పీ గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా మోకా ఆనంద సాగర్‌ను నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పల్లా తెలిపారు.

### కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల...

# నిర్వహణ బిల్లులకు రూ.160 కోట్లు విడుదల

- సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టిన కూటమి ప్రభుత్వం
- రైతుల భాగస్వామ్యంతో సాగునీటి నిర్వహణకు ప్రాధాన్యత
- ఓఅండ్‌ఎం పనులకు రెండేళ్లలో రూ.1,320 కోట్లు మంజూరు
- సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల ఆప రేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్‌ఎం) పనులకు సంబంధించి రూ.160 కోట్ల బిల్లులు విడుదల చేసినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్లక్ష్యా నికి గురై, దెబ్బతిన్న సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాడిలో పెడుతోందని మంత్రి తెలిపారు.

### రైతుల భాగస్వామ్యంతో సాగునీటి నిర్వహణకు పెద్దపీట

గత ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ధరించి రైతులకు కొండంత భరోసా కల్పించారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న పరిమిత జల వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతుల భాగస్వామ్యంతోనే సాగునీటి నిర్వ హణ మరింత సమర్థవంతంగా జరుగు తుందనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలో చనకు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

### నాడు ఐదేళ్లలో రూ.200 కోట్లు - నేడు రెండేళ్లలో రూ.1,320 కోట్లు

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఓఅండ్‌ఎం పనులకు కేవలం రూ.200కోట్లు మాత్ర మే కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీనివల్ల సాగు నీటి వ్యవస్థ నిర్వహణ తీవ్రంగా దెబ్బతిం దన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ రెండేళ్లలోనే ఓఅండ్‌ఎం పనులకోసం రూ.1,320కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.

కాలువల్లో పూడికతీత, లాకులు, షట్టర్లు, రోప్‌ల మరమ్మతులు వంటి అత్యవసర పనులకు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించలేదని మంత్రి విమ ర్శించారు. చివరకు సాగునీటి వ్యవస్థలో అవసరమైన గ్రీజు పెట్టడంవంటి చిన్న పాటి నిర్వహణ పనులకు కూడా నిధులు అందని పరిస్థితి నెలకొందని తెలిపారు.

కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల నిర్వహణకు అవసరమైననిధులను అందు బాటులో ఉంచుతూ, సాగునీటి వ్యవస్థను నిరంతరం సమర్థవంతంగా నిర్వహించేం దుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసు కుంటోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రైతుల ప్రయో జనాలు,సాగునీటి భద్రతేకూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# 30 నుంచి 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం'



- స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి
- పదవుల కోసం విభేదాలు వద్దు, అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం
- బందరు పోర్టు, గోవా షిప్‌యార్డ్‌తో మారనున్న మచిలీపట్నం రూపురేఖలు
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించాలి
- కూటమి నాయకుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ నెల 30 నుంచి ప్రారంభమయ్యే 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు.

మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరేలా చూడాలన్నారు.

పార్టీలో పదవుల కోసం ఎవరూ విభేదాలకు తావివ్వవద్దని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. పదవుల విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే శిరోధార్యమని, అధిష్ఠానం సూచించిన వారితో కలిసి అందరూ పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కూటమి బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బందరు పోర్టు, గోవా షిప్‌యార్డ్, తదితర ప్రతిపాదిత పారిశ్రామిక ప్రాజెక్టులతో మచిలీపట్నం రూపురేఖలు మారనున్నాయని మంత్రి తెలిపారు. పోర్టు అభివృద్ధితో పాటు పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. మచిలీపట్నం అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఇప్పటికే మచిలీపట్నంలో రోడ్లు, పార్కులు, శ్మశాన వాటికలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు.

### ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేసిన పనులు

ఈ నెల 30 నుంచి చేపట్టనున్న 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటినీ సందర్శించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బీజేపీ నాయకుడు పంతం గజేంద్రతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## బీసీలకు చంద్రన్న భరోసా..

# జగన్‌రెడ్డి పాలనలో ద్రోహం

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం హయాంలో బీసీలకు చంద్రన్న భరోసా కల్పిస్తుంటే.. జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో బీసీ వర్గాలను అన్ని రకాలుగా వెన్నుపోటు పొడిచి, ఇప్పుడు గొడ్డలి పార్టీ నేతలు దొంగ నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు

### బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు

ఐదేళ్ల పాటు జగన్‌రెడ్డి చేసిన అకృత్యాల నుంచి బలహీనవర్గాలను బయటకు తీసుకొచ్చి, వారిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. బీసీలను మళ్లీ మోసం చేసేందుకు గొడ్డలి పార్టీ నాయకులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడు తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బీసీలకు గుర్తింపువచ్చింది.నాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు, ఆ తర్వాత చంద్రబాబునాయుడు బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లారు. నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తోందని మంత్రి తెలిపారు.

### బీసీల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

ఐదేళ్ల గొడ్డలిపార్టీ పాలనలో బీసీలపై దాడులు జరుగుతున్నా జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నాయకులు పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీసీలను కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకునే విధంగా వ్యవహరించిన మీ పాలనను రాష్ట్ర ప్రజలు మర్చిపోతారా? బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి కుదించింది జగన్‌రెడ్డి కాదా? దీని వల్ల 16,800 మంది బలహీనవర్గాల ప్రజలు రాజకీయ ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితికి తీసుకొచ్చింది ఆ పార్టీ కాదా అని ప్రశ్నించారు.

### టీడీపీ నాయకులపై అక్రమ కేసులు

జగన్ హయాంలో తెలుగుదేశం పార్టీకి చెందిన అనేక మంది సీనియర్ బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా అరెస్టు చేసి జైళ్లలో పెట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. బీసీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులను కూడా ప్రజలు మరిచిపోలేదని చెప్పారు. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతుకోసి హత్య చేసినప్పుడు బీసీలు గుర్తురాలేదా? అమర్‌నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగులబెట్టినప్పుడు బీసీలు గుర్తురాలేదా? ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాడని చెప్పి చేనేత కార్మికుడు నందం సుబ్బయ్యను అత్యంత కిరాతకంగా హత్య చేసినప్పుడు బీసీలు గుర్తురాలేదా అని మంత్రి నిలదీశారు.

### బీసీల ఆస్తులపై దాడులు

ఐదేళ్లు అరాచకాలు చేసి, ఆస్తులు దోచుకుని, బలహీనవర్గాలకు సంబంధించిన ఆస్తులను కొల్లగొట్టి, దాడులు చేసి ఇప్పుడు నీతులు చెబుతూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తే మోసపోయేందుకు బీసీలు అమాయకులు కాదు. జగన్‌రెడ్డి పాలనలో సుమారు 300 మంది బలహీనవర్గాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారని మంత్రి ఆరోపించారు.

### 34 శాతం అమలుకు చిత్తశుద్ధితో కృషి

కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం 24 శాతానికి రిజర్వేషన్లు తగ్గించినప్పుడు బీసీల తరఫున కనీసం కోర్టులో వాదన కూడా వినిపించలేదు. న్యాయవాదిని కూడా నియమించలేదు. ఉద్దేశపూర్వకంగానే

- **రాజకీయంగా అణగదొక్కేందుకు 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారు**
- **16,800 మంది బీసీలను రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం చేశారు**
- **బీసీల అభ్యున్నతికి రూ.32,534 కోట్లతో కూటమి ప్రభుత్వం చర్యలు**
- **34 శాతం రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో ఉన్నాం**
- **త్వరలోనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం**
- **మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ**

రిజర్వేషన్లు తగ్గించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, అమలుకు కార్యాచరణ రూపొందిస్తుంటే వాటిని అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెరవెనుక ఒక విధంగా, తెరముందు మరో విధంగా వ్యవహరిస్తూ బీసీలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. 34 శాతం రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని జగన్‌రెడ్డి ఎందుకు స్పష్టంగా చెప్పటం లేదని మంత్రి ప్రశ్నించారు.

### బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం

బీసీలకు న్యాయం జరిగేలా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో బీసీలు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుంది. యువనాయకుడు నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు ఈ చట్టం ముసాయిదాను సిద్ధం చేశాం. దానిని కూడా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

### ప్రత్యేక కమిషన్‌తో సర్వే

34 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, దాని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995లో ముందుచూపుతో చేసిన సవరణల కారణంగానే ఇప్పుడు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు అవకాశం ఏర్పడిందన్నారు.

### బీసీల అభివృద్ధికి రూ.32,534 కోట్లతో చర్యలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల ఆర్థిక బలోపేతానికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లను కేటాయించి అవసరమైన చర్యలు తీసుకుం టోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా కళాశాలలకు సక్రమం గా ఇవ్వకపోవడంతో కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాశాలలకు హామీ ఇచ్చి, నిధులు నేరుగా కళాశాలలకు వెళ్లేలా చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను లక్ష్యానికి అనుగుణంగా నెలనెలా అందిస్తున్నామని చెప్పారు.

### మత్స్యకారులకు అండ

మత్స్యకారుల ప్రయోజనాలను దెబ్బ తీసేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 217ను రద్దు చేశామని మంత్రి తెలిపారు. చెరువులన్నీ కొట్టేయడాని కి ప్రయత్నించిన జీఓ 217ను రద్దు చేశాం. వేట నిషేధ కాలంలో అందించే ఆర్థికసాయాన్ని రూ.20 వేలకు పెంచి ప్రతి మత్స్యకారుడికి అందిస్తున్నాం. మత్స్యకార సేవలో కార్యక్రమం ద్వారా వారికి



అండగా నిలుస్తున్నామన్నారు.

### వడ్డెర్లకు 33 శాతం రిజర్వేషన్

వడ్డెర సోదరులకు క్వారీలు, రోడ్డు మెటల్ రంగాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించి వారికి క్వారీలు చెందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు నేతన్న సేవలో పథకం ద్వారా ఒక్కో నేతన్నకు రూ.25 వేల ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

### నాయీ బ్రాహ్మణులకు భృతి పెంపు

నాయీ బ్రాహ్మణుల భృతిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచి వారికి అండగా నిలుస్తున్నామని మంత్రి చెప్పారు. వారికి ఉచిత విద్యుత్ కూడా అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని వివరించారు.

### బీసీ కార్పొరేషన్ల బలోపేతం

బీసీ కార్పొరేషన్లను బ్యాంకులతో అనుసంధానం చేసి, వాటిని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేషన్ల పేరుతో ఐదేళ్లలో ఒక్క పైసా కూడా ఇవ్వకుండా బలహీనవర్గాలను మోసం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. ఇప్పుడు అన్ని బీసీ కార్పొరేషన్లను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం.. పట్టణాల్లో 33.3 శాతం

బీసీల రాజకీయ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవులు తదితర స్థానాల్లో 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవుల్లో 33.3 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### మద్యం విషయంలో తప్పుడు ప్రచారాలను సహించం

మద్యం విషయంలో ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తే తీవ్రంగా పరిగణిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గతంలో రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రస్తావిస్తూ, తంబళ్లపల్లె, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో నకిలీ మద్యం తయారు చేసి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసుకునేలా సురక్ష యాప్‌ను తీసుకొచ్చామని తెలిపారు. గతంలో జగన్‌రెడ్డి ప్రతి నాలుగు సీసాలకు ఒక సీసా కల్తీ మద్యం ఉందని ఆరోపించారని, అయితే ఒక్క సీసానైనా నిరూపించగలిగారా అని మంత్రి ప్రశ్నించారు.

### ప్రతి దశలో నాణ్యత పరీక్షలు

ప్రస్తుత మద్యం విధానంలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని మంత్రి తెలిపారు. డిస్టిలరీ నుంచి ఈఎన్‌ఏ ఉత్పత్తి వరకు వివిధ దశల్లో నమూనాలను ప్రయోగశాలలకు పంపించి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి సీసా ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేలా ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయకుండా స్కాన్ కావడం లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు ఉంటే వెల్లడించాలని, ప్రభుత్వం బహిరంగంగా చర్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు.

### మద్యం దుకాణాల పునరుద్ధరణలో పారదర్శకత

2024-26 కొత్త మద్యం విధానంలో ఎక్కడా అక్రమాలకు, తారుమారుకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. 2027 సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే సుమారు 80 శాతం దుకాణాల పునరుద్ధరణ పూర్తయిందని చెప్పారు. మొత్తం సుమారు 3,600 దుకాణాల్లో 2,900కు పైగా దుకాణాలు పునరుద్ధరించుకున్నాయని, మిగిలిన వాటికి కూడా దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. అక్టోబర్ 5న డ్రా తీస్తామని, ఆ తర్వాత కూడా మిగిలిన దుకాణాలకు రెండోసారి దరఖాస్తులు ఆహ్వానిస్తామని చెప్పారు. బెల్ట్ దుకాణాలు, అనధికారిక దుకాణాలు, గరిష్ఠ చిల్లర ధర ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. తొలిసారి ఉల్లంఘనకు రూ.10 లక్షల జరిమానా, రెండోసారి ఉల్లంఘనకు దుకాణం రద్దు చేసే చర్యలు ఉంటాయని చెప్పారు. ఆన్‌లైన్‌లో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, కలెక్టర్ సమక్షంలో డ్రా నిర్వహిస్తామని తెలిపారు. ఈ విధానం ప్రభుత్వం ఎంత పారదర్శకంగా వ్యవహరిస్తుందో చూపిస్తోందన్నారు.

### అక్రమ మద్యం నిర్మూలనకు చర్యలు

గతంలో ఇతర రాష్ట్రాలకు చెందిన బ్రాండ్లు, నాన్-డ్యూటీ పెయిడ్ లిక్కర్ వంటి అక్రమ మద్యం వ్యవహారాలు ఉండేవని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు నవోదయం 2.0 కింద రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మద్యం లేకుండా చేయగలిగామని తెలిపారు. గతంలో అక్రమ మద్యం వ్యవహారాల్లో పాల్గొన్న వారిపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### బీసీల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కూటమి ప్రభుత్వం బలహీనవర్గాల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడమే కాకుండా 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కట్టుబడి ఉంది. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోంది. గొడ్డలి పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రతి బీసీ సోదరులు అర్థం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మద్యం వ్యవహారంలోనూ తప్పుడు ప్రచారం చేసి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వాస్తవాలు ఉంటే విచారణ చేసి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతేగానీ ఫేక్ ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- వచ్చే ఏడాది మార్చి నాటికి పరిష్కారానికి కృషి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి
- సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో 5,100 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



సంతబొమ్మాళి (చైతన్యరథం): రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వచ్చేఏడాది మార్చి నాటికి భూసమస్యలను సాధ్య మైనంత మేరకు పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకర్గం సంతబొమ్మాళి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని ఆర్.హెచ్.పురం, అంట్లవరం, గోదయ్యవలస, సీపురం, చిన్నతుంగం, కోటపాడు, మేఘవరం, కొల్లి పాడు,భావనపాడు గ్రామాల పరిధిలో రీ సర్వే పూర్తయిన 5,100మంది రైతులకు రాజ ముద్ర, క్యూ ఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సమక్షంలో దశలవారీగా రీ సర్వే నిర్వహించి, భూముల వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేస్తున్నామని తెలిపారు. రీ సర్వే అనంతరం భూ యాజమాన్య హక్కులను నిర్ధారిస్తూ ఆధునిక భద్రతా లక్షణాలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని భూ సమస్యలను కూడా పరిష్కరించి రైతులకు భూ యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

భూ రికార్డుల పరిరక్షణకు బ్లాక్‌చైన్ సాంకేతికత ను వినియోగించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. భూ రికార్డుల్లో అక్రమ మార్పులు, తారుమారుకు అవకాశం లేకుండా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని చెప్పారు. వెబ్‌ల్యాండ్‌లో అనధికారికంగా వివరాలు మార్చేందుకు ప్రయత్నిస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారులకు అంది స్తున్నామని మంత్రి తెలిపారు.నూతన పింఛన్ల కోసం ప్రజల నుంచి వస్తున్న వినతులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, అర్హులు దరఖాస్తు చేసుకు నేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల నూతన పింఛన్ల కోసం దరఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల మేరకు పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**పంట నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలన**

భారీ వర్షాల కారణంగా జిల్లాలో ముంపునకు గురైన పంటపొలాల్లో నష్టాన్ని తగ్గించేందుకు అవసర మైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అవసర మైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా మందుల పిచికారీ చేయడం తోపాటు, పంటలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని పూర్తిస్థాయిలో నమోదు చేసి అంచనా వేస్తారని తెలిపారు. రైతులకు నష్టంజరగకుండా పారదర్శకంగా పంట నష్టం నమోదు, అంచనా ప్రక్రియచేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు.

**అర్హులైన వారికి పక్కా ఇళ్లు**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 3లక్షల ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. విడతల వారీగా ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన మంజూరులు చేసి పక్కా ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. 2014-19 కాలంలో ఇళ్లు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు మంజూరు కాని లబ్ధిదారుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

**నేరడి బ్యారేజీ నిర్మాణంతో జిల్లా సస్యశ్యామలం**

ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఒడిశాతో అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి అంశాలను తీసుకెళ్లి నేరడి బ్యారేజీ నిర్మాణానికి అనుమతుల కోసం నిరంతర కృషి చేశారన్నారు. నేరడి బ్యారేజీ, రిజర్వాయర్‌ను పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం తనకు గుండెకాయ వంటిదని మంత్రి అన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి పూర్వ వైభవం తీసుకురావడం తోపాటు సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా రని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, తహసీల్దార్ హేమసుందర్‌రావు,ఎంపీడీవో పార్వతీశం, మండల వ్యవసాయ అధికారి అప్పారావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవ స్వరం జాషువా

- సమానత్వం, మానవ హక్కుల కోసం కలంతో పోరాడిన మహాకవి గుర్రం జాషువా
- 131వ జయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ నివాళి
- ప్రముఖ సాహితీవేత్తలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల పురస్కారాలు' ప్రదానం
- రూ. 50,000 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేత



విజయవాడ (చైతన్యరథం): రచనలకు సామాజిక స్పృహను జోడించి, అణగారిన వర్గాల వేదనలను తన పద్యాలుగామలచిన అరుదైనప్రజాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్ర సృజ నాత్మక, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళివెంకయ్య సమావేశ మందిరంలో నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు సోమవా రం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహాకవి గుర్రం జాషువా చిత్రపటా నికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ వేడుకల్లో భాగంగా తెలుగు సాహిత్య వికాసా నికి, మనుగడకు, పరిరక్షణకు విశేష కృషిచేసిన ప్రముఖ సాహితీవేత్తలు షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మువరపు, గద్దం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారం' కింద రూ.50,000 నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. సామాజిక అసమానతలపై తన కలంతో పోరాడి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి తన సాహిత్యం ద్వారా స్వరం అందించిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. నాటి కాలంలోనే మానవ హక్కు లు, సమానత్వంకోసం ఆయన తన గబ్బిలం,ఫిరదౌసి, తదితర కవితల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారు. అంటరానితనాన్ని ఎదుర్కోవడానికి అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న ధీశాలి ఆయన. ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి కవికోకిల గుర్రం జాషువా కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలుపొందారు.విశ్వకవి సామ్రాట్‌జాషువా బాటలోనే నడుస్తూ ఆయన ఆశయ సాధనకు, సమసమాజ నిర్మాణానికి మనమంతా కృషిచేయాలి. ఈరోజు పురస్కారాలు అందుకున్న నలుగురు సాహితీ మూర్తుల కృషి అనన్యసామాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళా కారులకు, కవులకు పెద్దపీట వేస్తూ మన సాంస్కృతిక వైభవానికి పునర్జీవంపోస్తోంది.ఎందరో మహానుభా వుల జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలుగా నిర్వహి స్తూ వారి ఆశ యాలను భవిష్యత్ తరాలకు అందిస్తు న్నామని పేర్కొన్నారు.ఈసందర్భంగా గుర్రం జాషువా రాసిన ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పు లలోన గరిగిపోయె.. పద్యాన్ని మంత్రి దుర్గేష్ ఆలపించారు

నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ మాట్లాడుతూ.. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలనురచించిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి దుర్గేష్ కృషితో రాష్ట్రంలో సాంస్కృతిక రంగానికి సువర్ణయుగం వచ్చిందన్నారు. ఇటీవలే బోయి భీమన్న అవార్డులు అందించామని, త్వరలోనే కందుకూరి పురస్కారాలతోపాటు నంది నాటకోత్సవాలు, నంది అవార్డులను కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ తేజస్విపొడపాటి మాట్లాడుతూ...జాషువా కవిత్వం ఎప్పుడూ ఆలోచిం పజేస్తుందని, ప్రశ్నిస్తుందని, సమాజంలోని వివక్షను పారదోలేలా మార్పును కోరుతుందని తెలిపారు. ఎన్నో కష్టాలను అనుభవించి ఆ అనుభవాలనే కవిత్వంగా మలచి సమాజాన్ని తట్టి లేపిన గొప్ప కవి జాషువా అని,ఆయన ఆశయ సాధనకు అందరూ ఐక్యంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు,పలువురు ప్రముఖులు, సాహితీ ప్రియులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# అంగన్వాడీ కేంద్రాలు..
# చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు

- అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
- మంత్రి సవిత స్పష్టీకరణ
- గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం



సోమందేపల్లి/శ్రీసత్యసాయి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, ప్రజాసేవలో ఆయన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ – ఆంగన్ కా ఉత్సవ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు పసుపు-కుంకుమతో సామూహిక సీమంతం నిర్వహించి, తల్లులకు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, తల్లులతో మమేకమైన మంత్రి అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు అందుతున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించిన మంత్రి.. గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..గర్భంలో బిడ్డ పడిన నాటి నుంచి ఐదేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లులు, చిన్నారుల సంక్షేమానికి ఐసీడీఎస్ శాఖ అండగా నిలుస్తోందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాదని, పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక-శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని పేర్కొన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకున్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేనని మంత్రి తెలిపారు. అంగన్వాడీ టీచర్ల జీతాలను రూ.4,200 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ప్రస్తుతం అంగన్వాడీ సిబ్బందికి రూ.12 వేల జీతం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం పథకం ప్రయోజనం అందేలా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సిబ్బందికి సెలవు దినాలను పెంచినట్లు తెలిపారు. మన అంగన్వాడీ మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం – మనందరి బాధ్యత అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి తల్లి, ప్రతి చిన్నారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### అంగన్వాడీ సిబ్బందికి
## ఘన సన్మానం

కార్యక్రమంలో భాగంగా సోమందేపల్లి మండల వ్యాప్తంగా సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలను మంత్రి సవిత ఘనంగా సన్మానించారు. చిన్నారులు, తల్లుల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను మంత్రి అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీఓ, సూపర్‌వైజర్, మండల అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, కూటమి నాయకులు, మహిళా నాయకులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరిస్తున్నా ప్రభుత్వంపై నిందలా

- గత ప్రభుత్వంలో సర్వీస్ రూల్స్ లేకుండా సచివాలయ ఉద్యోగాలకు నోటిఫికేషన్
- స్ట్రీమ్‌లైన్ చేయాలని తాజాగా సీఎం చంద్రబాబు ఆదేశం
- వారికి ప్రమోషన్ చానల్ ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వమే
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందుకే ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 15వేల మందికి పైగా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామన్నారు. డిమాండ్లు పరిష్కరిస్తున్న తమ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉద్యోగుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ.. ధర్నాలు చేయడం, అమానవీయంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఏ దుష్టశక్తులు ఉన్నాయో తమకు తెలుసన్నారు. కొందరు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని.. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఉద్యోగులకు సూచించారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో ప్రజలకు సేవ చేయడం ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ ప్రభుత్వ నిర్ణయాలను, పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. ప్రతి నెలా 2వ, 4వ బుధవారాల్లో డైరెక్టర్ స్థాయిలో, అలాగే జిల్లా స్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(ఏఏఎస్), వేగవంతమైన క్యాజువల్ లీవ్(సీఎల్) మంజూరు విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం సర్వీస్ రూల్స్ లేకుండా నోటిఫికేషన్ ఇస్తే తాము దానిని సరిచేశామని మంత్రి చెప్పారు. సచివాలయ ఉద్యోగులను స్ట్రీమ్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

### నోషనల్ ఇంక్రిమెంట్లు ఎవరికీ లేవు..

డిమాండ్లను పరిష్కరిస్తుంటే ప్రభుత్వాన్ని నిందించడం సరికాదు. సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం అసాధ్యం. నోషనల్ ఇంక్రిమెంట్లు ఎవరికీ లేవు.. వారికి ఎలా ఇవ్వాలి. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి డిమాండ్లు సాధిస్తామంటే సరికాదు. అనుమతి లేకుండా ఉద్యోగులు ధర్నా చేస్తామంటే సహించం. స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే. గత ప్రభుత్వం నియమించిందని మేం వివక్ష చూపడం లేదు. రూ.15వేలతో కొందరు ఉద్యోగులు రెండేళ్లు విధులు నిర్వర్తించారు. అప్పుడు ఏం మాట్లాడలేదు.. ఇప్పుడు ఆందోళన చేస్తున్నారు. ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా జగన్ వ్యవహరిస్తున్నారు. గతంలో పీఆర్సీ వేసినప్పుడు సచివాలయ ఉద్యోగులను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? సచివాలయ ఉద్యోగులకు మేమే ప్రమోషన్ ఛానల్ క్రియేట్ చేశాం. వారితో చర్చించేందుకు మేమెప్పుడూ సిద్ధమేనని మంత్రి డా.స్వామి అన్నారు.

# పేదల గుండెకు మరింత ప్రభుత్వ భరోసా

- **26 నెలల్లో పేదలకు 1,769కోట్ల విలువైన ఉచిత వైద్యం**
- **తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళంలో కొత్త క్యాథ్‌ల్యాబ్‌లు**
- **గుండె వైద్య పరికరాల కోసం రూ.34 కోట్ల వ్యయం**
- **మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గుండె సంబంధిత వైద్య సేవలను మరింత విస్తరించి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుండె జబ్బులకు వైద్యం కోసం పేదలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అవసరమైన వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు.

ప్రతి ఏటా సెప్టెంబరు 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 2026 నుండి ప్రపంచ హృదయ సమాఖ్య "డోంట్ మిస్ ఎ బీట్" అనే నినాదంతో అవగాహన కల్పిస్తోంది. గుండె జబ్బుల సంకేతాలను గుర్తించడం, గుండెను కాపాడుకోవడం, గుండె ఆరోగ్యంపై చర్యలు తీసుకోవాలని కోరడం ఈ ప్రచారంలోని ప్రధాన సందేశాలు. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 2 కోట్ల మంది (20 మిలియన్లు) గుండె జబ్బులతో మరణిస్తున్నారు. భారత్‌లో ప్రతి నాలుగు మరణాల్లో ఒకదానికంటే ఎక్కువ మరణాలకు గుండె జబ్బులే కారణమవుతున్నాయి. ఛాతినొప్పిని గ్యాస్‌గా భావించడం, ఆయాసాన్ని వయసు ప్రభావంగా తీసుకోవడం, చెమటలు, నీరసాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాద సంకేతాలు గుర్తించకుండా పోతున్నాయి.

### మూడు చోట్ల కొత్త క్యాథ్‌ల్యాబ్‌లు

కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఇప్పటికే ఉన్న క్యాథ్‌ల్యాబ్‌ను ఆధునికీకరించారు. తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో కొత్త క్యాథ్‌ల్యాబ్‌ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. వీటి కోసం రూ.18కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో 8 క్యాథ్‌ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. వీటిలో 5 ప్రభుత్వ ఆధ్వర్యంలో, 3 ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో పనిచేస్తున్నాయని మంత్రి వివరించారు.

### హార్ట్-లంగ్ మెషిన్లకు రూ.10 కోట్లు

తిరుపతి, కడప, అనంతపురం, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులకు మరో 4 హార్ట్-లంగ్ మెషిన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.10కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కర్నూలు, గుంటూరు, విజయవాడలో హార్ట్-లంగ్ మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విశాఖ కేజీహెచ్‌లో సామాజిక బాధ్యత నిధులతో హార్ట్-లంగ్ మెషిన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.

### రూ.6 కోట్లతో 2డీ ఎకో, ఇతర పరికరాలు

కర్నూలు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక 2డీ ఎకో మెషిన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నామని మంత్రి తెలిపారు. గుండె వైద్యానికి అవసరమైన ఐసీయూ మానిటర్లు, డీఫిబ్రిలేటర్లు, శస్త్రచికిత్సకు అవసరమైన ఇతర పరికరాల కోసం మరో రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలోని ముఖ్య ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండె వైద్య పరికరాలు, మౌలిక వసతులను పెంచేందుకు రూ.34 కోట్ల ప్రణాళిక అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

### అనంతపురంలో త్వరలో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు

రాయలసీమ ప్రజలు గుండె శస్త్రచికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అనంతపురంలో త్వరలో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన హార్ట్-లంగ్ మెషిన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. కాకినాడలో ఓ కార్పొరేట్ సంస్థ ద్వారా 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో హార్ట్‌సెంటర్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

### రెండేళ్లలో 4.48 లక్షల మందికి గుండె వైద్యం

రాష్ట్రంలోని 10 హార్ట్ సెంటర్ల ద్వారా 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో 4,48,863 మంది ఓపీ సేవలు పొందారని మంత్రి తెలిపారు.



27,024 మంది ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందారని చెప్పారు. ఈ రెండేళ్లలో 4,724 యాంజియోప్లాస్టీలు, 14,320 యాంజియోగ్రామ్‌లు, 359 బైపాస్ శస్త్రచికిత్సలు, 111 గుండె కవాటాల మార్పిడి, ఇతర శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి వివరించారు.

### గుంటూరు, విశాఖ, కర్నూలులో విస్తృత సేవలు

2025-26లో గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 53,505 మంది ఓపీకి రాగా, 2,324 మంది ఆసుపత్రిలో చేరారు. 1,538 యాంజియోగ్రామ్‌లు, 78 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి తెలిపారు. విశాఖ కేజీహెచ్‌లో 43,783 మంది ఓపీకి రాగా, 2,622 మంది ఆసుపత్రిలో చేరారు. 1,416 యాంజియోగ్రామ్‌లు, 55 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 26,189 మంది ఓపీకి రాగా, 2,697 మంది ఆసుపత్రిలో చేరారు. 1,021 యాంజియోగ్రామ్‌లు, 63 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి వివరించారు.

### 14,500 మందికిపైగా గుండె వైద్య సేవలు

2025-26లో రాష్ట్రంలోని క్యాథ్‌ల్యాబ్‌లలో 10,288 మందికి గుండె వైద్య సేవలు అందించామని మంత్రి తెలిపారు. వీటిలో 3,624 సేవలు ప్రభుత్వ క్యాథ్‌ల్యాబ్‌లలో, 6,664 సేవలు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య క్యాథ్‌ల్యాబ్‌లలో అందించామని చెప్పారు. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మరో 4,217మందికి గుండె వైద్య సేవలు అందించామని తెలిపారు. దీంతో 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14,500 మందికిపైగా యాంజియోగ్రామ్‌లు, ఇతర గుండె వైద్య సేవలు పొందారని మంత్రి వివరించారు.

### ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.1,767.79 కోట్ల విలువైన ఉచిత వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండె వైద్య సేవలను పెంచడంతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా కూడా పేదలకు ఉచితంగా గుండె వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్డియాలజీ, కార్డియోవాస్కులర్ విభాగాల్లో మొత్తం 340 రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలోని అనుబంధ ఆసుపత్రులతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని అనుబంధ ఆసుపత్రుల్లోనూ గుండె వైద్యం ఉచితంగా అందుతోందని వివరించారు. 2024 నుంచి ఇప్పటివరకు రూ.1,767.79 కోట్ల విలువైన గుండె వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందించినట్లు మంత్రి తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.323 కోట్ల విలువైన గుండె వైద్య సేవలు అందించినట్లు మంత్రి సత్య కుమార్ చెప్పారు.

### 50-59 ఏళ్ల వారిలో ఎక్కువ

2025 సెప్టెంబరు నుంచి 2026 ఆగస్టు వరకు 1,41,934 మందికి గుండె వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. వారిలో 40-49 ఏళ్ల వారు 18.49 శాతం, 50-59 ఏళ్ల వారు 29.58 శాతం, 60-69 ఏళ్ల వారు 25.18 శాతం ఉన్నారని వివరించారు. అత్యధికంగా 50-59 ఏళ్ల వయసు వారే ఉన్నారని మంత్రి తెలిపారు.

### గుండెపోటు తొలి గంటలో చికిత్స.. 4,891 మందికి నిలిచిన ప్రాణాలు

గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంట చాలా కీలకమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 2024 జూన్ నుంచి 2026 సెప్టెంబరు 25 వరకు 5,111 మందికి స్టెమీ కార్యక్రమం ద్వారా ఉచితంగా సుమారు రూ.40వేల(ఒక్కొక్కరికి) విలువైన టెనెక్ట్‌ప్లేస్ ఇంజెక్షన్ అందించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 95.69 శాతం మంది ప్రాణాలు దక్కించుకున్నారని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# రాష్ట్ర పర్యాటక వైభవానికి శుభారంభం

- **మన కళలు, సంస్కృతికి నిదర్శనం విజయవాడ ఉత్సవ్**
- **విజయవాడ ఉత్సవ్-2 కర్టెన్ రైజర్ వేడుకలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్**
- **అక్టోబర్ 11 నుండి 20 వరకు వైభవంగా ఉత్సవాలు**
- **నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు, కృష్ణా తీరాన నేషనల్ లెవెల్ కార్నివాల్‌కు సన్నాహాలు**
- **ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపు**




విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక వైభవానికి శుభారంభం.. మన కళలు, సంస్కృతికి నిదర్శనం విజయవాడ ఉత్సవ్ అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. 'సొసైటీ ఫర్ వైబ్రాంట్ విజయవాడ' ఆధ్వర్యంలో జరగనున్న 'విజయవాడ ఉత్సవ్' సీజన్-2 కర్టెన్ రైజర్ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన ఈవేడుకకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విశిష్ట అతిథిగాహాజరవగా, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్సీ వర్ల రామయ్య, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌రావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొని 'మేక్ అవర్ సిటీ షైన్'-'వన్ సిటీ,వన్ సెలబ్రేషన్'నినాదంతో జరిగే విజయవాడ ఉత్సవ్‌పోస్టర్,'విజయవాడ ఉత్సవ్ పిలుస్తోంది'గీతాన్ని, ట్రైలర్‌ను మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మీడియా తో మాట్లాడుతూ... గత ఏడాది నిర్వహించిన విజయ వాడ ఉత్సవ్ విజయవంతమైన స్ఫూర్తితో, ఈ ఏడాది పర్యాటక శాఖ, జిల్లా యంత్రాంగం, సొసైటీ ఫర్ వైబ్రాంట్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలోపున్నమి ఘాట్, బసవపున్నయ్య స్టేడియం, సిద్ధార్థ కాలేజ్ ప్రాంగణాల్లో అక్టోబర్ 11 నుండి 20వరకు 9రోజుల పాటు మరింత వైభవంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెజవాడ సాంస్కృతిక వైభవాన్ని చాటే ఈఉత్సవానికి 9రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించామని, జాతీయస్థాయి కల్చరల్ అవుట్‌రీచ్‌గా దీన్ని మారుస్తున్నామని పేర్కొన్నారు. దీంతోపాటు సరస్‌ను కూడా భారీస్థాయిలో నిర్వహించనున్నామన్నారు. ఇలాంటి ఉత్సవాల నిర్వహణ ద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం తోపాటు, స్థానిక వ్యాపారులు, చిరు వ్యాపారులు, డ్రైవర్లు, కళాకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా స్థానిక ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. కనుమరుగవుతున్న జానపద కళలు, స్థానిక ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ఈ ఉత్సవాలు వేదికవుతాయని, రాష్ట్రంలోని యువతలో కళల పట్ల అభిరుచి పెంపొంది సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ ఉత్సవ్, అనకాపల్లి, అరకు,అమరావతి ఆవకాయ్, గండికోట, ఫ్లెమింగో ఫెస్టివల్, తదితర ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిం చిందని, భవిష్యత్తులో ఇలాంటి ఉత్సవాలను రాష్ట్రం నలుమూలలా విస్తరించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సుపరి పాలనలో ఇలాంటిసాంస్కృతిక కార్యక్రమాలు మరింత జోరుగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. నాటి కాలంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించి స్వాతంత్ర్య సమపోర్జనకు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఎంత గానో కృషి చేశారని గుర్తుచేస్తూ, ప్రస్తుత ఉత్సవాలు కూడా అలాంటి సామాజిక చైతన్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. కొన్ని ఉత్సవాలు కేవలం సాధారణంగా జరుగుతాయి, కానీ కొన్ని ఉత్సవాలు మాత్రం చరిత్రలో నిలిచిపోతాయి. ఈ విజయవాడ ఉత్సవ్-2 అలాంటి అరుదైన మైలురాయిగా నిలవనుందని అన్నారు. విజయవాడ నగరమే ఒక పెద్ద ఉత్సవంగా మారబోతోందని, తమ ప్రతిభను ప్రదర్శించేందుకు తగిన వేదిక లేక ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క టాలెంటెడ్ ఆర్టిస్టుకు ఈఉత్సవం గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కృష్ణా తీరాన్ని నిరంతర ఉత్సవాల సమాహారంగా మారుస్తున్న నిర్వాహకులకు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కి మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. ఈవేడుకలను ప్రజలకు మరింత ఆకర్ష ణీయంగా,అద్భుతంగా ప్రెజెంట్ చేయడంలో 'శ్రేయాస్ మీడియా'కీలక పాత్ర పోషిస్తోందని, వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

# వైసీపీ నేత కక్షసాధింపు, భూమి ఫ్రీహోల్డ్‌లో చేర్చకుండా అడ్డంకులు

- వైసీపీ నేత భూదందా.. ఫోర్జరీ పత్రాలతో 1.70 ఎకరాలు కబ్జా
- రికార్డుల తారుమారు.. మాజీ వాలంటీర్ పేరిట పట్టాదారు పాస్ పుస్తకాలు
- న్యాయం అడిగితే రూ.5 లక్షల డిమాండ్
- డీ-పట్టా భూమిని ఆక్రమించి చేపల చెరువు సాగు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ సమస్యలపై అర్జీదారులు తరలి వచ్చారు. అర్జీదారుల నుంచి ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

వైఎస్సార్ కడప జిల్లా టి.సుండుపల్లి మండలం పత్తివాండ్లపల్లి గ్రామానికి చెందిన రజనీకాంత్ అర్జీ ఇచ్చి.. తమ కుటుంబానికి దాదాపు 55 సంవత్సరాల క్రితం ప్రభుత్వం సర్వే నంబర్ 1709-2 (ఖాతా నెం. 295)లో 5 ఎకరాల 34 సెంట్ల భూమిని డీకేటీ పట్టాగా ఇచ్చిందన్నారు. తమ తండ్రి లేట్ కృష్ణారావు 2013లో మరణించడంతో, ఆ భూమి తల్లి గుడే రాజేశ్వరమ్మ పేరు మీదకు బదిలీ అయింది. అయితే, నిబంధనల ప్రకారం తమ భూమిని ఫ్రీహోల్డ్ చేయాలని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలుమార్లు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నాటి సుండుపల్లి వైసీపీ నేత యెర్రపురెడ్డి జగదీశ్వర్‌రెడ్డి రాజకీయ కక్షతో వ్యవహరించారని, స్థానిక వీఆర్వోపై ఒత్తిడి తెచ్చి తమ సర్వే నంబర్‌ను ఫ్రీహోల్డ్ జాబితాలో చేర్చకుండా ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టించారు. ఈ అంశంపై ప్రస్తుత తహసీల్దార్ పరిశీలన జరిపి, గత వైకాపా ప్రభుత్వ హయాంలో దురుద్దేశపూర్వకంగానే ఈ భూమిని ఫ్రీహోల్డ్ కాకుండా నిలిపివేశారని అధికారికంగా ఎండార్స్‌మెంట్ కూడా ఇచ్చారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తిరుపతి జిల్లా వాకాడు మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామానికి చెందిన యర్రమలు రమణయ్య విజ్ఞప్తి చేస్తూ.. రెడ్డిపాళెం-బిట్ 2 పరిధిలోని పట్టా నెం. 126, సర్వే నెం. 820/14లోని మొత్తం 3.55 ఎకరాల విస్తీర్ణంలో 1.70 ఎకరాల పట్టా భూమిని 2004 ఫిబ్రవరి 11వ తేదీన దేవారెడ్డి మోహన్‌రెడ్డి వద్ద నుండి కొనుగోలు చేశానని తెలిపారు. అప్పటి నుండి ఆ భూమిని స్వాధీనంలో ఉంచుకుని సాగు చేసుకుంటున్నాం. కాగా, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2019 డిసెంబరు నెలలో మూలపదవ పంచాయతీ పరిధిలోని పాములపేరి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు వాకాటి మురళీరెడ్డి సదరు 1.70 ఎకరాల భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారు. అనంతరం రెవెన్యూ ఆన్‌లైన్‌లో అతడి పేరును అక్రమంగా నమోదు చేయించుకున్నారు. తాను కొనుగోలు చేసిన భూమి ఆక్రమణకు గురైందని, వెబ్‌ల్యాండ్‌లో అక్రమంగా పేరు మార్చుకున్నారని సంబంధిత రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లి మజరా వడ్డిపల్లికి చెందిన పల్లపు రామయ్య, పల్లపు పెద్దరమణ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం. 1130-5 లోని 5.48 సెంట్ల వ్యవసాయ భూమిని గతంలో ప్రభుత్వం తమ తాత అయిన లేట్ పల్లపు వెంకట్రాయుడుకు (పట్టా నెం. ఎ.యం. 4920/4/67) కేటాయించిందన్నారు. పల్లపు వెంకట్రాయుడికి నలుగురు కుమారులు (చెంగప్ప, వెంకటస్వామి, చిన్నప్ప, రామయ్య). వీరిలో ముగ్గురు మరణించగా, తమ కుటుంబ సభ్యులు, కుమారులు పేదరికంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల అండతో, మాజీ మహిళా వాలంటీర్, స్థానిక ఆర్.ఐ, మరికొందరు కలిసి సదరు 5.48 ఎకరాల భూమిని అక్రమంగా వారి పేరిట మార్చుకుని, ఆన్‌లైన్ 1-బి,పట్టాదారు పాస్ పుస్తకాలు పొందారు. సమస్యను పరిష్కరించి, నిజమైన వారసులకు ఆన్‌లైన్ 1-బి, పాస్ పుస్తకాలు ఇవ్వాలని 02-07-2012న నిమ్మనపల్లి తహశీల్దారు ఆదేశించారు. అయితే, ఇటీవల అధికారులు భూమి సర్వే చేయడానికి రాగా కొందరు రెవెన్యూ సిబ్బంది, భువనేశ్వరి భర్త సర్వే జరగకుండా అడ్డుకున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జెట్టి కాంతి ప్రియ విజ్ఞప్తి చేస్తూ.. నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌పై విచారణ జరిపేందుకు రెవెన్యూ ఉన్నతాధికారి 5 లక్షల లంచం డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అనుకూలంగా విచారణ నివేదిక రాయాలంటే రూ. 5 లక్షల నగదు ఇవ్వాలని. అది కూడా రాత్రి 8 గంటల తరువాత ఒంటరిగా తెచ్చి ఇవ్వాలని వేధిస్తున్నారు. అంత సొమ్ము తన వద్ద లేదని వేడుకున్నా కనికరించకుండా, వారం రోజుల్లో డబ్బులు ఇవ్వకపోతే సీనియర్ సిటిజన్ చట్టం కింద వచ్చిన ఉత్తర్వుల పేరుతో ఇంటి నుంచి గెంటేయిస్తానని బెదిరించారు.ఆడిమాండ్‌ను తాను అంగీకరించకపోవడంతో వీఆర్వోను తన ఇంటికి పంపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి తెచ్చారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం పల్లెపాలెం గ్రామానికి చెందిన పొన్నాల రాముడు విజ్ఞప్తి చేస్తూ.. చినపాండ్రాక (ఏరుమదాలపల్లి పరిధి) రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 13/5/2(1) లో గల 1.15 సెంట్ల భూమిని ప్రభుత్వం తన అక్కకు డీ-పట్టాగా మంజూరు చేసిందన్నారు. ఆమెకు పిల్లలు లేకపోవడంతో, ఆ భూమికి సంబంధించిన బాధ్యతలను తానే చూసుకుంటున్నాను. అయితే, సదరు 1.15 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన వేరొక వ్యక్తి అక్రమంగా ఆక్రమించి, అందులో చేపల చెరువు సాగు చేస్తూ ఇతరులకు లీజుకు ఇచ్చాడు. ఆ చెరువు ద్వారా లభించే లీజు ఆదాయాన్ని అసలైన పట్టాదారులకు ఇవ్వకుండా తప్పించుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ అక్రమంపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పలుమార్లు విన్నవించినా ఎటువంటి విచారణ జరపలేదని, సమస్యను ఏమాత్రం పట్టించుకోలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు మండలం సి.కమ్మపల్లె గ్రామానికిచెందిన బాలు కోటీశ్వర్ విజ్ఞప్తి చేస్తూ.. దివ్యాంగుడైన తనకు నాటి జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు, 2008వ సంవత్సరంలో అప్పటి రైల్వే కోడూరు తహసీల్దార్ తనకు రెండున్నర (2.5) సెంట్ల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం తరపున కేటాయించారన్నారు. ఆ స్థలంలో నివాసంతోపాటు టాయిలెట్, బాత్‌రూమ్‌ను నిర్మించుకుని, అందుకోసం సిమెంటుతో సెప్టిక్ ట్యాంకును కూడా ఏర్పాటు చేసుకున్నాను. అయితే ఇటీవల గ్రామానికి చెందిన ఒక మహిళ, ఆమె అనుచరులు కలిసి, ఆస్థలంలోని సెప్టిక్ ట్యాంకును నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేయడమే కాకుండా, మిగిలిన ఖాళీ స్థలాన్ని సైతం అక్రమంగా ఆక్రమించుకున్నారు. దివ్యాంగుడినని కూడా చూడకుండా తనపై దౌర్జన్యం చేస్తూ స్థలాన్ని కబ్జా చేశారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన చిన్న అబ్రహం విజ్ఞప్తి చేస్తూ..గ్రామానికి చెందిన మాజీ సైనికుడైన తయ తండ్రికి ప్రభుత్వం ఆర్.ఎస్. నంబర్ 58/3లో 1.58 ఎకరాల భూమిని సర్వీస్ రిటైర్‌మెంట్ కోటా కింద మంజూరు చేసిందన్నారు. ఆయన మరణానంతరం కుటుంబంలో ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు మిగిలారు. అందరికీ వివాహాలు జరిగాయి. తండ్రి నుంచి వచ్చిన 1.58 ఎకరాల భూమిని ఇద్దరు కుమారులు సమానంగా (చెరో 0.79 సెంట్లు చొప్పున) పంచుకుని సాగు చేసుకుంటున్నాం. అయితే తన సోదరుడు వెంకటేశ్వర్లు మొత్తం 1.58 ఎకరాల భూమికి సంబంధించి అక్రమంగా అతడి పేరిట పట్టాదారు పాస్‌పుస్తకం పొందారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పట్టినపాలెం గ్రామానికి చెందిన అనిశెట్టి ఆనంద్ విజ్ఞప్తి చేస్తూ..బుట్టాయిగూడెం మండలం రెడ్డిగణపవరం గ్రామంలోని సర్వే నంబర్ 211లో మొత్తం 13.24 ఎకరాల భూమి ఉందన్నారు. రెవెన్యూ రికార్డులు ప్రకారం ఈ భూమి తమ ముత్తాత తండ్రి అనిశెట్టి వెంకటస్వామి పేరున నమోదై ఉంది. అందులో 4 ఎకరాల భూమిపై 1989లో అప్పటి ఎస్‌డీసీ కోర్టు ద్వారా ట్రైబల్స్ అనుకూలంగా తీర్పు రాగా, మిగిలిన 9.24 ఎకరాల భూమి ఎటువంటి క్రయవిక్రయాలు లేకుండా తమ కుటుంబ ఆధీనంలోనే ఉంటూ సాగులో ఉంది. అయితే, సదరు సర్వే నంబర్‌లోని భూమిని కాజేయాలనే దురుద్దేశంతో ఒక వ్యక్తి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై మరో మహిళ పేరుతో నకిలీ రికార్డులు సృష్టించారు. సదరు మహిళ బతికి ఉండగానే ఆమె మరణించినట్లు తప్పుడు డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు సమర్పించి కేఆర్ పురం ఎస్‌డీసీ అధికారి ద్వారా అక్రమంగా ఆర్డర్ పొందారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి తమ స్వాధీనంలో ఉన్న భూమిలో పండించిన పంటను కోతకోయనీయకుండా అడ్డుకుంటూ, పంట జోలికి వెళితే అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వైఎస్సార్ కడప జిల్లా టి.సుండుపల్లి మండలం పత్తివాండ్లపల్లి గ్రామానికి చెందిన రజనీకాంత్ విజ్ఞప్తి చేస్తూ.. గతంలో ప్రభుత్వం సర్వే నంబర్ 1730-1లో యెర్రపురెడ్డి కృష్ణారెడ్డికి డీకేటీ పట్టా ఇవ్వగా, ఆయన భార్య, కుమారుడు బతికే ఉన్నప్పటికీ కేవలం ఇంటిపేరు ఒకటేనన్న నెపంతో నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమిని మరో వక్తి అతడి పేరుపైకి అక్రమంగా బదిలీ చేయించుకుని పాసుపుస్తకం పొందారు. అదే విధంగా సర్వే నంబర్ 1730-2లో యెర్రపురెడ్డి వెంకట్రామిరెడ్డి పేరుమీద ఉన్న డీకేటీ భూమిని కూడా అక్రమ మార్గాల్లో మరో మహిళ పేరిట మార్పించారు. ఇప్పటికే వీరికి 60 నుంచి 70 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని, ఇందులో ఇతరుల ప్రైవేటు భూములతో పాటు అటవీ, చెరువు పోరంబోకు భూములను పెద్దఎత్తున ఆక్రమించుకున్నారు. దీనికి సంబంధించిన అడంగల్స్, ప్రొఫార్మా పత్రాలను ఆధారాలుగా అధికారులకు జతపరిచాం. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కాటూరు గ్రామానికి చెందిన పి. పార్వతమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 17/6 ఏ లో 73 సెంట్ల విస్తీర్ణం గల భూమి తమకి ఉందన్నారు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంతకాలం వేరే ప్రాంతంలో పనులకు వెళ్లగా, ఇదే అదనుగా భావించిన కొందరు వ్యక్తులు ఆ భూమిపైకి అక్రమంగా చొరబడి దౌర్జన్యానికి దిగారు. భూమి జోలికి వస్తే ప్రాణాలు తీస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, జాయింట్ కలెక్టర్, కోర్టులను ఆశ్రయించగా, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన ఉన్నతాధికారులు సదరు భూమి పార్వతమ్మ కుటుంబానికే చెందుతుందని స్పష్టమైన తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు తమకి ఈ-పాస్‌పుస్తకం, అడంగల్ వంటి రెవెన్యూ రికార్డులు కూడా మంజూరయ్యాయి. అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నా, స్థానిక రెవెన్యూ అధికారులు ఎదుటి వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వే ఫీజును పలుమార్లు చెల్లించినప్పటికీ భూమిని కొలతలు వేసి హద్దులు చూపించడానికి స్థానిక సర్వేయర్, మండల రెవెన్యూ అధికారులు నిరాకరిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం ఐలూరు గ్రామానికి చెందిన బండి శివసంధ్య విజ్ఞప్తి చేస్తూ..తమ తాత దివంగత బర్మా దశరధరామయ్య బతికి ఉన్న సమయంలో మేడూరు గ్రామంలోని సర్వే నెంబర్ 172/3 లో గల 1.00 ఎకరం భూమిని పసుపు-కుంకుమ కింద తమకు అగ్రిమెంట్ చేశారన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసిస్తానని చెప్పినప్పటికీ, సమీప బంధువు ఒకరు తమ తాతను మభ్యపెట్టి 2021లో ఆస్తిని అతడి పేరిట వీలునామా రాయించుకున్నారు. ఈ విషయాన్ని తాత దృష్టికి తీసుకెళ్లగా, ఒత్తిళ్ల కారణంగా అలా చేయాల్సి వచ్చిందని వివరిస్తూ.. తిరిగి 24-09-2021 తేదీన తమ పేరిట తుది వీలునామా రాసిచ్చారు. అనంతరం 11-10-2021న ఆయన మరణించారు. ఆ వీలునామా ఆధారంగా భూమిలోకి ప్రవేశించగా సదరు బంధువు కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. ఈ భూ వివాదంపై కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో గతంలో రెవెన్యూ అధికారులు మ్యుటేషన్ ప్రక్రియను నిలుపుదలలో ఉంచారు. అయితే 2025లో పెదనాన్న కూడా మరణించడంతో, ఆయన భార్యాపిల్లలు స్థానిక రెవెన్యూ సిబ్బందితో కలిసి మ్యుటేషన్ చేయించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన పి. నరసింహులు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 417/2లో తన తండ్రి పి. చిన్నయ్యకు వారసత్వంగా 0.82సెంట్ల భూమి సంక్రమించిందన్నారు. ఈభూమికి సంబంధించి గతంలో తండ్రి పేరిట స్పష్టమైన పట్టాదారు పాస్‌పుస్తకం కూడా ఉంది. అయితే, రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమిని అధికారులు అనుకోకుండా లేదా పొరపాటున 'ఇనామ్ భూమి'గా నమోదు చేశారు. ఈ తప్పిదాన్ని సరిదిద్ది, ఆన్‌లైన్ రికార్డుల్లో తమ పేరు నమోదు చేసి పాస్‌పుస్తకం ఇవ్వాలని గతంలో రెండుసార్లు 'స్పందన' కార్యక్రమంలో అర్జీలు సమర్పించాను. అయినప్పటికీ అధికారులు "ఇంకా ఆప్షన్ రాలేదు" అంటూ సమాధానం దాటవేస్తున్నారే తప్పఎలాంటి పరిష్కారం చూపడం లేదు. గత ఏడేళ్లుగా సర్వేలు, రీసర్వేల పేరుతో అధికారులు కాలయాపన చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్యసమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్ధనలు అందించారు.

# లోకేష్.. 'ది ఇన్వెస్ట్‌మెంట్ హంటర్'!

- పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్
- యువనేత సారథ్యంలో పారిశ్రామిక విప్లవం
- ఒప్పందం నుండి గ్రౌండింగ్ వరకు, యువతకు ఉద్యోగాలు కల్పించేలా ఫాస్ట్‌ట్రాక్ విధానం అమలు
- పారిశ్రామికవేత్తల్లో తిరిగొచ్చిన నమ్మకం
- ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సంపద సృష్టించడం ద్వారానే సుస్థిరమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్న దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, యువనేత నారా లోకేష్ సారథ్యంలో పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ నిలుస్తుందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ఐదేళ్ల పాలనలో భారీ పన్నులు, అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలైందన్నారు. గడచిన ప్రభుత్వ హయాంలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరగకపోగా, పన్నుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని దాదాపు 3 వేల కోట్లు వడ్డీలకే చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఆర్థిక స్తబ్దతను ఛేదించి, మళ్లీ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పటిష్టమైన అడుగులు వేస్తోంది. విభజనతో నష్టపోయినప్పుడు 2014-19 మధ్య అనేక కంపెనీలను తీసుకొచ్చాం. కానీ 2019-24 మధ్య జగన్ విధానాల కారణంగా వచ్చిన పరిశ్రమలతో పాటు ఉన్న పరిశ్రమలు కూడా పారిపోయాయి. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ సారథ్యంలో పెట్టుబడిదారుల్లో కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి తీసుకొచ్చి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని విజయ్ కుమార్ వివరించారు.

### లోకేష్.. 'ది ఇన్వెస్ట్ మెంట్ హంటర్'

ముఖ్యంగా పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ మునుపెన్నడూ లేని విధంగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. పెట్టుబడిదారుల కోసం రాష్ట్రంలో ఎదురుచూసే పాత పద్ధతికి స్వస్తి పలికి, నేరుగా వారి వద్దకే వెళ్లి రాష్ట్రానికి ఆహ్వానించే 'ది ఇన్వెస్ట్‌మెంట్ హంటర్'గా లోకేష్ వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త శకానికి మంత్రి లోకేష్ శ్రీకారం చుట్టారు. ఒకప్పుడు పెట్టుబడులు రావాలని వేచి చూసే సంప్రదాయ పద్ధతులకు తిలోదకాలిచ్చి, కంపెనీలకు ఆలోచన వచ్చిన వెంటనే.. మనమే నేరుగా వాళ్ల వద్దకు వెళదాం అనే సరికొత్త 'గేట్ క్రాషింగ్' ట్రెండ్‌కు నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వ అచేతనత్వానికి పూర్తిగా భిన్నంగా, మంత్రి లోకేష్ కార్పొరేట్ ఈ మెయిళ్ల కోసం ఎదురుచూడకుండా ఆయనే స్వయంగా పెట్టుబడులను వేటగాడిగా మారుతున్నారు. 24/7 కార్పొరేట్ వేగంతో పనిచేస్తూ, ఆయన నేరుగా ప్రపంచ స్థాయి 'ఫార్చ్యూన్ 500' కంపెనీల బోర్డు రూమ్‌ల్లోకి అడుగుపెడుతున్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనా కాలంలో తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన విధానాల వల్ల రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో వెనుకబడింది. కేవలం కాగితాలకే పరిమితమైన సదస్సులు, విధానపరమైన అస్థిరత కారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏడాదికి కేవలం 92 మిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉన్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయడం, విధానపరమైన అస్థిరత వంటి చర్యల వల్ల అప్పట్లో ఉన్న పెట్టుబడిదారులు కూడా రాష్ట్రం దాటి వెళ్ళిపోయారని గుర్తుచేశారు. ఏ పారిశ్రామికవేత్తకు అయినా ఎక్కడైనా పెట్టుబడి పెట్టాలి అనే ఆలోచన రాగానే మంత్రి లోకేష్ వెంటనే వారిని సంప్రదించి రాష్ట్ర విధానాలు, వనరులను వివరించి రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నారు. ఇటీవల ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి దేశీయ ఆర్థిక కేంద్రాల్లో ఆయన నిర్వహించిన రోడ్‌షోలు ఇందుకు నిదర్శనం.

పెట్టుబడిదారులు పిలిస్తే వెళ్లడం లేదా సదస్సుల్లో కలవడం చూశాం, కానీ స్వయంగా దేశంలోని అగ్రశ్రేణి కంపెనీల కార్పొరేట్ హెడ్‌క్వార్టర్స్ తలుపు తట్టడం ఇదే ప్రథమం. మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన 3 ఎస్ సూత్రం (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) ద్వారా అంతర్జాతీయ కార్పొరేట్ నమ్మకాన్ని పునరుద్ధరించడంతో, మన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏకంగా 609 మిలియన్ డాలర్లకు దూసుకెళ్లాయని విజయ్ కుమార్ అన్నారు.

కచ్చితంగా ఎక్కడ అవకాశాలు ఉన్నాయో చూసుకొని, ఆయా అవకాశాలకు తగ్గట్టుగా ఇక్కడ ఎకో సిస్టమ్‌ను సృష్టించి, అప్పుడు ఆయా కంపెనీల వద్దకు వెళ్లి వారికి మన విధానాలను వివరించి పరిశ్రమలను తీసుకురావడం సామాన్య విషయం కాదు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే ఇంతకు ముందెన్నడూ, ఏ రాజకీయ నాయకుడు కూడా ఈ స్థాయి చొరవ తీసుకోలేదు. ఏపీలో ఉన్న అనుకూలతలు, పారదర్శక విధానాలను దిగ్గజ సంస్థల ప్రతినిధులకు స్వయంగా వివరించి, రాష్ట్రాన్ని అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెడుతున్నారు. ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వేగంగా అనుమతులు, గ్రౌండింగ్, కార్యకలాపాలు మొదలుపెట్టి యువతకు ఉద్యోగాలు కల్పించేలా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, "హ్యాండ్‌షేక్ టు షవల్" విధానాలను మంత్రి లోకేష్ అమలు చేస్తున్నారు. ఈ విధానాల ఫలితంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఇటీవల సమావేశమైన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) కేవలం ఒక్క వారంలోనే ఏకంగా రూ.22,178 కోట్ల విలువైన పారిశ్రామిక ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపిందని విజయ్ కుమార్ వెల్లడించారు.



### రెండేళ్లలో రాష్ట్రానికి దిగ్గజ పరిశ్రమలు

కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ రెండున్నరేళ్ల వ్యవధిలో రాష్ట్రానికి ప్రతిష్టాత్మక సంస్థలు క్యూ కట్టడంతో అనేక భారీ పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ క్లౌడ్ (ఏఐ సాంకేతికతతో) ఏకంగా రూ.1,25,000 కోట్లతో రాష్ట్రంలో భారీ ప్రాజెక్టును నెలకొల్పనుండగా, అదానీ గ్రూప్, ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ సంస్థలు చెరో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో ముందుకు రావడం రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చేయనుంది. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ద్వారా రూ.85,000 కోట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ (కంప్రెస్డ్ బయోగ్యాస్, తదితర ప్రాజెక్టుల) ద్వారా రూ.65,000 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. బ్రూక్ ఫీల్డ్, రిలయన్స్ ఏఐ సంస్థలు కూడా చెరో రూ.50,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటితో పాటు టాటా పవర్, యొట్టా డేటా సర్వీసెస్, రెన్యూ పవర్, టొరెంట్ గ్రూప్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమవుతున్నాయని విజయ్ కుమార్ తెలిపారు.

### హైటెక్ కంపెనీల రాకతో యువతకు బంగారు భవిష్యత్

ఐటీ రంగంలో విశాఖపట్నం మరోసారి సత్తా చాటుతోంది. ఇప్పటికే టీసీఎస్ భారీ క్యాంపస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. కాగ్నిజెంట్, డెలాయిట్ వంటి దిగ్గజాలు తమ కార్యకలాపాలను ముమ్మరం చేస్తున్నాయి. గతంలో నేను పని చేసిన డెలాయిట్ కంపెనీ విశాఖలో 2,500 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుండడం సంతోషంగా ఉంది. మరోవైపు మ్యానుఫ్యాక్చరింగ్, ఏరోస్పేస్ రంగాల్లో ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సెంచరీ ప్లైబోర్డ్స్, టేఫే, ఏఎం గ్రీన్, సిస్కో సిస్టమ్స్, స్కైరూట్ ఏరోస్పేస్ వంటి సంస్థల రాకతో పారిశ్రామిక రంగం నూతనోత్తేజాన్ని సంతరించుకుంటోంది. ఇలా ముంచెత్తుతున్న భారీ పెట్టుబడులకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత 'స్కిల్ సెన్సస్'ను ప్రారంభించింది. దానికి తోడు దేశంలోనే మొట్టమొదటి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నాం. ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే క్రమంలో, రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ఏకైక లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని విజయ్ కుమార్ స్పష్టం చేశారు..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా ట్రాక్ చేస్తున్న మొత్తం ఆమోదిత పెట్టుబడుల విలువ అక్షరాలా రూ.14.05 లక్షల కోట్లు కాగా, దీని ద్వారా 10.79 లక్షల శాశ్వత ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన "సైనింగ్, గ్రౌండింగ్, అండ్ ఓపెనింగ్" వ్యూహం వల్ల మొత్తం పెట్టుబడులలో 40% పైగా ఇప్పటికే క్షేత్రస్థాయి పనుల్లో వేగంగా ముందుకువెళ్తున్నాయి. పెట్టుబడిదారులను అనుమతుల కోసం వేచి ఉండేలా చూడకుండా, వారిని దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వాములుగా భావిస్తాం అనే సరికొత్త విధానంతో ఏపీ నేడు దేశంలోనే నంబర్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా ఎదుగుతోందని విజయ్ కుమార్ అన్నారు.

# తిరుపతి కార్పొరేషన్‌లో కూటమి జెండా ఎగరేద్దాం



- ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలి
- కూటమి పక్షాలతో సమన్వయం కీలకం
- క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశంలో తిరుపతి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి డా.నూకసాని బాలాజీ

తిరుపతి (చైతన్యరథం): రాబోయే తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగు దేశంపార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తిరుపతి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి, ఏపీ టీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలతో సోమవారం సమావేశమైన ఆయన, అనంతరం 12క్లస్టర్ల ఇన్‌చార్జిలతో విడివిడిగా సమావేశమై,ఆయా క్లస్టర్లలో పార్టీ పరిస్థితి, నాయకులు, కార్యకర్తల సమన్వయం, రాబోయే ఎన్నికలకు సంబంధించిచేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

ప్రతి క్లస్టర్ పరిధిలో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న ఆశావహులను గుర్తించాలని, సమర్థత, ప్రజాదరణ, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకుల పేర్లను పార్టీ పరిశీలనకు సూచించాలని సూచించారు.

### కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు ప్రాధాన్యత

కష్టకాలంలో కూడా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించడం పార్టీకి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని డా. నూకసాని బాలాజీ తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజల్లో ఆమోదం, సమర్థత కలిగిన వ్యక్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి వివక్షకు తావులేకుండా అర్హత, సామర్థ్యం, పార్టీ పట్ల నిబద్ధత ఆధారంగా ఆశావహులను పరిశీలిస్తామని తెలిపారు. పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అర్హులైన ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం సంబంధిత వివరాలను పార్టీ అధిష్టానానికి నివేదిస్తామని డా. బాలాజీ తెలిపారు. తిరుపతి కార్పొరేషన్‌లో టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహులతో కూడా ఆయన మాట్లాడి, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ పార్టీ విజయానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.

### పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని డా. బాలాజీ తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడం, అన్ని నియోజకవర్గాల్లో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడం, రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.

### మిత్రపక్షాలతో సమన్వయంతో ముందుకు

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని డా. బాలాజీ అన్నారు. అధిష్టానం నిర్ణయించిన మేరకు సీట్ల కేటాయింపు జరిగిన తర్వాత, ఏ స్థానంలో ఏ మిత్రపక్షానికి అవకాశం లభించినా, మిగతా పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ టికెట్ లభించని ఆశావహులు నిరుత్సాహపడకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని ఆయన కోరారు. పార్టీ ప్రయోజనాలు, కూటమి ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి కార్పొరేషన్‌తో పాటు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రాబోయే ఎన్నికలకు సన్నద్ధం అవుతామని డా. నూకసాని బాలాజీ పిలుపు ఇచ్చారు.

# బీసీల ఆత్మగౌరవానికి చిరునామా టీడీపీ

- తొలినుంచీ బీసీలకు పెద్దపీట
- వైసీపీ హయాంలో బీసీల అణివేత
- నేడు జగన్ కల్లబొల్లి కబుర్లను బీసీలు నమ్మబోరు
- టీడీపీ బీసీ నేత నూకానమ్మ యాదవ్

అమరావతి (చైతన్యరథం): తెలుగు వారి ఆత్మగౌరవం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఒక స్పష్టమైన సిద్ధాంతంతో పుట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని టీడీపీ బీసీ నేత నుకానమ్మ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలు అంటే టీడీపీ.. టీడీపీ అంటేనే బీసీలని అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 1982లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తర్వాతే దేశ రాజకీయాల్లో, రాష్ట్ర రాజకీయాల్లో బడుగు, బలహీన వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గుర్తింపు లభించిందన్నారు. ఎందరో బీసీ నేతలను ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్‌ది. స్థానిక సంస్థల్లో బీసీలు కూడా సమాన వాటా దక్కాలనే లక్ష్యంతో ఆనాడు ఎన్టీఆర్ 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. ఆ తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ రిజర్వేషన్లను ఏకంగా 34 శాతానికి పెంచి బీసీల గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. ఆనాడు కేఈ కృష్ణమూర్తి వంటి బీసీ పెద్దలకు ఎన్టీఆర్ ప్రాధాన్యమిస్తే.. నేడు చంద్రబాబు నాయుడు అచ్చెన్నాయుడు, పల్లా శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర వంటి నేతలను పార్టీ వేదికలపై ముందు వరుసలో నిలబెడుతున్నారు. టీడీపీ వేదికలను చూస్తే బీసీలే ముందంజలో కనిపిస్తారని నూకానమ్మ అన్నారు.

### బీసీలను నీచంగా చూసిన వైసీపీ

బీసీలకు పదవులు ఇచ్చామని గొప్పలు చెప్పుకునే వైఎస్సార్సీపీ వారిని ఏ విధంగా చూసిందో రాష్ట్ర ప్రజలంతా గమనించారు. మంత్రులకు కనీస స్వేచ్ఛ లేకుండాచేసి, అధికారం ఇవ్వకుండా, నోరు మెదప నివ్వకుండా అణచివేశారు.చివరకు ఒక బీసీ మంత్రిని జగన్ ఎదుట మోకాళ్లపై కూర్చోబెట్టి దండాలు పెట్టించుకున్న దుర్మార్గమైన సంస్కృతి వైఎస్సార్సీపీది. ఎలాంటి సిద్ధాంతం లేని ఆ పార్టీ ఒక తేనె పూసిన కత్తి లాంటిది. తండ్రి మరణాన్ని అడ్డం పెట్టుకుని, బాబాయి హత్యను రాజకీయానికి వాడుకుని, మనుషులను చంపి డోర్ డెలివరీ చేసే సంస్కృతి ఉన్న వైఎస్సార్సీపీ నేతలు బీసీల గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. టీడీపీ హయాంలో స్థానిక సంస్థల్లో అమలు చేసిన 34శాతం రిజర్వేషన్లను వైఎస్సార్సీపీ ప్రభుత్వం 24శాతానికి కుదించడంతో దాదాపు 16,800మంది బీసీలు పదవులను కోల్పోయారని గుర్తుచేశారు. అయితే, చట్టం ఉన్నా లేకపోయినా 34శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తామని చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం నేడు కూటమి ప్రభుత్వంలో 40మంది బీసీ ఎమ్మెల్యేలు, 8 మంది బీసీ మంత్రులు ఉండటమే కాకుండా, రాజ్యసభలోనూ బీసీలకు పెద్దపీట వేశారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు సద్వినియోగం చేస్తుంటే, గతంలో జగన్‌రెడ్డి బీసీ సబ్ ప్లాన్‌కు చెందిన వందల కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించారని నుకానమ్మ యాదవ్ విమర్శించారు. బీసీల బాగు కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆమె తేల్చిచెప్పారు. గత వైఎస్సార్సీపీ హయాంలో కనీస స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా బీసీలు తీవ్ర అణచివేతకు గురయ్యారని, ఆ అన్యాయాన్నిగుర్తించిన బడుగు బలహీనవర్గాలే ఏకమై కూటమికి 164సీట్లు కట్టబెట్టి చంద్రబాబు నాయుడిని గెలిపించుకున్నాయని స్పష్టం చేశారు. నేడు అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా నడిపిస్తున్న చంద్రబాబు నాయుడుకి బీసీలు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటారని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. 'నేతన్న సేవలో' పథకం ద్వారా ప్రతి నేతన్నకు రూ.25,000 ఆర్థిక సాయం అందిస్తున్నారు.పవర్ లూమ్‌లకు 500యూనిట్లు, చేనేత మగ్గాలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారు. గతంలో ఉన్న రూ. 15,000 ఆర్థిక భృతిని నేడు రూ.25,000కు పెంచి నాయీ బ్రాహ్మణులను ఆదుకున్నారని నూకానమ్మ వివరించారు.

### వైసీపీ పాలనలో బీసీల అణిచివేత

గత ప్రభుత్వంలో బీసీలను ఊచకోత కోశారని నూకానమ్మ తీవ్రంగా మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో దాదాపు 300 మంది బీసీలను దారుణంగా నరికి



చంపారని, 3,000 మందికి పైగా బీసీలపై తప్పుడు, అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. సర్పంచ్ చేయించుకున్న సీనియర్ నేత అచ్చెన్నాయుడుని శ్రీకాకుళం నుంచి అమానుషంగా తరలించి జైల్లో పెట్టారు. ఎవరి జోలికీ వెళ్లని సౌమ్యుడైన కొల్లు రవీంద్రపై హత్య కేసు మోపి కక్ష సాధింపులకు పాల్పడ్డారు. శాసనమండలి సాక్షిగా బీద రవిచంద్రపై భౌతిక దాడికి యత్నించారని, అయ్యన్నపాత్రుడుని నిరంతరం వేధించారని గుర్తుచేశారు. బీసీ మహిళా నాయకురాలైన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధని అసభ్య పదజాలంతో దూషించారని, గౌతు శిరీషని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతమై, చంద్రబాబు నేతృత్వంలో రామరాజ్య పాలన రావడంతో బీసీలంతా ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఇప్పుడు మళ్లీ 'బీసీ గర్జన' పేరిట సభలు పెట్టి బీసీల మనసులను మార్చాలని చూస్తే ఎవరూ నమ్మే పరిస్థితి లేదని, వైసీపీ నాయకులు, పెయిడ్ ఆర్టిస్టులు ఆ భ్రమల నుంచి బయటకు రావాలని హితవు పలికారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసి, పోలవరం ప్రాజెక్టును ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా గాలికొదిలేస్తే.. నేడు చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని పనులను పరుగులు పెట్టిస్తూ, దాదాపు పోలవరాన్ని వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా విశాఖ రైల్వే జోన్ తీసుకువచ్చి, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదేనని నూకానమ్మ యాదవ్ స్పష్టం చేశారు.

### వైసీపీ మోసాలను బీసీలు నమ్మరు

రాష్ట్ర జనాభాలో దాదాపు 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రభుత్వం ఏ చిన్న మంచి చేసినా ఆ లబ్ధి నేరుగా బడుగు బలహీన వర్గాలకే చేరుతుందని, నేడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమాలు సమపాళ్లలో సాగుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున పరిశ్రమలను, బహుళజాతి కంపెనీలను రాష్ట్రానికి రప్పిస్తోందని, తద్వారా బీసీ బిడ్డలు ఇక్కడే తలెత్తుకుని ఉద్యోగాలు చేసుకునే సువర్ణావకాశం లభిస్తోందని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కొత్త ఉద్యోగాలు లేక, ఉపాధి కరువై బీసీ యువత రోడ్డున పడ్డ దుస్థితిని గుర్తుచేశారు. జగన్ హయాంలో ఇసుక దోపిడీ చేసి కృత్రిమ కొరత సృష్టించడంతో భవన నిర్మాణ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మంది బీసీ కార్మికులు పనుల్లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు పాలన రావడంతో పేదలు, బీసీ వర్గాల ప్రజలంతా ఊపిరి పీల్చుకుని సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు. జగన్ రెడ్డి ఉడత ఊపులకి ఇక్కడ చింతకాయలు రాలవని, వైసీపీ చేసే తాటాకు చప్పుళ్లకు భయపడే వాళ్లు ఎవరూ లేరని హెచ్చరించారు. చంద్రబాబు పాలనలోనే తమ భవిష్యత్తు బాగుంటుందన్న పూర్తి విశ్వాసం బీసీ సమాజానికి ఉందన్నారు. గత ప్రభుత్వంలో బీసీలు అనుభవించిన నరకాన్ని స్వయంగా చూశామని, అందుకే ఎన్నికల ముందు 100 నియోజకవర్గాల్లో రథయాత్రలు చేసి 140 బీసీ ఉపకులాలను ఏకం చేశామని గుర్తుచేశారు. ఆ కష్టాలన్నీ తీరాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని బలంగా నమ్మిన బీసీలు ఏకతాటిపై నిలిచి కూటమిని గెలిపించుకున్నారని వివరించారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రశాంతంగా, పచ్చగా కళకళలాడుతుంటే ఓర్వలేక.. కాపురం బాగున్న సంసారంలో నిప్పులు పోసినట్లు వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులు విషప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా, నోటికొచ్చినట్లు అబద్ధాలు కూసినా నమ్మే స్థితిలో బీసీలు లేరని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నూకానమ్మ యాదవ్ హెచ్చరించారు.

# బీసీలకు కొండంత అండగా టీడీపీ

- కూటమి ప్రభుత్వంలో బీసీలకు స్వర్ణయుగం
- ఐదేళ్ల అధికారంలో జగన్ రెడ్డి నయవంచన, నేడు మొసలి కన్నీరు
- స్థానిక పోరులో కూటమిని ఘనంగా గెలిపించుకుంటాం
- ఏపీ బొందిలి కార్పొరేషన్ చైర్మన్ డీ. విక్రమ్ సింగ్

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు అత్యున్నత ప్రాధాన్యతనిచ్చి చట్టసభల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని ఏపీ బొందిలి కార్పొరేషన్ చైర్మన్ డీ. విక్రమ్ సింగ్ పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమిప్రభుత్వం అదేబాటలో నడుస్తూ, బీసీల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన నాటినుంచే బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా చూడకుండా తమ వెన్నెముకగా భావించారన్నారు ఎంతోమంది సామాన్య బీసీ నాయకులను ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలిపించి చట్టసభల్లో సగౌరవంగా కూర్చోబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్. ఆయన



స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నుంచే బీసీలకు పెద్దపీట వేస్తూ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గొడ్డలి రాజకీయాలు చేస్తూ బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేశారు. దానివల్ల దాదాపు 16,800 మంది బీసీ బిడ్డలు రాజ్యాంగబద్ధమైన స్థానిక పదవులను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. ఐదేళ్లలో బీసీ వర్గాలు ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదుర్కొన్నాయి. కానీ, నేడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించి బీసీల పట్ల తమకున్న అచంచలమైన చిత్తశుద్ధిని చాటుకున్నారు.

### కూటమి పాలనలో కులవృత్తులకు కొండంత అండ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీసీ వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది. వడ్డెర సోదరులకు మైనింగ్ క్వారీ లీజులలో 10శాతం రిజర్వేషన్ కల్పించి ప్రోత్సహిస్తున్నారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల (వైన్ షాపుల) కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ ఇచ్చి సామాజిక న్యాయం చేశారు. చేనేత కార్మికులకు చేనేత మగ్గాలకు 200యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ అండగా నిలిచారు. అలాగే చేనేత కుటుంబాలకు పెన్షన్లు, ఆర్థిక సాయం ద్వారా భరోసా కల్పిస్తున్నారు. మత్స్యకారులకు సముద్రంలో వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతిని ఏకంగా రూ. 25,000లకు పెంచి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. నాయీ బ్రాహ్మణులకు సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు వారికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.15,000 నుంచి రూ. 25,000కు పెంచి వారి జీవన ప్రమాణాలను పెంచిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే. టీడీపీ అంటేనే బీసీల పార్టీ.. బీసీలంటేనే టీడీపీకి పెట్టని కోట. బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలంతా గ్రహించారని విక్రమ్ సింగ్ పేర్కొన్నారు.

### వైసీపీకి బీసీలే బుద్ధి చెబుతారు

ఆంధ్రప్రదేశ్‌లో బీసీల ఐక్యతను విడదీయడం జగన్ మోహన్ రెడ్డి తరం కాదని విక్రమ్ సింగ్ స్పష్టం చేశారు. వడ్డెర, ఈడిగ, మత్స్యకార, చేనేత, స్వర్ణకార సహా సకల బీసీ వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వారిని సామాజికంగా, ఆర్థికంగా ముందుకు నడిపించిన చరిత్ర ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వంలో బీసీలను భయభ్రాంతులకు గురిచేసి, అక్రమ కేసులు పెట్టి, దాడులు చేసి అణగదొక్కాలని చూశారు. జగన్ మోహన్ రెడ్డి ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి... చంద్రబాబు కల్పించిన 34 శాతం రిజర్వేషన్ స్థానాలన్నింటినీ బీసీలమంతా ఏకతాటిపై నిలబడి గెలిపించుకుంటాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడటం ఖాయం. ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మత్స్యకార వ్యతిరేకమైన దుర్మార్గపు జీవో 217ను రద్దు చేసి, మత్స్యకార సొసైటీల హక్కులను కాపాడింది మా కూటమి ప్రభుత్వం. మత్స్యకారులకు ఉచిత బోట్లు అందించడం, సబ్సిడీ డీజిల్ సమకూర్చడం, వేట నిషేధ కాలంలో పరిహారాన్ని ఏకంగా రూ. 25,000లకు పెంచి ఆర్థిక భరోసా కల్పించడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఇంత మేలు చేస్తుంటే చూసి ఓర్వలేక, ఏమీ చేయని జగన్ మోహన్ రెడ్డి నేడు బీసీలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను ఎవరూ విడదీయలేరు. బీసీల్లోని 138కి పైగా ఉన్న ఉపకులాలన్నీ ఒక్కటే తాటిపై ఉన్నాయి. మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీయే బీసీలకు ఆత్మగౌరవం, రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది. టీడీపీ అంటేనే బీసీలు.. బీసీలంటేనే టీడీపీ. మొసలి కన్నీరు కారుస్తూ కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్న జగన్ మోహన్ రెడ్డికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా కలిసి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని విక్రమ్ సింగ్ తీవ్రంగా హెచ్చరించారు.

# పల్లె పండగ 3.0తో పల్లె సీమల్లో నూతన శకానికి నాంది

దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అన్నారు మహాత్మా గాంధీ. ఏ దేశ అభివృద్ధి అయినా, సంక్షేమం అయినా గ్రామీణ ప్రాంతాల పురోగతిపైనే ఆధారపడి ఉంటుంది. దశాబ్దాలుగా మౌలిక వసతులకు నోచుకోక, రోడ్లు లేక, మురుగునీటి సమస్యలతో అల్లాడుతున్న గ్రామసీమల రూపురేఖలను సమూలంగా మార్చేం దుకు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో చారిత్రక ఘట్టాని కి తెరతీసింది. మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న సీఎం చంద్రబాబు, పంచాయ తీరాజ్-గ్రామీణాభివృద్ధి మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా 'పల్లె పండగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలికవసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చే లక్ష్యంతో 'పల్లె పండగ 3.0 కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. ఈ పల్లె పండగ 3.0 కేవలం రోడ్లు, భవనాల నిర్మాణం మాత్ర మే కాదు. ఇది గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే ఒక సామాజిక విప్లవం అని చెప్పాలి. వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం, పారిశుద్ధ్యం వంటి అన్ని రంగాలను సమన్వయం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలతో పల్లె, పల్లెలో సరికొత్త ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ ప్రగతిరథ చక్రా లు రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి చేరిస్తే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనకు గట్టి పునాది వేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

రూ.11,085 కోట్ల భారీ బడ్జెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమం రాష్ట్రంలోని ప్రతీ పల్లెను ప్రగతి పథంలో నడిపించేం దుకు ఒక దిక్సూచిలా మారనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్త సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ వివిధ రంగాలకు నిధులు కేటాయించారు. గ్రామాల్లో అంతర్గత రవాణాను మెరుగు పరచడానికి రూ.2,700 కోట్ల వ్యయంతో 6,000 కి.మీ మేర సిమెంట్ రోడ్లు, అలాగే గ్రామాల మధ్య మెరుగైన అనుసంధానం కోసం రూ.7,550 కోట్లతో 9,500 కి.మీ బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అయిన పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రూ.300 కోట్లతో ఏకంగా 22,000 మినీ గోకులాల నిర్మాణానికి శ్రీకారం




చుట్టారు. హార్టికల్చర్‌ను ప్రోత్సహించే దిశగా రూ.225 కోట్ల వ్యయంతో 50,000 ఎకరాల్లో సరికొత్త తోటల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. వర్షాకాలంలోనూ, సాధారణ రోజుల్లోనూ మురుగు నీటి సమస్య తలెత్తకుండా రూ.110 కోట్లతో 1,000 కి.మీ మేర మ్యాజిక్ డ్రైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయను న్నారు. ప్రయాణికు లు, గ్రామస్తుల సౌకర్యార్థం రూ.200 కోట్లతో బస్సు షెల్టర్లు, నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సామూహిక చర్చల వేదికలైన రచ్చబండల నిర్మాణాలు పూర్తి చేయనున్నారు.

ఈ భారీ కార్యక్రమం కోసం వివిధ పథకాలు, సంస్థల ద్వారా నిధులను సమీకరించనున్నారు. ఉపాధి హామీ పథకం వీబీ-జీరామ్‌జీ కింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ దీని కింద ప్రత్యేకంగా రూ.3,800 కోట్లు, సాస్కీ, నాబార్డ్ ఇతర ఆర్థిక సేవల ద్వారా రూ.2,000 కోట్లు వెచ్చించనున్నారు. పల్లె పండగ 3.0 ద్వారా కేవలం రోడ్ల నిర్మాణానికే పరిమితం కాకుండా పాడి పరిశ్రమను, ఉద్యానవన సాగును బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయనున్నారు. మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా రాష్ట్రం లోని ప్రతీ పల్లెను అభివృద్ధి పథంలో నడిపించాలని కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది.

## పంచాయతీల ప్రాణం తీసిన పాపం జగన్‌రెడ్డిదే!

రాజ్యాంగానికి వ్యతిరేకమైన, వినాశకరమైన జగన్ విధానాల కారణంగా పంచాయతీలు పాడుపడ్డాయి. పాలనను ప్రజల వాకిట్లోకి చేర్చే సదుద్దేశంతో దేశంతో పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాణం పోసుకుంటే దానిని ఆంధ్రప్రదేశ్‌లో కూకటి వేళ్లతో జగన్ పెళ్లగించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పంచాయతీలకు ఉదారం గా నిధులు ఇవ్వడం సంగతి దేవుడెరుగు. కేంద్రం ఇచ్చే వాటిని గుటకాయ స్వాహా చేసి గ్రామీణాభివృద్ధిని పొట్టన పెట్టుకున్నారు జగన్ రెడ్డి. 2019-2023 మధ్య నాలుగున్నరేళ్లలో ఆర్థిక సంఘం ద్వారా ఏపీ గ్రామ పంచాయతీలకు వచ్చిన ఎనిమిదిన్నర వేల కోట్లకు పైగా సొమ్మును జగన్ ప్రభుత్వం కాజేసింది. కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు మళ్లించి పంచాయతీలను ఆర్థిక ఇబ్బందులలోకి నెట్టింది. గతంలో ఈ నిధులతో గ్రామాల్లో తాగునీరు, పారిశు ధ్యం, వీధి దీపాలు వంటి సమస్యలను పరిష్కరించేవారు సర్పంచ్‌లు. నిధులు లేకపోవడం తో పంచాయతీలలో దయనీయమైన పరిస్థితి నెలకొంది. ఆర్థిక సంఘం నిధులను ఇలా దారిమళ్ళించడం నిబంధనలకు విరు ద్ధం. దేశార్థికానికి వెన్నెముకగా గ్రామీణభారతం స్వావలంబన సాధించాలన్నది పూజ్య బాపూజీ కల. అందుకు అనుగుణంగానే 40వ రాజ్యాంగ అధికరణ రూపుదాల్చింది. దాని ప్రకారం గ్రామపంచాయతీలను వ్యవస్థీకరించి స్వపరిపాలనా యూనిట్లుగా పనిచేసేందుకు అవసరమైన అన్ని అధికారాలను వాటికి కల్పిం చడం రాజ్యం బాధ్యత. ఆ అధికరణ స్ఫూర్తికి సమాధికట్టి పంచా యతీల పీక నులిమిన జగన్ నయవంచకత్వం, యావద్భార తంలో ఎక్కడా ఎన్నడూ కనీవినీ ఎరుగనిది. పచ్చని చెట్టు మీద కాలకూట విషం గుమ్మరించినట్లుగా జగన్‌రెడ్డి గ్రామ సచివాల యాలను తీసుకొచ్చి పంచాయతీల నెత్తిన రుద్దారు. స్థానిక ప్రభుత్వానికి చుక్కాని కావాల్సిన సర్పంచ్ పదవిని నామమాత్రం గా మార్చేసి సర్వాధికారాలను ప్రభుత్వ సిబ్బంది చేతుల్లో పెట్టారు. మంచినీళ్లు, పారిశుద్ధ్యం వంటి కనీస అవసరాల కోసం కొట్టుమి ట్టాడే దుర్భర స్థితిలోకి కోట్లాది పల్లెజనాన్ని జగన్ నెట్టారు. వార్డు సచివాలయ వ్యవస్థను కొలువుతీర్చి రాజ్యాంగ స్ఫూర్తిని జగన్ ప్రభుత్వం నీరుగార్చింది. జవాబుదారీతనం లేని పెత్తందారుల రాజ్యాన్ని జగన్ నెలకొల్పారు. రాజ్యాంగానికి వ్యతిరేకమైన, వినాశకరమైన జగన్ విధానాల కారణంగా పల్లెల్లో పాలన పడకేసింది. పల్లె ప్రగతిని స్వప్నించిన జాతి నిర్మాతల ఆకాంక్షలను అడుసులో తొక్కారు జగన్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం తరపున పంచాయ తీలకు ఇతోధికంగా నిధులు ఇవ్వడం సంగతి దేవుడెరుగు- కేంద్రం నుంచి వచ్చే నిధులను జగన్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని గుటకాయ స్వాహా చేసి పొట్టనపెట్టుకుని పంచాయతీల ప్రాణం తీసిన పాపం జగన్‌రెడ్డిదే.

- నీరుకొండ ప్రసాద్

# బీసీల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

- అసలైన బీసీ ద్రోహి జగన్
- ఐదేళ్ల పాలనలో అంతులేని దమనకాండ
- ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్ వరకు బీసీలకు అండగా టీడీపీ
- కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి, స్వర్గీయ నందమూరి తారకరామారావు కాలం నుంచే బీసీలను తమ వెన్నెముకగా భావించి గౌరవించిందని కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసలు ఐదేళ్ల పాలనలో బీసీలకు చేసిందేమిటని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి, ఎన్నికలు నిర్వహించి బీసీల గొంతు కోసింది జగన్ మోహన్ రెడ్డి కాదా? సుమారు 16,800 మంది బీసీలను రాజ్యాంగబద్ధమైన స్థానిక పదవులను దూరం చేసింది మీరు కాదా? నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, స్థానిక ఎన్నికల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధమైంది. బీసీలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న న్యాయం కళ్లముందు



కనిపిస్తుంటే, జగన్ మోహన్ రెడ్డికి అది కనిపించడం లేదా? బీసీల పొట్ట కొట్టిన మీకు బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా? మీది అన్యాయాల, గొడ్డలి రాజకీయాల పార్టీ. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలను పూర్తిగా విస్మరించడమే కాకుండా, వారిపై రాజకీయంగా, ఆర్థికంగా తీవ్రమైన దాడులు చేసి అణచివేశారు. బీసీలను అడుగడుగునా వేధించిన మీకు బీసీల గురించి మాట్లాడే ఏ నైతిక హక్కూ లేదు. గౌడ సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ వంటి ఎందరో బీసీ బిడ్డలను అన్ని విధాలా వేధించి హతమార్చిన చరిత్ర మీది కాదా? మరోవైపు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ బీసీలకు అండగా నిలిచింది. గీత కార్మికులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయీ బ్రాహ్మణులతో పాటు సకల బీసీ వర్గాలను అన్ని విధాలా ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడుదే. బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి ఆర్థిక పురోగతికి బాటలు వేసింది తెలుగుదేశం పార్టీ. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి పదవుల్లోనే కాకుండా రాజ్యసభ సీట్లు, కీలక నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి రాజకీయంగా వారిని ఎదిగేలా చేసింది మా కూటమి ప్రభుత్వం. కళ్లుండి కూడా నిజాలు చూడలేని స్థితిలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి, ఇకనైనా బీసీలపై మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని నాగేశ్వరరావు యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు.

## బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, బీసీల గొంతు నొక్కిన జగన్ మోహన్ రెడ్డి నేడు బీసీల గురించి మాట్లాడటం సిగ్గుచేటని నాగేశ్వరరావు యాదవ్ మండిపడ్డారు. కర్నూలు, డోన్ నియోజకవర్గాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సాగించిన అరాచకాలను బీసీలు ఎప్పటికీ మర్చిపోలేరని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎక్కడైనా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించారా? కర్నూలు, డోన్ నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థులు గెలిస్తే... పోలీసులను అడ్డం పెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడి, గెలుపు సర్టిఫికెట్లను, నామినేషన్ పత్రాలను చింపేసి బలవంతంగా మీ పార్టీ వాళ్లను గెలిపించుకున్న నీచ చరిత్ర మీది కాదా? నామినేషన్లు వేయకుండా అడ్డుకుని ఏకగ్రీవాలు చేసుకున్న మీరా ప్రజాస్వామ్యం గురించి, బీసీల గురించి మాట్లాడేది? బీసీల పొట్ట కొట్టిన మీకు అసలు వారి గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుంది? వైసీపీ పాలనలో జగన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి పెద్దపీట వేసి, ప్రజాప్రతినిధులుగా గెలిచిన బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా కనీసం గౌరవించకుండా వారి ఇళ్లలో పనిచేసే పాలెగాళ్లుగా, పెద్ద జీతగాళ్లలా చూశారు. జగన్ పాలనలో తమకు జరిగిన అవమానాలను చెప్పుకుని బీసీ ప్రజాప్రతినిధులు రోదించిన రోజులను చూసి బీసీ నాయకులుగా మేమంతా సిగ్గుపడ్డాం. అటువంటి మీరు ఈరోజు ఏ మొహం పెట్టుకుని బీసీ గర్జనలు, సభలు పెడుతున్నారని నాగేశ్వరరావు యాదవ్ మండిపడ్డారు.

## కూటమి ప్రభుత్వంలో బీసీలకు స్వర్ణయుగం

నాడు వైసీపీ ప్రభుత్వం జిల్లాల్లో బీసీ భవనాలను పునాదులకే పరిమితం చేస్తే, నేడు మా కూటమి ప్రభుత్వంలో వాటిని శరవేగంగా పూర్తి చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో, యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో బీసీలకు రక్షణ చట్టం తీసుకురావడంతో పాటు సరికొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. బీసీ విద్యార్థుల డైట్ చార్జీలను భారీగా పెంచాం. అంతేకాకుండా, బీసీల సంక్షేమం కోసం ఏకంగా రూ.1,50,000 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించాం. బీసీ చేతివృత్తుల వారి కోసం 'ఆదరణ-3' పథకాన్ని పునరుద్ధరిస్తున్నాం. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.10,000 కోట్లు కేటాయిస్తే అందులో సింహభాగం లబ్ధి పొందుతున్నది బీసీ కుటుంబాలే. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎన్టీఆర్ ఆశయాలతో, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో బీసీలకు టీడీపీ తిరుగులేని పెట్టని కోటలా నిలిచింది. బీసీల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న పార్టీ తెలుగుదేశం మాత్రమే. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన నాటకాలను, బీసీలపై నకిలీ ప్రేమను కట్టిపెటాలని నాగేశ్వరరావు యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు.

## బీసీల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం, రాజకీయ ఎదుగుదలకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తోందని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర జనాభాలో సుమారు 50.42 శాతం మేర ఉన్న 2.66 కోట్ల మంది బీసీలకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. 1995లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు స్థానిక సంస్థల్లో కల్పించిన 34 శాతం రిజర్వేషన్లను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించిందని, దీనివల్ల సుమారు 16,800 మంది బీసీ ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల్లో తమ రాజకీయ హక్కులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దుతూ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎలాంటి భంగం కలగకుండా రాబోయే ఎన్నికల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కూటమి మంత్రివర్గం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే స్వర్గీయ నందమూరి తారకరామారావు బలహీన వర్గాలకు అండగా నిలిచారని, ఆ ఒరవడిని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు ఎందరో బీసీ నాయకులను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని ఎమ్మెల్యే కొనియాడారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్ర మంత్రిగా సేవలందించగా, నేడు రామ్మోహన్ నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా, కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర మంత్రిగా, చింతకాయల అయ్యన్నపాత్రుడు శాసనసభ స్పీకర్‌గా అత్యున్నత పదవులను అధిరోహించడం బీసీలపై పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని గుర్తు చేశారు. బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేక 'బీసీ రక్షణ చట్టం' తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించిందని, న్యాయపరమైన అంశాలు కొలిక్కిరాగానే త్వరలోనే ఈ చట్టం పూర్తి కార్యరూపం దాల్చుతుందని తెలిపారు. అలాగే గతంలో నిర్వీర్యమైన బీసీ స్టడీ సర్కిళ్లను పునరుద్ధరించడంతో పాటు, 138 ఉపకులాలకు న్యాయం చేస్తూ ప్రత్యేక కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నామని వివరించారు.

## యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**●ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు**




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం ఎన్ఏడీ కొత్త రోడ్డులోని ఉమియా భవన్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు...

**ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు -- ఎంఎస్ఎంఈ పార్కులు:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు 175 నియోజకవర్గాల్లో చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఎంఎస్ఎంఈ పార్కులను సైతం ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**రాష్ట్రానికి భారీ పెట్టుబడులు - విశాఖకు గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు:**

భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్ల ఆధారంగా సాగనుందని, ఒకప్పుడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తెచ్చి ఐటీ విప్లవం సృష్టించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుర్తు చేశారు. ఇప్పుడు అదే దార్శనికతతో విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని ప్రపంచ ప్రసిద్ధ సంస్థ గూగుల్‌తో పాటు ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆకర్షించేందుకు రాయితీలు కల్పిస్తున్నామని చెప్పారు. ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులతో చర్చలు జరిపి పెద్ద ఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని, దీనివల్ల మన యువత స్థానికంగానే ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఏర్పడుతోందని వెల్లడించారు.

**విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే 4,100 మందికి ఉద్యోగాలు:**

గతంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాల ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే 4,100 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని, ఇది 5వ జాబ్ మేళా అని తెలిపారు. ఈ రోజు నిర్వహిస్తున్న క్యాంపస్‌లో లాజిస్టిక్స్, ఫార్మా, ఆటోమొబైల్, ఐటీ రంగాలకు చెందిన 20కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని, వెయ్యి మందికి పైగా అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు.

## ప్రజల భద్రతకు ప్రభుత్వ ప్రాధాన్యత : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా, విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు అతిథిగా సోమవారం విజయనగరం పార్లమెంటరీ ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజు, లోకం నాగమాధవి, రంగారావు తదితరులతో కలిసి విజయనగరం హెడ్ క్వార్టర్‌లో జిల్లా అగ్నిమాపక కార్యాలయం, అగ్నిమాపక కేంద్ర నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత, విపత్తుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగానే అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక మౌలిక వసతులు, మెరుగైన కార్యాలయ సౌకర్యాలు కల్పించడం అభినందనీయం. ప్రత్యేకంగా హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత చొరవతో అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేస్తూ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవి. వారికి మెరుగైన వసతులు అందించడం ద్వారా సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందే అవకాశం ఉంటుంది. ఈ నూతన భవనాలు విజయనగరం జిల్లా ప్రజలకు మరింత మెరుగైన అగ్నిమాపక సేవలు అందించేందుకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖకు, అగ్నిమాపక శాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం : ఎంపీ చింతకాయల విజయ్



విజయనగరం (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని రాజ్యాసభ సభ్యుడు చింతకాయల విజయ్ పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వారిని జైల్లో పెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందికి గురి చేశారు. ఈ విషయంపై విజయనగరం జిల్లా ఎస్పీని రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని వినతి పత్రం ఇచ్చి జిల్లా ఎస్పీకి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతి రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు పాల్గొన్నారు.

## సిరిమాను ఉత్సవం రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తింపు



విజయనగరం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఇలవేల్పు, పైడితల్లి అమ్మవారి జాతర, అమ్మవారి సిరిమాను ఉత్సవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పండగగా ప్రకటించడం ఉత్తరాంధ్ర ప్రాంతం పట్ల ముఖ్యమంత్రికి ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి కె.శిరీష మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మంత్రి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం అందజేసి సిరిమాను సంబరాల ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా ఈవో కె.శిరీష రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలను విజయవంతం చేసేందుకు సహకారం అందించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నమ్మినవారికి కొంగు బంగారమైన అమ్మవారి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కలిగించాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌలభ్యాలు కలగజేయాలని సూచించారు.

## రంగారాయపురంలో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**●ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి గ్రామస్థుల వినతి... సానుకూలన స్పందన**



శృంగవరపుకోట (చైతన్యరథం): మండలంలోని రంగారాయపురం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన భూలోకమాత అమ్మవారి ఆలయ నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్థులు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి వినతిపత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కొరెడ్ల ఈశ్వరరావు సారధ్యంలో సోమవారం ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. గ్రామంలో భూలోకమాత ఆలయ నిర్మాణ నిమిత్తం తమ వంతు వాటాగా (మ్యాచింగ్ గ్రాంట్) రూ.8లక్షలు చెల్లించడానికి గ్రామస్థులు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సీజీఎఫ్ పథకం ద్వారా మంజూరు చేయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తక్షణమే స్పందించి, అక్కడికక్కడే జిల్లా ఎండోమెంట్స్ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల ప్రకారం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలోని పురాతన ఎల్లమాంబ అమ్మవారి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలోని 'శ్రీవాణి ట్రస్ట్' ద్వారా నిధులు మంజూరు చేయించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రెండు ఆలయాల అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందించి, త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

## సిరిమాను ఉత్సవం రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తింపు



ఆనందపురం (చైతన్యరథం): అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం 36 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. మండలంలో 701 దరఖాస్తులు రాగా 349 మంది అర్హులుగా, 268 మంది అనర్హులుగా తేల్చినట్లు చెప్పారు. మరో 84 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, అర్హత మేరకు త్వరలో పట్టాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్. శ్రీనుబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దెందులూరులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి బరితెగింపు

●కొల్లేరు లీజు బకాయిల కోసం నిలదీసిన కొల్లేరు ప్రజలు, గ్రామ పెద్దలపైకి దూసుకెళ్లిన అబ్బయ్య చౌదరి కారు

●బాధితులను కారుతో తొక్కిస్తూ దాడికి తెగబడ్డ అబ్బయ్య అండ్ గ్యాంగ్.. పిడిగుద్దులతో విరుచుకుపడ్డ వైనం



దెందులూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అత్యంత పాశవికంగా బరితెగించారు. గత రెండేళ్లుగా తమ గ్రామాలకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల చేపల చెరువుల లీజు బకాయిలను ఎగ్గొడుతూ తప్పించుకు తిరుగుతున్న అబ్బయ్య చౌదరిని నేటి ఉదయం వేగివాడలో కొల్లేరు లంక గ్రామాల పెద్దలు, ప్రజలు, వారికి అండగా నిలిచిన కూటమి నాయకులు శాంతియుతంగా నిలదీశారు. అయితే సమాధానం చెప్పాల్సిన అబ్బయ్య చౌదరి, ఆయన అనుచరులు రెచ్చిపోయి బాధితులపైకి నేరుగా కారును పోనిచ్చి తొక్కించుకుంటూ ముందుకు వెళ్లడం పెను సంచలనం సృష్టించింది. అంతటితో ఆగకుండా అడ్డుకోబోయిన కొల్లేరు ప్రజలు, కూటమి శ్రేణులపై పిడిగుద్దులు కురిపిస్తూ తీవ్రంగా దాడులకు తెగబడ్డారు. దెందులూరును రణరంగంగా మార్చిన అబ్బయ్య చౌదరి అరాచకంపై కొల్లేరు ప్రజలు, కూటమి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, బరితెగించి ప్రవర్తించిన అబ్బయ్య అండ్ గ్యాంగ్‌కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

**కనీస ఇంగితం లేని వ్యక్తి అబ్బయ్య చౌదరి**

గత ఐదేళ్ల వైసీపీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని దుర్మార్గంగా కొల్లేరు లంక గ్రామాల ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేసిన మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయి. అధికారంలో ఉన్నప్పుడు వేల ఎకరాల చెరువులను లీజుకు తీసుకుని, కొల్లేరు గ్రామాలకు, ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను నేటికీ చెల్లించకుండా ఎగ్గొట్టిన అబ్బయ్య.. గ్రామాల వైపు చూడకుండా విదేశాలకు వెళ్లి దాక్కున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పెదవేగి మండలం వేగివాడలో పర్యటిస్తున్న అబ్బయ్య చౌదరిని కొల్లేరు గ్రామ పెద్దలు, బాధితులు అడ్డుకుని తమ న్యాయమైన బకాయిలు ఎప్పుడు ఇస్తారంటూ ప్రశ్నించారు. అయితే కనీస ఇంగితం లేకుండా అబ్బయ్య చౌదరి తన కారుతో బాధితులపైకి దూసుకెళ్లడం అక్కడున్న వారందరినీ భయాందోళనలకు గురిచేసింది. గతంలో వైసీపీ అధినేత జగన్ పర్యటనల్లో కాన్వాయ్ కింద పడి సామాన్యులు బలైన దుర్ఘటనలను తలపించేలా.. అచ్చం అదే రీతిలో అబ్బయ్య చౌదరి ప్రజలను కారుతో తొక్కిస్తూ దాష్టీకానికి పాల్పడ్డారని స్థానికులు మండిపడుతున్నారు.

**అబ్బయ్యచౌదరిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు**

కారుతో తొక్కించడమే కాకుండా.. వాహనంలో నుంచి దిగిన అబ్బయ్య చౌదరి అనుచరులు, వైసీపీ రౌడీ మూకలు బాధితులపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. వారికి మద్దతుగా నిలిచిన కూటమి నాయకులపై విచక్షణారహితంగా భౌతిక దాడులకు తెగబడ్డారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న అమాయక కొల్లేరు ప్రజలను, గ్రామ పెద్దలను చంపేస్తామన్న రీతిలో కార్లతో ఢీకొట్టడం, దాడులు చేయడం అబ్బయ్య నైజానికి నిదర్శనమని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వ్యక్తిగత ఆర్థిక లబ్ధి కోసం ప్రజల సొమ్ము దోచేసి, ఇప్పుడు నిలదీస్తే గూండాయిజం చేస్తారా అంటూ కొల్లేరు వాసులు నిప్పులు చెరుగుతున్నారు.

తమపై అన్యాయంగా దాడికి దిగి కారుతో తొక్కించుకుంటూ వెళ్లిన అబ్బయ్య చౌదరి అండ్ గ్యాంగ్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని కూటమి నేతలు, గ్రామ పెద్దలు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. దెందులూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్న అబ్బయ్య చౌదరిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఆయనకు తగిన గుణపాఠం చెబుతామని కొల్లేరు ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్న 21 వార్డుల్లో విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, గాజువాక నియోజకవర్గం పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పరం సమన్వయంతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

# విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సోమవారం పార్వతీపురం జిల్లా సాలూరు పట్టణంలో రూ.53 లక్షలతో నిర్మించిన మండల విద్యాశాఖ కార్యాలయాన్ని మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంత్రి లోకేశ్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు, డిప్యూటీ డీఈవో రాజకుమార్, ఎంఈవోలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పండుగ విజయవంతానికి టీడీపీ శ్రేణులు కదలాలి : దేవినేని ఉమా



కందుకూరు (చైతన్యరథం): గ్రామీణాభివృద్ధి, పల్లెల సమగ్ర ప్రగతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో జరగనున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కందుకూరు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కందుకూరు, గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు, వల్లేటివారిపాలెం మండలాలతో పాటు కందుకూరు మున్సిపాలిటీ నాయకులతో మండలాల వారీగా సమావేశమై కార్యక్రమ విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. పల్లె పండుగ 3.0లో భాగంగా రూ.11,085 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారని దేవినేని ఉమా తెలిపారు. ఇందులో 6,500 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,000 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22 వేల గోగులాల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేసి, పల్లెలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దేవినేని ఉమా స్పష్టం చేశారు. పల్లె పండుగ 3.0ను విజయవంతం చేసేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# యువతకు ఉద్యోగాలే లక్ష్యం.. కూటమి ప్రభుత్వంలో ఉపాధికి పెద్దపీట

●నందిగామలో ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా... నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, యువతకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ ఎన్జీవో హోమ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇస్తూ యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 ప్రముఖ కంపెనీలు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు.

**ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా**

ఎంపికైన అభ్యర్థులకు వారి విద్యార్హతలు, ఉద్యోగ బాధ్యతలకు అనుగుణంగా నెలకు రూ.12,000 నుంచి రూ.35,000 వరకు వేతనం లభించే అవకాశం ఉందని తెలిపారు. నందిగామతో పాటు ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగం.. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతను ఉద్యోగ మార్కెట్‌కు అనుసంధానం చేయడం కొనసాగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, APSSDC అధికారులు, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు ఛానల్ భూసేకరణ పరిహారం పూర్తిగా చెల్లింపు

●5 విడతల్లో మొత్తం రూ.70.17 కోట్లు విడుదల... 7 గ్రామాలకు చెందిన 322 మంది రైతులకు పూర్తి పరిహారం చెల్లింపు



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఛానల్ ఎక్స్‌టెన్షన్ భూసేకరణకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులకు చెల్లించాల్సిన మొత్తం రూ.70.17 కోట్ల పరిహారం పూర్తిగా విడుదలైందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. గారపాడు, కొండేపాడు, ఎనమదల, ప్రత్తిపాడు, మల్లాయపాలెం, రావిపాడు, జీజీ పాలెం గ్రామాలకు చెందిన 322 మంది రైతులకు పరిహారం అందేలా చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గుంటూరు ఛానల్ భూసేకరణ పరిహారానికి సంబంధించి మొత్తం రూ.70,17,46,929 విలువైన 19 జఖీమీా బిల్లులు ఐదు విడతల్లో క్లియర్ అయ్యాయని తెలిపారు. మార్చి 5, మే 30, జూలై 27, ఆగస్టు 28, సెప్టెంబర్ 28 తేదీల్లో బిల్లులు క్లియర్ అయినట్లు పేర్కొన్నారు. భూములు ఇచ్చిన 322 మంది రైతులకు రావాల్సిన పరిహారం మొత్తం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. రైతుల సహకారంతో గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని, భూములు ఇచ్చిన ప్రతి రైతుకు రావాల్సిన పరిహారం అందేలా చర్యలు తీసుకున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజల భాగస్వామ్యంతో విజయవాడ ఉత్సవం- 2.0

- విజయవాడ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశానికి చాటడమే లక్ష్యం : మంత్రి సత్య కుమార్‌యాదవ్
- ఉత్సవాల ద్వారా పర్యాటకం, స్థానిక వ్యాపారాలకు ప్రోత్సాహం : మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగర సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు పర్యాటక రంగం, స్థానిక వ్యాపారాలకు కొత్త అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటకశాఖ, సహకారం తో సొసైటీ ఫర్ వైబ్రేశీట్ విజయవాడ వారు నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవం-2.0కు కర్టెన్ రైజర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత ఏడాది ప్రజల భాగస్వామ్యంతో విజయవాడ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో, ఈ ఏడాది మరింత వైభవంగా విజయవాడ ఉత్సవం-2.0 నిర్వహిస్తున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ ఉత్సవం నిర్వహణకు తాను చేసిన ఆలోచనకు ప్రభుత్వం, మంత్రులు, ప్రజలు, వివిధ వర్గాల నుంచి లభిస్తున్న సహకారం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సాంస్కృతిక కార్యక్రమం కాదని, విజయవాడ నగర బ్రాండ్‌ను మరింతగా పెంచడంతో పాటు పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఉపాధి అవకాశాలకు వేదికగా నిలవాలన్నదే ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

**650 స్టాళ్లతో నేషనల్ సరస్ మేళా**

విజయవాడ పున్నమి ఘాట్‌లో తొలిసారిగా నేషనల్ సరస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ చిన్ని తెలిపారు. దేశవ్యాప్తంగా డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల మహిళలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించి మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. మొత్తం 650 స్టాళ్లు ఏర్పాటు చేస్తుండగా, వాటిలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలకు 230 స్టాళ్లు కేటాయిస్తున్నట్లు వివరించారు.

**ఉత్సవాలు ఎకనామిక్ ఇంజన్‌గా మారాలి: మంత్రి కందుల దుర్గేష్**

విజయవాడ ఉత్సవాల నిర్వహణకు ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న కృషిని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తరపున ఉత్సవాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.విజయవాడ ఉత్సవాలు వినోదానికే పరిమితం కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఎకనామిక్ ఇంజన్‌గా పనిచేయాలని ఆకాంక్షించారు. ఉత్సవాల ద్వారా స్థానిక వ్యాపారాలు, ఆటో డ్రైవర్లు, కళాకారులకు ఆదాయ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

**విజయవాడ వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాం : మంత్రి సత్యకుమార్**

విజయవాడకు చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఉత్సవాల ద్వారా నగర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నామని తెలిపారు.విజయవాడ ఉత్సవాల ఆలోచన చేసి, ప్రజల భాగస్వామ్యంతో వాటిని నిర్వహించేందుకు చొరవ తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని అభినందనీయుడని అన్నారు. ఉత్సవాల్లో ప్రజలందరినీ భాగస్వాములను చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు.దసరా సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**మన నగర వైభవాన్ని దేశానికి చాటే ఉత్సవం**

విజయవాడ ఉత్సవం--2.0 విజయవాడ ప్రజలందరి ఉత్సవంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. నగర సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆధ్యాత్మికతతో పాటు స్థానిక వాణిజ్యానికి ప్రోత్సాహం కల్పించేలా కార్యక్రమాలను రూపొందించారు. ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ సహకారం, నిర్వాహకుల సమన్వయం, మీడియా విస్తృత ప్రచారంతో విజయవాడ ఉత్సవం--2.0ను విజయవంతం చేసి, విజయవాడ నగర వైభవాన్ని దేశానికి చాటిచెప్పాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఏ ముఖం పెట్టుకొని పోటీ చేస్తారో బహిరంగ చర్చకు రావాలి : ఎమ్మెల్యే బూర్ల



పెదనందిపాడు (చైతన్యరథం): వైసీపీ నాయకులకు నైతిక విలువలు ఉన్నాయా అని ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ ముఖం పెట్టుకొని పోటీ చేస్తారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. పెదనందిపాడు మండలంలోని గ్రామాల్లో 13 అభివృద్ధి పనులకు స్థానిక లావు వారి చెరువు వద్ద శిలాఫలకం ప్రారంభించి.. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో మౌలిక వసతులు కల్పించటమే ధ్యేయంగా పెట్టుకుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. అంతకుముందు కాకుమానులో నిర్వహించిన పల్లెపండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : వై.వీ.బీ

ఉయ్యూరు (చైతన్యరథం): శివాలయం సెంటర్లో గణేష్ నిమజ్జనం ఊరేగింపును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్... సుందరమ్మపేటలో ఏర్పాటు చేసిన భారీవినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక నవరాత్రులు యువతలోని భక్తి ఐక్యత సేవా భావాన్ని వెలికి తీసే వేదికగా నిలవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా... గణనాథుడి ఆశీస్సులతో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండాలని రాజేంద్రప్రసాద్ అన్నారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలోకి వైసీపీ కుటుంబాలు

- శానంపూడిలో టీడీపీకి బలం.. జీవీ సమక్షంలో 15 కుటుంబాల చేరిక



వినుకొండ (చైతన్యరథం): శావల్యాపురం మండలం శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన 15 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు టీడీపీతో కలిసి ముందుకు వస్తున్నారని తెలిపారు. పార్టీలోకి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్త, కుటుంబానికి తగిన గుర్తింపు, గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని జీవీ సూచించారు. నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలు మాట్లాడుతూ... జీవీ ఆంజనేయులు నాయకత్వంపై నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని గ్రామంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం శ్మశాన వాటికలకు మహర్దశ

- ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- సొంతిల్లు లేని వారు మరణిస్తే అంత్యక్రియలకు సత్రం నిర్మాణం



గుంటూరు తూర్పు (చైతన్యరథం): ముస్లిం శ్మశాన వాటికలను రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేయనున్నామని, త్వరలో శంకుస్థాపన పనులు చేపడతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. సోమవారం స్థానిక ఆనందపేటలోని ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించారు. శ్మశాన వాటికకు వెళ్లే దారిలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా శానిటేషన్, డ్రైన్లు, రోడ్లు నిర్మించనున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో శానిటేషన్ పనులు సక్రమంగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతివారం శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇల్లు లేని వారు మరణించిన ఎడల వారి అంత్యక్రియలగాను శ్మశాన వాటికలో సత్రం నిర్మించబోతున్నామని తెలిపారు. మృతదేహాన్ని ఎక్కడ ఉంచాలో తెలియక ఇబ్బందులు పడే వారికి ఈ సత్రం ఉపయోగపడుతుందని చెప్పారు. కేవలం శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.. అనంతరం స్థానిక 10, 11 12 వార్డుల్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ పై సమగ్రమైన ప్రణాళిక ఉండాలని అధికారులకు సూచించారు రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళతామని ప్రజలకు భరోసా కల్పించారు.

# వైభవంగా విజయవాడ ఉత్సవ్ 2.0



విజయవాడ (చైతన్యరథం) : బి.ఆర్. అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన విజయవాడ ఉత్సవ్ 2.0 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ కే.బుచ్చిరాం ప్రసాద్ పాల్గొన్నారు. గతేడాది కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన స్ఫూర్తితో, ఈ ఏడాది విజయవాడ ఉత్సవ్ 2.0ను మరింత వైభవంగా నిర్వహించి విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి దార్శనికత, మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులతో కలిసి పాల్గొన్నారు.

## "మాదల చైతన్య" అండతో దేవాదిత్యకు ప్రోత్సాహం

- మాదల చైతన్య చేతుల మీదుగా రూ.50 వేల ఆర్థిక సాయం



క్రీడా ప్రతిభను గుర్తించిన మాదల చైతన్య

గుంటూరు (చైతన్యరథం): చిన్న వయసులోనే బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన వెల్లూర్తి దేవాదిత్యకు జనచైతన్య గ్రూపు అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదల చైతన్య ఆర్థికంగా అండగా నిలిచారు. ఎస్.వి.ఎన్. కాలనీలోని వేణు బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన దేవాదిత్య 53వ గుంటూరు జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్--13 బాలుర సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా చంద్రమౌళి నగర్‌లోని తన కార్యాలయంలో మాదల చైతన్య దేవాదిత్యను ప్రత్యేకంగా అభినందించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

దేవాదిత్య సాధించిన విజయాన్ని అభినందించిన మాదల చైతన్య మాట్లాడుతూ.. చిన్న వయసులోనే క్రీడల్లో ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన సమయంలో ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి చేరతారని అన్నారు.

# చాన్నాళ్లకు తిరుపతి రహదారులకు మహర్దశ



తిరుపతి (చైతన్యరథం): పరిసరాల్లో ఎనిమిది రోడ్లకు దాదాపు 35 ఏళ్ల తర్వాత మహర్దశ పట్టనుంది. 18.5 కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్లను రూ.190.89 కోట్లతో తుడా ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. ఇప్పటికే తుడా చైర్మన్ దివాకర రెడ్డి, వీసీ గోవిందరావు ఆదేశాలతో అధికారులు టెండర్లు కూడా పిలిచారు. మరోవైపు ఈ రోడ్లను ఆదివారం కార్యదర్శి శ్రీకాంత్‌బాబు, సీపీవో దేవికుమారి, ఎస్‌ఈ రవీంద్రయ్య, అధికారులతో కలిసి చైర్మన్ పరిశీలించి, పలు సూచనలిచ్చారు. ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చిన సీఎం చంద్రబాబుకు ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల అవసరాన్ని చైర్మన్ తెలియజేయగా, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటిల్లో శెట్టిపల్లె టౌన్‌షిప్ వరిధిలో 150 అడుగుల రోడ్డు, శెట్టిపల్లె టౌన్షి?ప నుంచి జాతీయ రహదారి దామినేడు జంక్షన్ వరకు, కరకంబాడి రోడ్డు నుంచి శెట్టిపల్లె టౌన్షి?ప వరకు బీటీ రోడ్డు నిర్మాణం, కోర్టు కాంప్లెక్సు రోడ్డు జంక్షన్ నుంచి తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పరిధిలోని పూడి వరకు.. ఇలా దాదాపు ఎనిమిది రోడ్లు ఉన్నాయన్నారు. ఈ రోడ్లు పూర్తయితే తిరుపతితోపాటు చంద్రగిరి, శ్రీకాళహస్తి, నగరి నియోజకవర్గాల ప్రజల రాకపోకలు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. అలాగే పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు, వీఐపీలకు ట్రాఫిక్ కష్టాలూ తొలగనున్నాయని చెప్పారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా ఆరు నెలల వ్యవధిలోనే రోడ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. భూసేకరణ అధికారి సుజన, జేపీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.



మదనపల్లి పట్టణానికి హైబ్రిడ్ యూనిటీ మోడల్ అభివృద్ధిలో భాగంగా 27 కోట్ల రూపాయలతో మంజూరైన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బందితో కలసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి పట్టణ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలతో అభివృద్ధిలో పోటీపడేలాగా మదనపల్లి పట్టణాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.



## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి

తంబళ్లపల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లె పర్యటనను విజయవంతం చేసేందుకు బి.కొత్తకోట మండలం కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంతో పాటు, ఘన స్వాగతం పలికేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, నాయకులు కార్యకర్తల సమన్వయం, భారీగా ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు.



చీమకుర్తిలో 2.36 కోట్లతో ఆధునీకరించిన కారుమంచి మేజర్ కాలువ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు

# వికసిత పట్టణంగా పొదిలి

## మాటిచ్చిన మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): రాజకీయం కోసం పొదిలి నగర పంచాయతీని గత పాలకులు అణగదొక్కారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నేతల పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం పొదిలి నగర పంచాయతీలో పొదిలికి హ్యామ్ కింద మంజూరైన రూ.20 కోట్లతో వేసే రోడ్లకు సంబంధించి కాటూరివారిపాలెం, రాజుపాలెం, బాప్టిస్ట్ పాలెం, టైలర్స్ కాలనీ, రామ్‌నగర్, బుచ్చెనపాలెం ఎస్సీ పాలెంలో పలు సీసీ రోడ్లకు ఆయన శుంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పొదిలి ప్రెస్‌క్లబ్‌కు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలి పట్టణం పట్ల గత వైసీపీ నాయకుల పనితీరు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో వైసీపీ నాయకులు రాజకీయం కోసం పొదిలిని తీవ్రంగా అణగదొక్కారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ ప్రజలకు, ఈ పొదిలి ప్రాంతానికి మంచి జరగాలని అనే ఉద్దేశ్యంతో ఫ్లోరిన్ సమస్య లేకుండా శాశ్వతంగా తొలగించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భారీగా నిధులు కేటాయించారన్నారు. ఆయనకు పొదిలి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత పాలకులు పెద్దచెరువుకు నీరు ఇస్తామని చెప్పి రూ.50 కోట్లు కేటాయించామని చెప్పి శంకుస్థాపనలు చేసి టపాసులు కాల్చుకున్నారన్నారు. కానీ కాంట్రాక్టర్లకు, అప్పటి నాయకుల మధ్య ఏం జరిగిందో తమకు తెలయదన్నారు. కానీ ఫైనాన్స్ అలకేషన్ లేకుండా మీకే టెండరు ఇస్తామని చెప్పి పనులు చేయించారన్నారు. పాపం అమాయక ప్రజలందరూ వైస్సార్సీపీ పార్టీ నాయకులు పెద్ద చెరువుకు నీరు తీసుకువస్తారని నమ్మారన్నారు. తీరా వాస్తవాలను పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను వ్యక్తిగతంగా పరిశీలించి రూ.50 కోట్లకు ఫైనాన్స్ అలకేషన్ తీసుకువచ్చి పనులు చేయిస్తున్నామన్నారు. అంతటితో ఆగకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు నిధులు కూడా విడుదల చేయించి ఇప్పించామన్నారు. పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సాగర్ జలాలపై ఆధారపడిన ఈ ప్రాంతంలో సాగర్ అక్రమ కనెక్షన్లు పెట్టుకుని నిజమైన పేద వాడికి నీరు రాకుండా చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి తాగునీరు అందించాలనే ధృడ నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పలు దఫాలు చర్చించి అమృత్ 2 క్రింద 169 కొట్లతో 100 సంవత్సరాలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తున్నామని తెలిపారు. అందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా ముగిసిపోయిందన్నారు. త్వరలనో పనులకు శంకుస్థాపన కూడా చేయించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవ్వరు కష్టాపడుతున్నారో ఎవ్వరు అభివృద్ధికి పట్టంకడుతున్నారో గమనించాలన్నారు. ప్రజలు స్వార్థ రాజకీయ నాయకుల మాటలు నమ్మకుండా ప్రజా ప్రభుత్వాన్ని విశ్వసించి మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించి పొదిలి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కొరారు. పొదిలి ప్రెస్ క్లబ్ సొంత భవనానికి వారం రోజుల్లో స్థల కేటాయింపు చేయిస్తానని, జర్నలిస్టు మిత్రులందరికీ ఇళ్ళ స్థలాలు కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, ఆయా వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గొడ్డలిపార్టీకి అభ్యర్థులు దొరకడం కష్టమే!

## టీడీపీ సీనియర్ నాయకుడు లుక్కా సాయిరాం గౌడ్ విమర్శ

విజయవాడ (చైతన్యరథం): యువతకు ఉద్యోగాలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కూటమి నైజం.. రౌడీయిజం జగన్ నైజమని టీడీపీ మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ వరకు కొనసాగి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించి అధికారం అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాభివృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. శాంతిభద్రతలు అదుపులో ఉండటం వల్లే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ అన్ని న్యాయపరమైన అడ్డంకులను ఛేదించి 16,000 మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశారని లుక్కా కొనియాడారు. రిక్రూట్‌మెంట్ విధానంపై లోకేష్ స్వయంగా అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు వెల్లడించడమే కాకుండా బహిరంగ చర్చకు రావాలని మూడుసార్లు సవాల్ విసిరినా జగన్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకపోయిందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 350 మందికి పైగా క్రీడాకారులు తమ సర్టిఫికెట్లు, టెట్ అర్హత పత్రాలతో విజయవాడలోని శాప్ కార్యాలయానికి వచ్చి రక్షణ కోరితే,



తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో 50-60 కార్లలో వచ్చిన వైసీపీ రౌడీ మూకలు వారిపై రాళ్లు, గాజు సీసాలు, ఇనుప రాడ్లతో పాశవిక దాడికి దిగడం దుర్మార్గమన్నారు. శాప్ కార్యాలయం వద్ద నిరసనల పేరుతో వీరంగం సృష్టించిన వారిలో 60 నుంచి 70 శాతం మంది నేరచరిత్ర కలిగిన రౌడీషీటర్లు, పోక్సో కేసులు, హత్యాయత్నం కేసులు, బ్లేడ్ బ్యాచ్‌లతో సంబంధాలు ఉన్నవారేనని, మాజీ ఎమ్మెల్యేలపై 37 క్రిమినల్ కేసులు ఉన్నాయని, టీడీపీ కేంద్ర కార్యాలయంపై గతంలో దాడి చేసిన వైసీపీ విద్యార్థి విభాగం నేత చైతన్యపై 22 కేసులు, కంచికచర్లకు చెందిన రౌడీషీటర్ సురేష్ బాబుపై మర్డర్ కేసులు, మరికొందరిపై 13-14 కేసులు, తీవ్రమైన పోక్సో కేసులు ఉన్నాయన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పరదాలు, భారీ గేట్ల మధ్య పరిపాలన సాగించాడని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గంజాయి మూకలు, రౌడీలను రోడ్లమీదకి పంపించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు అన్నారు. కల్తీ మద్యం కుంభకోణం, బాబాయ్ గొడ్డలి కేసు, తిరుపతి లడ్డు కల్తీ కేసు ఇవన్నీ మెడకి చుట్టుకుంటున్న తరుణంలో మైండ్ డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా వైసిపి గుండాలను రోడ్డు మీదకు పంపించి గొడవలు, అల్లర్లు సృష్టిస్తున్నాడన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వైసిపి నాయకులకు అభ్యర్థులు కూడా ఉండరని, చిత్తుగా ఓడిపోవడం ఖాయమనే విషయం గ్రహించిన జగన్ రెడ్డి ఇటువంటి చిల్లర రాజకీయాలకు తెర లేపాడన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్సరాలు అధికారం ఇచ్చినా జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా విఫలమయ్యాడని, 150 సీట్ల నుండి 11 సీట్లకు పడేసి చిత్తుగా ఓడించినా ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఫైల్ అయ్యాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వైసిపి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పరాభవం తప్పదని, 40 శాతం ఓటు బ్యాంకు ఉందనుకుంటున్న జగన్ రెడ్డికి వారి పార్టీ చేస్తున్న అరాచకాల వల్ల అది 20 శాతానికి పడిపోయిందనే విషయం గ్రహించి రాజకీయాలు చేయాలని, లేదంటే గొడ్డలి పార్టీకి అభ్యర్థులు కూడా కరువు అవుతారని లుక్కా హెచ్చరించారు.



# అంకితభావంతో చదవాలి

## విద్యార్థులతో ముఖాముఖీలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపు

అనంతపురం (చైతన్యరథం): నగరంలోని కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్)లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, విద్యా సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మహిళా విద్యకు ఈ కళాశాల అందిస్తున్న సేవలు, విద్యార్థినుల ఆదరణ అభినందనీయం అన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్వరలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు తరగతి గదుల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామన్నారు. ప్రతి విద్యార్థిని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, కష్టపడి చదవాలని సూచించారు.

# అన్నా క్యాంటీన్‌లో మంత్రి సవిత అల్పాహారం

పెనుకొండ (చైతన్యరథం): పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను మంత్రి సవిత ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి , వారికి అందుతున్న భోజన వసతులు, ఆహార నాణ్యత, క్యాంటీన్‌లోని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్‌లో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి, అన్న క్యాంటీన్‌లో అందుతున్న ఆహారం ఎలా ఉందో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు .రూ.5కే కడుపునిండా అల్పాహారం అందుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అన్న క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలను మంత్రి సవిత పరిశీలించారు.



# అనంతపురంలో మంత్రి పయ్యావుల "ప్రజాదర్బార్"

అనంతపురం (చైతన్యరథం): నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్" నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులను మంత్రి స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను ఆదేశించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా మంత్రి పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.



సత్యసాయి జిల్లా కూటమి కూటమి ఎన్నికల అబ్జర్వర్ కమిటీ నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమై, ప్రతి నియోజకవర్గం నుండి బయోడేటాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజుతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి తెలుగుదేశంపార్టీతోనే సాధ్యం

## ఎమ్మెల్సీ బీటీ నాయుడు వెల్లడి



కర్నూలు (చైతన్యరథం): బీసీలకు ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు సోమవారం విడుదల చేసిన ప్రతిక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు బాంధవుడు చంద్రన్న అయితే, బీసీల ద్రోహి జగన్ అని విశ్లేషించారు. 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలను రాజకీయంగా అణచివేసిన వ్యక్తి జగన్, 16,800 రాజకీయ పదవులను బీసీలకు దూరం చేసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 300 మంది బీసీలను బలితీసుకున్నాడన్నారు. రూ.70వేల కోట్ల బీసీ కార్పొరేషన్ నిధులను దారిమళ్లించారన్నారు. బీసీల అసలైన వెన్నుపోటు దారుడు జగనే. తోట చంద్రయ్య, అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య హత్యలను బీసీలు మరచిపోరని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ వెన్నెముక బీసీలేనని, బీసీలు జగన్ మాయలో పడరని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధికి రూ.32,534 కోట్లు కేటాయించిందన్నారు. 34 శాతం రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. బీసీ రక్షణ చట్టం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. వడ్డెర సోదరులకు క్వారీలు, రోడ్డు మెటల్ రంగాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని వెల్లడించారు. నాయీ బ్రాహ్మణుల భృతిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచింది. చేనేత కార్మికులకు నేతన్న సేవలో ఒక్కో నేతన్నకు రూ.25 వేల ఆర్థిక సాయం, మగ్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. బీసీ కార్పొరేషన్లను బలోపేతం చేస్తూ బ్యాంకులతో అనుసంధానం చేస్తోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు గుర్తింపు, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి కల్పిస్తూ వస్తోందని, నేడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తూ బీసీల సాధికారతకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.




## సీఎం చంద్రబాబు అనుభవం, మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో

# విద్యాభివృద్ధికి నిరంతర కృషి

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



కళ్యాణదుర్గం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క పాఠశాలను కూడా సందర్శించలేదు. కనీస అవసరాలు గుర్తించలేదు. విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించలేదు. కేవలం అక్రమ సంపాదన, అక్రమార్జనలకే ప్రాధాన్యతనిచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విరుచుకుపడ్డారు. గ్రూప్ వన్ ఉద్యోగి అని నమ్మి ఓట్లేసిన ప్రజలను పట్టించుకోకపోగా, ఎంపీగా ఉండి మంత్రికి భయపడి కనీసం నియోజకవర్గంలో పర్యటించలేదని, చివరికి ఫ్లెక్సీలో ఫోటో కూడా వేయించుకోలేని స్థాయికి చేరుకున్నారని, ఇప్పుడు ఇంచార్జ్ పదవి ఉందని అభివృద్ధి చేస్తున్న తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన మురుగు రోడ్లమీద పారేదని నేడు ఎక్కడికక్కడ డ్రైన్లు, సీసీ రహదారులు వేసి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. మరో రెండేళ్లలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. కళ్యాణదుర్గం పట్టణం కరణం చిక్కప్ప క్రీడామైదానంలో అమిలినేని విద్యాచక్రం పథకం ద్వారా 9వ,10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రేమతో అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ రెడ్డి, ఎస్సార్సీ ఎమ్డీ అమిలినేని యశ్వంత్, ముత్తినేని రాహుల్ ఆదిత్య, దేవినేని అవినాష్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కరణం చిక్కప్ప పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, నార్త్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీడీపీ నాయకుల సమక్షంలో సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుమాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు నేటికి వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, మాకు చేతనైనంత సహాయం చేయడం తెలుసు అని అదే పంథానే నేను కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కొనసాగిస్తున్నానని, దోచుకోవడానికో దాచుకోవడానికో రాలేదని అన్నారు. నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామంటే అందుకు ఎస్సార్సీ సంస్థ తోడుగా ఉండటమే అను అందులో రాజగోపాల్, వెంకటేష్, మహీధర్ రెడ్డి వారితో పాటు యశ్వంత్, నవీన్, ధర్మతేజ, అవినాష్ నిత్యం నా వెనుక ఉండి నాకు సహకారం అందిస్తున్నారని ఇక్కడ చేపట్టే కార్యక్రమాలుకు ఎప్పటికప్పుడు డబ్బు సమకూర్చే ఎస్సార్సీ ఎఫ్ఓ షీమా కూడా ఇందులో మాకు తోడుగా ఉన్నారని అన్నారు..2019 ఎన్నికల్లో ఉషా శ్రీ చరణ్ కోసం డబ్బు ఖర్చు పెట్టిన అదే పార్టీ నాయకులను ఆమె ఇంట్లోనే చిత్రహింసలు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థుల ఇబ్బందులను గమనించి వారికి ప్రేమతో సైకిళ్లు అందిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా బీటీపీ ప్రాజెక్ట్ ఆలస్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాబ్ క్యాలెండర్‌తో పాటు జలవనరుల ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తామో అని చెప్పే ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించారని వివరించారు. అందులో మన బీటీపీ ప్రాజెక్టు 2028 మార్చి నాటికి పూర్తి చేసి నీటిని అందిస్తామని ప్రకటించారని వచ్చే నెల 2న మదనపల్లెలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రుల ఆధ్వర్యంలో హార్టికల్చర్ పథకాలను ప్రారంభిస్తారని అందులో మన ప్రాంతానికి అవసరమైన నిధులు కూడా రాబోతున్నాయనిపేర్కొన్నారు..ఎస్సార్ఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల విన్నపం మేరకు 500 మంది విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లు పంపిణీ చేస్తామని వేదిక మీద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ సభ్యులు ప్రకటించారు.

## తానా క్లీవ్‌ల్యాండ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా

# టీమ్ స్క్వేర్ 5కే రన్











**ఆరోరా, ఓహాయో:** తానా క్లీవ్‌ల్యాండ్ నాయకత్వ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన టీమ్ స్క్వేర్ 5కే రన్/వాక్ కార్యక్రమం ఆరోరాలోని సన్నీ లేక్ పార్క్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. క్లీవ్‌ల్యాండ్ ప్రాంతానికి చెందిన తెలుగు కుటుంబాలు, యువత, చిన్నారులు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తానా క్లీవ్‌ల్యాండ్‌కు చెందిన పంగులూరి రామారావు నాయకత్వంలో కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించింది. ఆరోగ్యం, సేవా భావం, సామాజిక ఐక్యతను ప్రోత్సహించే ఉద్దేశంతో జరిగిన ఈ కార్యక్రమం ఉదయం యోగాతో ప్రారంభమై 5కే రన్/వాక్, చిన్నారుల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలతో కొనసాగింది. పిల్లల కోసం ముఖ చిత్రలేఖనం, ఇతర వినోద కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తానా రీజినల్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ చందనం, తానా ఓహాయో వ్యాలీ టీమ్ స్క్వేర్ చైర్ వేణు తలశిల హాజరై నిర్వాహకులు, వాలంటీర్లను అభినందించారు. కార్యక్రమం విజయవంతంలో క్లీవ్‌ల్యాండ్ నాయకత్వ బృందానికి చెందిన లక్ష్మి యార్లగడ్డ, సుహాసిని అడ్డగడ, దుర్గాప్రసాద్ చెట్టిభక్తుని, నరేష్ బొడ్డు, సతీష్ దంతులూరి, ప్రియాంక యడ్లపల్లి కీలక పాత్ర పోషించారు. మహేష్ అడ్డగడ, రాధ తాళ్లూరి, యువరాజ్ పంగులూరి, తాజుల్ షేక్, రామారావు అప్పన, సరిత చిన్నం, రాజా అబ్బెన్నగారి, అభయ్ గైక్వాడ్, ఆర్.కే.వెలగా, రాజ్ తీగల, సంగీత తీగల, సంతోష్ కేసిరెడ్డి, సతీష్ కడియాల, శ్రీకాంత్‌రెడ్డి, రమణ ఈర్ల, అంజలి పంగులూరి, చెష్విక్ అడ్డగడ, శంకర్ తదితరులు వాలంటీర్లుగా సేవలందించారు. కార్యక్రమానికి మద్దతు అందించిన జాతీయ ప్రాయోజక సంస్థ ఎక్స్‌పాట్ మనీ, అలాగే ఆస్పెన్ డెంటల్, రాజ్‌ఎగ్జిమ్ గ్లోబల్ సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

**- ప్రత్యేక అభినందనలు**

యార్లగడ్డ కుటుంబం, వెలగా కుటుంబం, పంగులూరి కుటుంబం, మెదరమెట్ల కుటుంబం ప్రాయోజకులుగా అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. భాగస్వామ్య సంస్థలుగా నీయోటా, సప్తస్వర అకాడమీ, శ్రీ మయూరి డాన్స్ అకాడమీ, నర్తనం డాన్స్ అకాడమీ, సాన్స్ డాన్స్ వైబ్స్, మిరాకిల్ మైండ్ సహకరించాయి. 5కే రన్/వాక్‌లో చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొన్నారు. సన్నీ లేక్ పార్క్ అంతటా స్నేహభావం, సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపించింది. టీమ్ స్క్వేర్ సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం, సమాజ సేవపై అవగాహన పెంచడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన స్పాన్సర్లు, కుటుంబ ప్రాయోజకులు, భాగస్వామ్య సంస్థలు, వాలంటీర్లు, నాయకత్వ బృంద సభ్యులు, పాల్గొన్న కుటుంబాలు, కమ్యూనిటీ సభ్యులకు పంగులూరి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల కోసమే కాళోజీ జీవితం

◆ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక నివాళి




**అమెరికా:** డాలస్ తానా సంస్థ సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలకు పైగా 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతి నెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తోంది. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆదివారం 96వ అంతర్జాల సమావేశం నిర్వహించింది. సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. తెలంగాణ ఎమ్మెల్సీ, రచయిత, ప్రజాకవి, డాక్టర్ గోరటి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. "తెలుగు భాషను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉత్తర్వులు, కార్యకలాపాలు తెలుగులో ఉండేటట్లు చూడాలి. ప్రాథమిక స్థాయిలో మాతృభాషను నిర్బంధంగా ప్రవేశపెట్టాలి" అని సూచించారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ "ప్రజాకవిగా పేరు గాంచిన కాళోజీ తన జీవితమంతా సామాన్యుల కోసం బతికారు. ఆయన భాషాభిమాని..ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో తెలుగు భాషను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి మొకట నారాయణ, బాల సాహితీవేత్త సిరి మాట్లాడుతూ ప్రజలంతా కలిసికట్టుగా భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ తెలుగు విభాగ సహ ఆచార్యురాలు ఎం.దేవేంద్ర.. కాళోజీ కలం నుంచి వెలువడ్డ కథలను సంక్షిప్తంగా పరిచయం చేశారు. అనంతరం కాలిఫోర్నియాలో నివసిస్తున్న రచయిత వెంకట్ నాగం రచించిన 'కలగూరగంప, "రచ్చబండ చర్చలు' అనే రెండు గ్రంథాలను ప్రసాద్ తోటకూర ఆవిష్కరించారు. వీటిని వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ప్రచురించగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముందు మాటలు రాశారు. ఈ కార్యక్రమంలో రచయిత వెంకట్, ఆయన భార్య వాణి, మిత్రులు సురేంద్ర దార, వేణు నక్షత్రం, తాటిపాముల మృత్యుంజయుడు, శ్రీకాంత్ గోడే పాల్గొన్నారు.

## గాన గంధర్వుడికి "గాన సుమాంజలి"

**ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ, యూఎస్ఏ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్త సంగీత నివాళి**

**ఆరు ఖండాల నుంచి పాల్గొన్న సంగీతాభిమానులు**



**అమెరికా:** గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరో వర్ధంతి సంద ర్భంగా ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ (యూఎస్ఏ) జూమ్ ద్వారా "గాన సుమాంజలి" కార్యక్రమాన్ని నిర్వహించింది. అమెరికా, భారతదేశం, మధ్య ప్రాచ్యం, ఐరోపా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా నుంచి సంగీతాభిమానులు, గాయకులు, కుటుంబాలు పాల్గొన్నారు. 40 మందికి పైగా గాయకులు, సంగీతాభిమానులు బాలు పాటలు పాడి ఆయనతో అనుబంధాన్ని పంచుకుని నివాళులర్పించారు. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గుడూరు న్యూయార్క్ నుంచి బాలు చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ, గ్లోబల్ తెలుగు అకాడమీ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. బాలు అనారోగ్యంతో ఉన్న రోజుల్లో ప్రారంభమైన ప్రపంచవ్యాప్త ప్రార్థనలు, ఆయన మరణానంతరం జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమాల కొనసాగింపుగా ఈ నివాళి నిలిచింది. ఆయన వారసత్వం రాబోయే తరాలకు స్ఫూర్తినివ్వాలని కోరుకుంటూ ఒక్కటైన ప్రపంచవ్యాప్త అభిమానులకు ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుడూరు కృతజ్ఞతలు తెలిపారు.

**కొన్ని స్వరాలు కనుమరుగవ్వవు..**

అకాడమీ చైర్మన్ హరి ఎప్పనపల్లి ప్రపంచవ్యాప్తంగా పాల్గొన్న ప్రేక్షకులకు స్వాగతం పలికారు. కొన్ని స్వరాలు కనుమరుగవు. అవి మన జీవితంలో భాగమవుతాయని బాలు ప్రస్థానాన్ని గుర్తు చేశారు. ఆ వారసత్వం గతానికే పరిమితం కాదని, సంగీత భవిష్యత్తును కూడా తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. బాలు గారిని కన్నీళ్లతోనే కాకుండా ఆయన కాలంలో జీవించిన ఆనందం, ఆయన అందించిన సంగీతంతోనూ స్మరించుకోవాలని కోరారు. 'స్వరం నిశ్శబ్దమైనా అందులోని భావం కనుమరు గు కాదు. జీవితం ముగిసినా మహా కళాకారుడి కళ చిరంజీవిగా నిలుస్తుంది. బాలు అందుకు నిదర్శనమని కొనియాడారు. ముఖ్యఅతిథి పద్మశ్రీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెరపై పాత్రలకు బాలు గాత్రం ప్రాణం పోసిన సందర్భాలు, వారిద్దరి దశాబ్దాల స్నేహం, కళా ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. సినీనటుడు, గాయకుడు సందీప్ బక్షు కూడా ఆయన జ్ఞాపకాలను పంచుకున్నారు. లిటిల్ మ్యుజీషియన్స్ అకాడమీకి చెందిన కె.రామాచారి, నేపథ్య గాయకుడు పార్థు నేమాని, వేగేశ్న ఫౌండేషన్‌కు చెందిన వంశీ రామరాజు, గేయ రచయిత రసరాజు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ప్రత్యేక అతిథులు వినోద్, ధీరజ్ బర్లాతో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల గాయకులు బాలు పాటలను ఆలపించి సంగీత నివాళి అర్పించారు. న్యూఢిల్లీకి చెందిన సంగీతాభిమాని జి.మధుసూదన్‌రావు, న్యూయార్క్‌కు చెందిన ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి బుర్రా వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, స్వచ్ఛంద కార్యకర్తలకు ఎస్పీబీ మ్యూజిక్ అకాడమీ కృతజ్ఞతలు తెలిపింది.



# మహారాష్ట్రలో అమ్మకానికో కుగ్రామం

## ఊరి ప్రజల వినూత్న నిరసనకు హడలెత్తి దిగొచ్చిన పాలకులు




మహారాష్ట్రలోని సొలాపూర్ జిల్లాలో ఓ గ్రామం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆ గ్రామాన్ని అమ్మేస్తున్నట్టు గ్రామస్థులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. 25 ఏళ్లుగా సాగునీటి కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసేందుకు ఈ వినూత్న పద్ధతిని ఎంచుకున్నారు. సొలాపూర్ జిల్లాలోని మాఢా తాలూకాలో ఉన్న తుల్షి గ్రామానికి చెందిన ప్రజలు వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు. సాగునీటి సమస్యతో ఇక్కడి రైతులు చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి కేవలం 9 కిలోమీటర్ల దూరంలోనే సీనా, మాఢా ఎత్తిపోతల సాగునీటి పథకం ఉంది.

అయినప్పటికీ దాని ప్రయోజనం తమ గ్రామానికి అందడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఆ ప్రాజెక్టు 2000లో ప్రారంభమైనప్పటికీ తుల్షి మాత్రం సాగునీటి కోసం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడుతోంది. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చామని, ఆందోళనలు చేశామని గ్రామస్థులు చెబుతున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాన్ని ఎవరైనా కొనాలనుకుంటే ముందుకు రావొచ్చని ఆ గ్రామ సర్పంచ్ ప్రకటించారు. ఈ ఏడాది తుల్షి పరిస్థితి మరింత దారుణంగా మారింది. గత 45 రోజులుగా వర్షపాతం లేకపోవడంతో నీటి వనరులు ఎండిపోయాయి. నీటి సమస్య పరిష్కారం కోసం గ్రామస్థులు వినాయక చవితి సందర్భంగా నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే తీవ్ర చర్యలకు పాల్పడతామని అధికారులను హెచ్చరించారు. ఎన్నికలను బహిష్కరిస్తామని కూడా ప్రకటించారు. దీంతో మహారాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణ పాటిల్ గ్రామస్థులతో మాట్లాడి ఆందోళనను విరమింప చేశారు.



# మైనర్లకు సోషల్ మీడియా ఖాతాలు!

## అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

18 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా ఖాతాలను స్వతంత్రంగా తెరవడం, ఉపయోగించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మైనర్లకు చట్టపరంగా ఒప్పందాలు చేసుకునే సామర్థ్యం లేనప్పుడు, సోషల్ మీడియా ఖాతా తెరిచే సమయంలో ప్లాట్‌ఫామ్ నిబంధనలను అంగీకరించడం ఎలా సాధ్యమవుతుందనే అంశాన్ని కోర్టు ప్రస్తావించింది. ఈ విషయంలో 18 ఏళ్ల వయోపరిమితిని అమలు చేసేలా చట్టబద్ధమైన నిబంధనలు రూపొందించవచ్చా అనే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ మాట్లాడుతూ.. సోషల్ మీడియా ఖాతా తెరవాలంటే సంబంధిత ప్లాట్‌ఫామ్ నిబంధనలు, షరతులను అంగీకరించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. భారత ఒప్పందాల చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం మైనర్లకు ఒప్పందం చేసుకునే సామర్థ్యం ఉండదని కోర్టు పేర్కొంది. మైనర్‌తో చేసుకున్న ఒప్పందం ప్రారంభం నుంచే చెల్లుబాటు కాదనే న్యాయపరమైన అంశాన్ని కూడా విచారణలో ప్రస్తావించింది. మైనర్లు స్వతంత్రంగా సోషల్ మీడియా ఖాతాలను తెరవకుండా నిరోధించేందుకు చట్టబద్ధమైన నిబంధనలు తీసుకురావచ్చా అనే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది. 18 ఏళ్లలోపు పిల్లలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించడంపై పూర్తిగా నిషేధం విధించాలా లేదా నిర్దిష్ట వయసు వరకు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అనుమతి, పర్యవేక్షణ ఉండేలా నిబంధనలు తీసుకురావాలా అనే అంశం కూడా చర్చకు వచ్చింది.

# ఉజ్జయిని ఉద్రిక్తం



మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రోడ్డు విస్తరణ ప్రాజెక్టు కోసం షాహి మసీదులో కొంత భాగాన్ని కూల్చివేయాలని ఉజ్జయిని మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. కార్పొరేషన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఒక వర్గానికి చెందిన వ్యక్తులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు మసీదు ప్రాంతంలో బందోబస్తు నిర్వహించారు. ఆందోళనకారుల్లో కొంతమంది పోలీసులపై రాళ్లు విసిరారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శాంతియుతంగా ప్రదర్శన నిర్వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేసినా ప్రదర్శనకారులు వినలేదు. పరిస్థితి చేజారిపోయే ప్రమాదం కనిపించడంతో పోలీసులతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కూడా రంగంలోకి దిగాయి. రాళ్లు విసురుతున్న ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. కొన్ని గంటల తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. రోడ్డు విస్తరణ పనుల కోసం షాహి మసీదులోని కొంత భాగంతో పాటు ఇతర 272 నిర్మాణాలను కూడా కూల్చివేయనున్నారు.

ఖజుర్ వలీ మసీదు నుంచి గణేశ్ చౌక్ వరకు 730 మీటర్ల పొడవునా రోడ్డు వేయనున్నారు. వచ్చే సింహస్థ కుంభమేళా కోసం రూ.9.8 కోట్ల ఖర్చుతో ఈ రోడ్డు వేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం షాహి మసీదులో కొంత భాగాన్ని కూల్చివేయాలన్న ఉజ్జయిని మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు దాఖలు చేసిన పిటిషన్‌ను మధ్యప్రదేశ్ హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది.

# ఆందోళన రేపుతున్న ముందస్తు చలి

ఉత్తర భారతదేశ రాష్ట్రాలలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రాంతాల్లో మంచు కురవడం అప్పుడే మొదలైంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని కిన్నౌర్‌లో ఈ సీజన్‌లో తొలిసారిగా మంచు కురిసింది. రోహ్‌తాంగ్ పాస్ పరిసరాల్లో కూడా స్వల్పంగా మంచు పడింది. చలి తీవ్రత పెరిగింది. దీంతో ఈ ఏడాది శీతాకాలం ముందుగానే వచ్చిందా? అనే చర్చ మొదలైంది. గత కొన్ని రోజులుగా ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గాయి. ఢిల్లీలో కూడా సెప్టెంబర్ 27న కనిష్ఠ ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. 2001 తర్వాత సెప్టెంబర్ నెలలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే కావడం విశేషం. సాధారణం కంటే సుమారు మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రత నమోదైంది. ప్రస్తుతం కొనసాగుతున్న వాతావరణ పరిస్థితిని అస్థిరమైన వాతావరణ నమూనాగా చూడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హిమాలయాల్లో రుతుపవన కాలంలోనూ, శీతాకాలంలోనూ మంచు కురవడం సహజమేనని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డీపీ దోభాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర భారతంలో కనిపిస్తున్న చల్లటి వాతావరణం ప్రధానంగా వర్షాలు, మంచు, మేఘావృత పరిస్థితులు, మారుతున్న వాతావరణ నమూనాలతో ముడిపడి ఉందన్నారు. ఇక, హిమాలయాల్లో 4,000 మీటర్ల ఎత్తున ఉన్న ప్రాంతాల్లో గతంలో మంచు కురిసే చోట ఇప్పుడు వర్షం పడుతోందని ఆయన చెప్పారు. గత పదేళ్లలో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవి ఎక్కువ కాలం కొనసాగుతోందని, అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా మంచు, నేలపై ఎక్కువకాలం నిలిచే పరిస్థితిని ప్రభావితం చేస్తున్నాయని ఆయన తెలిపారు. హిమాలయ ప్రాంతాల్లో మారుతున్న వర్షపాతం, మంచు కురిసే సమయం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దీర్ఘకాలిక వాతావరణ మార్పులపై ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.



# పీఎం కిసాన్ కోసం ఎదురు చూపులు

## సిద్ధమవుతున్న మార్గదర్శకాలు, ప్రతిపాదనలు




దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 24వ విడత కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. 23వ విడతను 2026 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. అప్పుడు 9.44 కోట్లకు పైగా అర్హులైన అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.18,880 కోట్లు జమయ్యాయి. నిబంధనల ప్రకారం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పీఎం కిసాన్ నిధులు విడుదలవుతాయి. దీంతో 24వ విడత అక్టోబర్‌లో వచ్చే అవకాశం ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల తేదీని అధికారికంగా ప్రకటించలేదు. ఇదిలా ఉండగా, ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్, ల్యాండ్ సీడింగ్ పూర్తి కాకపోతే తదుపరి విడత నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీంతో చాలా మంది అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఈ మేరకు రైతులు ముందుగానే తమ వివరాలను పరిశీలించుకోవడం మంచిది. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్‌లో రైతులు పూర్తి చేసుకోవచ్చు. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ఉంటే ఓటీపీ ద్వారా ఉచితంగా ఈకేవైసీ చేయవచ్చు. మొబైల్ నంబర్ ఆధార్‌తో లింక్ కాకపోతే సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి బయోమెట్రిక్ ధ్రువీకరణ ద్వారా ఈకేవైసీని పూర్తి చేసుకోవచ్చు.

### బ్యాంక్ ఖాతాకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

పీఎం కిసాన్ నిధులు డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి. ఇందుకోసం కేవలం బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ చేయడం మాత్రమే సరిపోదు. ఖాతాకు ఎన్పీసీఐ సర్వర్‌లో ఆధార్ సీడింగ్ పూర్తై ఉండాలి. రైతులు తమ బ్యాంకు శాఖకు వెళ్లి డీబీటీ కోసం తమ ఖాతాకు ఆధార్ సీడింగ్ అయిందో లేదో తెలుసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తికాని పక్షంలో ఆధార్ సీడింగ్ చేయించుకోవాలి. పీఎం కిసాన్ పథకం ప్రయోజనం పొందాలంటే రైతు పేరుపై సాగుకు అనువైన భూమికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ రికార్డులు ఉండాలి. అలాంటి పత్రాలు ఉన్న అన్నదాతలు ల్యాండ్ సీడింగ్ స్టేటస్ తెలుసుకోవడానికి పీఎం కిసాన్ పోర్టల్‌లోని కేవైఎస్ విభాగానికి వెళ్లాలి. జమాబందీ, ఆధార్ ప్రతులతో సంబంధిత అధికారులను సంప్రదించి భూమి వివరాలను పోర్టల్‌లో అప్‌డేట్ చేయించుకోవాలి.

# నిఘా డ్రోన్ మా అధీనంలోనే ఉంది: అమెరికా



వాషింగ్టన్ డీసీ: హర్మూజ్ జలసంధి ప్రాంతంలో అమెరికాకు చెందిన అధునాతన అండర్‌వాటర్ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ చేసిన ప్రకటనను యునైటెడ్ స్టేట్స్ మిలిటరీ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ వాదనలు పూర్తిగా నిరాధారమైనవి, నిరాశతో చేసిన ప్రకటనలని కొట్టిపారేసింది. కాగా, ఇరాన్ ప్రభుత్వ టీవీ (ఐఆర్ఐబీ) నివేదికల ప్రకారం ఐఆర్‌జీసీ నావికాదళం స్ట్రెయిట్ ఆఫ్ హర్మూజ్ జలాల్లో గూఢచర్యం నిర్వహిస్తోన్న అమెరికన్ అన్ మ్యాన్డ్ అటానమస్ వెహికల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఇది అమెరికా మిలిటరీకి చెందిన వీని 18 వీశీం 2 ఖఱఅస్త్రటఅంష్ట (గతంలో =జువీఖూ 600గా గుర్తించారు) రకానికి చెందిన అధునాతన అండర్‌వాటర్ నిఘా డ్రోన్ అని ఇరాన్ తెలిపింది. సైనిక నిఘా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యాలను ఉపయోగించి, సమన్వయంతో కూడిన సంక్లిష్ట ఆపరేషన్ ద్వారా ఈ సబ్‌మెర్సిబుల్‌ను చేజిక్కించుకున్నట్లు ఐఆర్‌జీసీ పేర్కొంది. డ్రోన్‌లోని సమాచారాన్ని, డేటాను విశ్లేషించ డానికి దానిని ప్రత్యేక సాంకేతిక నిపుణుల బృందానికి అప్పగించినట్లు తెలిపింది. ఇరాన్ ప్రకటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ స్పందిస్తూ ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో విధుల్లో ఉన్న తమ మానవ రహిత డ్రోన్ వ్యవస్థలన్నీ భద్రంగా ఉన్నాయని, ప్రతీ డ్రోన్ తమ వద్ద రికార్డయి ఉందని తెలిపారు. ఇరాన్ ఆర్మీ చేసిన ఈ ప్రకటనలు స్పష్టమైన నిరాశ నుంచి వచ్చినవని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఐఆర్‌జీసీ నావికాదళం మరింత ఘాటు గా స్పందిస్తూ, స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ గుండా వెళ్లే అనధికారిక, ప్రమాదకర నౌకల రాకపోకలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అంతేకాకుండా ఈ కీలకమైన సముద్ర మార్గాన్ని మూసివేసినట్లు పునరుద్ఘాటించింది.

# అమెరికా డ్రోన్‌ను సీజ్ చేశాం: ఐఆర్జీసీ

ఇరాన్: హర్మూజ్ జలసంధిలో అమెరికాకు చెందిన మరో అండర్‌వాటర్ డ్రోన్‌ను సీజ్ చేశామని ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ) పునరుద్ఘాటించింది. దానిని ఎంకే మాడ్ 2 కింగ్‌ఫిష్‌గా గుర్తించామని ఐఆర్జీసీ ప్రతినిధి, సెకండ్ బ్రిగేడియర్ జనరల్ హుస్సేన్ మెహెబి ఎక్స్‌లో తెలిపారు. ఇప్పుడు హోర్ముజ్ జలసంధి ఓపెన్‌గా మాత్రమే లేదని, అమెరికా జలాంతర్గాములను లక్ష్యంగా చేసుకున్న తమ నేవీకి వేటాడే క్షేత్రం గానూ ఉందని ఆయన చెప్పారు. తమ నేవీ క్యాప్చర్ చేసిన ఆ అండర్‌వాటర్ డ్రోన్‌ను అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేశారని అన్నారు. సోనార్, ప్రెసిషన్ నేవిగేషన్ సిస్టమ్ ఆ డ్రోన్‌లో ఉందని, దాని విలువ కొన్ని మిలియన్ డాలర్లని తెలిపారు. కాగా.. అంతకుముందు హర్మూజ్‌లో అమెరికా మిలిటరీకి చెందిన రెమస్ 600ను సీజ్ చేశామని ఐఆర్జీసీ ప్రకటించింది. అయితే అది రెమస్ 600 కాదని, ఎంకే మాడ్ 2 కింగ్‌ఫిష్ అని వెల్లడించింది.

**అమెరికన్ టెర్రరిస్ట్ ఆర్మీ జలాంతర్గామిని లక్ష్యంగా చేసుకున్నాం**

అమెరికన్ టెర్రరిస్ట్ ఆర్మీకి చెందిన జలాంతర్గాములను హోర్ముజ్ జలసంధిలో లక్ష్యంగా చేసుకున్నామని ఐఆర్జీసీ ప్రకటిం చింది. ఇరానియన్



మిలిటరీ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ పర్యవేక్షణతో ఎంతో సమన్వయంతో కూడిన క్లిష్టమైన ఆపరేషన్ ద్వారా అమెరికా అండర్‌వాటర్ డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నామని ఐఆర్జీసీ తెలిపింది. దానిని నిపుణులైన మిలిటరీ టెక్నీషియన్లకు అప్పగించామని, వారు ఆ డ్రోన్‌ను పరీక్షించి అందులో ఉన్న డేటాను రికవరీ చేస్తారని ఐఆర్జీసీ వెల్లడించింది. కాగా.. ఐఆర్జీసీ చేసిన వ్యాఖ్యలను అమెరికా మిలిటరీ కొట్టివేసింది. తమ అండర్ వాటర్ డ్రోన్‌ను పట్టుకున్నట్లు ఐఆర్జీసీ ప్రకటించిందని, అయితే అందులో ఎలాంటి నిజం లేదని యూఎస్ మిలిటరీ పేర్కొంది.


# హెచ్-1బీ మోసాలపై అమెరికా ఉక్కుపాదం

**365 రోజుల్లో అంతా మారిపోవచ్చంటున్న ట్రంప్ సర్కార్ - విదేశీ కార్మికుల వీసాల్లో మోసాలపై దర్యాప్తు ముమ్మరం**





వాషింగ్టన్: అమెరికా హెచ్-1బీ వీసా విధానంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. విదేశీ కార్మికుల నియామకాల పేరుతో జరుగుతున్న మోసాలపై ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది. ఈ క్రమంలోనే రాబోయే ఏడాది కాలంలో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ స్వరూపమే పూర్తిగా మారిపోనుందని అమెరికా కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంటోనీ డీఎస్పో సిటో సంకేతాలిచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ హెచ్-1బీ వ్యవస్థలో జరుగుతున్న వ్యవహారం కేవలం కాగితాల పరిశీలనతో ముగిసేది కాదని, వాస్తవంగా జరుగుతున్న అక్రమాలపై క్రిమినల్ స్థాయి దర్యాప్తు సాగుతోందని వెల్లడించారు. అయితే, ఈ ప్రోగ్రామ్‌ను పూర్తిగా రద్దు చేయబోమని, కానీ అక్రమాలకు పాల్పడే సంస్థలపై కఠిన చర్యలు, అరెస్టులు, విధానపరమైన నిబంధలను తీవ్రతరం అవుతాయని స్పష్టం చేశారు.

# నేపాల్‌లో మళ్లీ వరదలు



**మూడురోజుల్లో 24 మంది మృతి**



నేపాల్: నేపాల్‌ను మళ్లీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తింది. భారీ వర్షాల కారణంగా మూడు రోజుల్లో 24 మంది ప్రాణాలు కోల్పోగా.. 15 మందికి పైగా గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ఆటవీ ప్రాంతాలలోని అనేక నివాసాలు నేలమట్టమయ్యాయి. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక వీడియోలో ఇళ్లకు సమీపంలో ఉన్న కొండచరి యలలోని సగభాగం క్షణాల్లో కూలిపోయిన దృశ్యాలు కనిపి స్తున్నాయి. అనేక గ్రామాలను వరదలు ముంచెత్తుతుండడంతో వందలాది మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**పొంగి ప్రవహిస్తున్న నదులు..**

వర్షాల వల్ల నేపాల్ లోని కాళి, గండకి, నారాయణి, టినౌ నదులు పొంగి ప్రవహిస్తున్నట్లు నేపాల్ జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ సంస్థ వెల్లడించింది. సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు. ప్రభావిత ప్రాంతాలలో వందలాది ఇళ్లు దెబ్బతిన్నా యని.. సుమారు 1,500 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని అధికారులు పేర్కొన్నారు. వంతెనలు కొట్టుకుపోవడంతో పలు ప్రాంతాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కాళీ గండకీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండడంతో స్యాంగాలోని బెల్హారీలో ఉన్న 144-మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు చెందిన మీర్మీ డ్యామ్ మూడు గేట్లను పూర్తిగా ఎత్తేశారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపేశారు. గత నెలలో వచ్చిన ఆకస్మిక వరదలతో ఇప్పటివరకూ దాదాపు 1,453 మంది ప్రాణాలు కోల్పోగా.. వేల మందికి పైగా గల్లంతయ్యారు.

# తుది పోరుకు సిద్ధం

**- ఇరాన్ విదేశాంగ మంత్రి**



ఇరాన్: అమెరికాతో తుది పోరుకు తాము సిద్ధమేనని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. అయితే, చర్చల ద్వారా పరిష్కారం లభించాలని ఆశిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాకు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. మిడ్ టర్మ్ ఎన్నికల తరువాత దాడులు మొదలయ్యే ఛాన్స్ ఉందని అధ్యక్షుడు ట్రంప్ తన సన్నిహితుల వద్ద ప్రస్తావించిన విషయాన్ని ఓ అమెరికా పత్రిక ప్రచురించింది. ఈ వార్తలపై స్పందిస్తూ తాము తుదిపోరుకు సిద్ధమేనని అరాగ్చీ తేల్చి చెప్పారు. ‘మళ్లీ యుద్ధం చేయడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాము. ఎలాంటి దాడులనైనా తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాము. అది తుది పోరు అయినా మేము వెనకడుగు వేయము. కాబట్టి తదుపరి ఏం చేయాలనేది తేల్చుకోవాల్సింది అమెరికా అధ్యక్షుడే’ అని ఆయన స్పష్టం చేశారు. హర్మూజ్ తెరిచేందుకు పలు షరతు లతో కూడిన ప్రతిపాదనలను ఇటీవల ఇరాన్ అమెరికా ముందుంచింది. ఖతారీ మధ్యవర్తుల ద్వారా ఈ ప్రతిపాదనలు పంపించింది. వీటిపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ వాటిని తిరస్కరించానని తెలిపారు. ఓటమి అంచున ఉన్న వారు డీల్ కోసం తహతహలాడుతున్నారని వ్యాఖ్యానించారు. అయితే డీల్‌ను తిరస్కరించిన విషయాన్ని అమెరికా తమకు మధ్యవర్తుల ద్వారా ఇంకా తెలియజేయలేదని తాజాగా మంత్రి అరాగ్చీ అన్నారు. తమ షరతుల్లో కొత్తవేమీ లేవని, గతంలో వీటిని అమెరికా అంగీకరించిందని గుర్తు చేశారు. ‘విదేశాల్లో అక్రమం గా సీజ్ చేసిన మా డబ్బు, ఆస్తులు మాకు కావాలి. ముడి చమురును స్వేచ్ఛగా విక్రయించుకునే అవకాశం మాకు ఉండా లి. ఇవేమీ కొత్త షరతులు కావు’ అని అన్నారు. గతంలో అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందంలో ఈ అంశాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ యుద్ధం అతి త్వరలో ముగు స్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం తెలిపారు. ఆ తరువాత ముడి చమురు ధరలు కూడా దిగొస్తా యని అన్నారు. ఆర్థికంగా ఒత్తిడి పెంచడంతో పాటు మిలిటరీ చర్యలతో ఇరాన్‌పై విజయం సాధిస్తున్నామని చెప్పారు.

# నేపాల్‌లో బేస్ క్యాంప్‌పై కూలిన అవలాంచ్

**ఇద్దరి మృతి: 10 మంది ఆచూకీ గల్లంతు**



నేపాల్: నేపాల్‌లోని హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, మంచు కారణంగా బేస్‌క్యాంప్ మీద అవలాంచ్ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా.. 10 మంది పర్యాటకుల ఆచూకీ గల్లం తైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేపాల్‌లోని మనంగ్ జిల్లా నార్ పూ సమీపంలో 7126 మీటర్ల ఎత్తున గల హిమ్‌లుంగ్ శిఖరం వద్ద గల బేస్ క్యాంప్ మీద అవలాంచ్ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పర్యాటకులు మరణించ గా.. 10 మంది ఆచూకీ గల్లతైంది. ప్రమాదం జరిగే సమయా నికి క్యాంప్‌లో 9 మంది పర్యాటకులతో పాటు, 13 మంది సిబ్బంది ఉన్నట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే హెలికాప్టర్ సాయంతో రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని టూరిజం డిపార్ట్‌మెంట్ జనరల్ డైరెక్టర్ రామ్ కృష్ణ లామిచానే వెల్లడించారు. కాగా.. గల్లంతైన వారందరూ నేపాల్ వాసులుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

# అథ్లెట్ల జోరు..పతక హోరు!



- **ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఐదు..స్క్వాష్‌లో రెండు పతకాలు**
- **త్రుటిలో పసిడి చేజార్చుకొన్న సర్వేశ్, అన్సీ**
- **అభయ్, అనాహత్‌కు రజతాలు**

అథ్లెటిక్స్‌లో భారత్ జోరు కొనసాగించినా.. స్వర్ణం మాత్రం అందినట్టే అంది.. చేజారింది. హై జంప్‌లో సర్వేశ్, లాంగ్ జంప్‌లో అన్సీ సోజన్ త్రుటిలో పసిడి పతకాలను కోల్పోగా.. స్క్వాష్ సింగిల్స్‌లో రజతాలకే పరిమితమైన అభయ్, అనాహత్ లు ఒలింపిక్ బెర్తులను మిస్ చేసుకొన్నారు. పారుల్, తేజస్విన్, హరిత కంచుమోత మోగించారు. ఒక్కరోజే అథ్లెట్లు ఐదు పతకాలు అందించారు.

నగోయ: ఆసియాడ్ ట్రాక్ అండ్ ఫీల్డ్స్ స్వర్ణం భారత్‌ను ఊరిస్తూనే ఉంది. ఆదివారం జరిగిన ఈవెంట్లలో జంపర్లు సర్వేశ్ కుషారే, అన్సీ సోజన్ పసిడి ఖాయమనుకున్న తరుణంలో రజతాలతో సరిపెట్టుకొన్నారు. స్క్వాష్‌లో చరిత్ర సృష్టిస్తారని భావించిన అభయ్, అనహత్ సింగ్ ఫైనల్లో ఓటములు చవిచూడగా.. హెప్టాథ్లాన్‌లో తేజస్విని శంకర్, స్టీపుల్ చేజ్‌లో పారుల్ చౌదరి, 200 మీ. రేస్‌లో హరిత భద్ర కాంస్యాలు సాధించారు. మొత్తంగా క్రీడలకు ఎనిమిదో రోజు భారత్ నాలుగు రజతాలు సహా ఏడు పతకాలు సొంతం చేసుకొంది. బాక్సర్లు నరేందర్, పర్వీన్ హుడా, అంకుష్ సెమీస్ చేరి పతకాలు ఖాయం చేసుకొన్నారు.

**అయ్యో.. సర్వేశ్!**

పురుషుల హై జంప్‌లో సర్వేశ్ కొద్దిలో స్వర్ణం చేజార్చుకొన్నా.. 56 ఏళ్ల తర్వాత ఈ విభాగంలో భారత్‌కు పతకం అందించాడు. ఒక దశలో అగ్రస్థానంలో కొనసాగిన సర్వేశ్.. తొలి ప్రయత్నంలో 2.25 మీటర్ల ఎత్తు దూకడంలో విఫలం కావడంతో రెండో స్థానానికి పడిపోయాడు. చైనీస్ తైపీ జంపర్ చావ్ సువాన్ ఫు కూడా అత్యుత్తమంగా 2.25 మీటర్లే దూకి సర్వేశ్‌తో సమంగా నిలిచాడు. కానీ, అతడు తొలి ప్రయత్నంలోనే ఈ మార్క్‌ను అందుకోవడంతో.. స్వర్ణం సువాన్ సొంతమైంది. ఆఖరి ప్రయత్నంలో సర్వేశ్, సువాన్ 2.28 మీటర్లు దూకేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. కొరియా అథ్లెట్ సంగ్‌యోక్ వు (2.22 మీ.) కాంస్యం దక్కించుకొన్నాడు.

**2 సెం.మీ. దూరంతో..**

లాంగ్ జంపర్ అన్సీ సోజన్ కేవలం 2 సెం.మీ. దూరంలో స్వర్ణాన్ని కోల్పోయింది. ఫైనల్లో ఐదో ప్రయత్నంలో సోజన్ అత్యుత్తమంగా 6.53 మీటర్ల దూరం లంఘించింది. అయితే, చివరి ప్రయత్నంలో చైనా అథ్లెట్ హుయాంగ్ యిగ్యింగ్ 6.55 మీ. దూకి పసిడిని ఎగరేసుకుపోగా.. అన్సీ రజతంతో సరిపెట్టుకొంది. చైనాకే చెందిన మెంగ్యీ టాన్ 6.49 మీ. దూకి కాంస్యం సాధించింది. మరో భారత జంపర్ షైలీ సింగ్ 6.42 మీ. దూకి నాలుగో స్థానంలో నిలిచింది.

**మెరిసిన హరిత...**

మహిళల 200 మీటర్ల రేసులో హరిత భద్ర కాంస్యంతో సత్తాచాటింది. ఫైనల్లో హరిత 23.30 సెకన్ల టైమింగ్‌లో మూడో స్థానంలో నిలిచింది. ఉన్నతి అయ్యప్ప (23.46 సె) ఆరో స్థానం దక్కించుకొంది. సింగపూర్ రేసర్ శాంతి పెరీరా (22.78 సె) స్వర్ణం, చైనా రేసర్ యూజీ చెన్ (22.93 సె) రజతం సొంతం చేసుకొన్నారు. మహిళల 3000 మీ. స్టీపుల్ చేజ్‌లో కాంస్యం దక్కించుకొన్న పారుల్ 9 నిమిషాల 8.67 సెకన్ల టైమింగ్‌తో తన జాతీయ రికార్డును తానే సవరించు కొంది. డెకాథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ 7934 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కంచు పతకం సాధించాడు.

**ఒలింపిక్ బెర్తులు మిస్..**

స్క్వాష్‌లో స్వర్ణ పతకాలు ఖాయంగా తెస్తారనుకున్న మన ప్లేయర్లు నిరాశపరిచారు. సంచలన రీతిలో స్క్వాష్ సింగిల్స్ ఫైనల్ చేరిన అభయ్, అనాహత్ సింగ్‌లు అదే జోరును కొనసాగించలేక రజతాలకే పరిమితమయ్యారు. పురుషుల ఫైనల్లో అభయ్ 0-3 (9-11, 5-11, 5-11)తో డిఫెండింగ్ చాంప్ ఇయాన్ (మలేసియా) చేతిలో చిత్తయ్యాడు. మహిళల తుది పోరులో అనాహత్ 0-3 (4-11, 4-11, 7-11)తో డిఫెండింగ్ చాంప్ శివసంగరి (మలేసియా) చేతిలో పరాజయం పాలైంది. ఈ ఓటములతో అభయ్, అనాహత్‌లు 2028 ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించే చాన్స్‌ని చేజార్చుకొన్నారు.

# అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్ రద్దు.. సెమీస్‌కు భారత్



ఆసియా క్రీడలు 2026లో భాగంగా నేడు జరగాల్సిన భారత్-అఫ్గానిస్థాన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ రద్దు అయింది. భారీ వర్షం కారణంగా టాస్ పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో నేరుగా క్వార్టర్ ఫైనల్‌కు వచ్చిన టీమిండియానే.. సెమీస్‌కు అర్హత సాధించింది. దురదృష్ట వశాత్తు మ్యాచ్ ఆడకుండానే అఫ్గాన్ టోర్నీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. మరోవైపు పాకిస్థాన్-హాంగ్ కాంగ్ మధ్య జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో మెరుగైన ఐసీసీ ర్యాంకింగ్స్ కారణంగా పాకిస్థాన్ అధికారికంగా సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. మంగళవారం బంగ్లాదేశ్-మలేసియా మధ్య జరగనున్న క్వార్టర్ ఫైనల్ విజేత జట్టుతో పాక్ సెమీస్‌లో తలపడనుంది. మరోవైపు శ్రీలంక-నేపాల్ జట్ల మధ్య జరగనున్న క్వార్టర్ ఫైనల్ విజేత జట్టుతో భారత్ సెమీస్‌లో పోటీ పడనుంది.

# షూటింగ్‌లో ఈషా సింగ్‌కు రజతం



ఆసియా క్రీడలు 2026లో భారత షూటర్ ఈషా సింగ్ సత్తా చాటింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో రజత పతకం సాధించింది. సోమవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో పరాజయం పాలైంది. 21 ఏళ్ల ఈషా ఫైనల్లో ఏకంగా ఆరు షూటాఫ్‌లు ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. ప్రతిసారీ ఒత్తిడిని తట్టుకుని నిలిచిన ఆమె.. చివరి టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో ఓడిపోయింది. ఫైనల్లో ఒక దశలో ఈషా నాలుగో స్థానంలో ఉండటంతో పతకం చేజారే పరిస్థితి కనిపించింది. అయితే కీలక సమయంలో అద్భుతంగా పుంజుకుంది. వరుసగా ఐదింటికి ఐదు షాట్లు లక్ష్యాన్ని తాకడంతో పతకాన్ని ఖాయం చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ స్థానంలో ఉన్న హైదరాబాద్ అమ్మాయి ఈషా.. ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకుంది.

**పింకీకి కాంస్యం**

కురాష్ 78 కిలోల విభాగంలో భారత అథ్లెట్ పింకీ బల్హారాకు కాంస్య పతకం దక్కింది. సెమీ ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన అథ్లెట్‌పై పింకీ 0-5 తేడాతో ఓటమి పాలైంది. మరోవైపు ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా బోర్గోహైన్ 75 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన సియోంగ్ సుయోన్‌పై విజయం సాధించింది. దీంతో ఆసియా క్రీడల బాక్సింగ్ పోటీలో వరుసగా తన రెండో పతకాన్ని ఖాయం చేసుకుంది. టోర్నమెంట్‌లో తన మొదటి బౌట్‌లోనే పోటీపడిన లవ్లీనా.. సియోంగ్‌ను 5-0 తేడాతో ఓడించి చివరి నాలుగు స్థానాలకు దూసుకెళ్లింది. దీంతో ఆమె కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంది.

# ఇంకా బాధగానే ఉంది..



**ఆసియా గేమ్స్‌లో ఓటమిపై సింధు పోస్ట్**

ఆసియా గేమ్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఓటమి పాలైన సంగతి తెలిసిందే. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో చైనా స్టార్ చెన్ యుఫీ చేతిలో సింధు పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ ఓటమి అనంతరం సింధు ఆసియా క్రీడల నిర్వాహకులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 18 గంటల్లో 3 మ్యాచ్‌లు పెట్టడం వల్ల తగినంత విశ్రాంతి దొరకలేదని, దీంతో కాళ్లు కదలలేదని తెలిపింది. ఈ క్రమంలో మళ్లీ తాజాగా ఎక్స్ వేదికగా నిరాశ వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టింది. కీలక కోర్టులో వీడియో రివ్యూ సదుపాయం లేకపోవడాన్ని కూడా ప్రస్తావించింది. 'ఆసియా గేమ్స్‌లో నా ప్రయాణం ముగిసింది. కానీ ఆ ఓటమి బాధ నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నా. క్వార్టర్ ఫైనల్‌లో మ్యాచ్‌ను ముగించేందుకు దగ్గరగా వచ్చిన ఆ మూడు పాయింట్లు నన్ను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. దాని గురించే మళ్లీ మళ్లీ ఆలోచిస్తూ ఉన్నా. ఆసియా గేమ్స్ లాంటి కీలక టోర్నీల్లో వీడియో రిఫరల్ సదుపాయం అందుబాటులో లేకపోవడం బాధాకరం. రెండో గేమ్‌లో కొన్ని కీలక లైన్ కాల్స్ తనకు అనుకూలంగా వచ్చి ఉంటే మ్యాచ్ పరిస్థితి మారేదేమో! 18 గంటల్లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చింది. ఇది శరీరంపై ప్రభావం చూపింది' అని సింధు వెల్లడించింది.

**ఈ ఓటమి నా ప్రయాణాన్ని నిర్ణయించదు..**

ఓటమితో బాధపడుతున్నప్పటికీ.. ఇప్పటివరకు సాగిన తన ప్రయాణంపై సింధు గర్వం వ్యక్తం చేసింది. '2014లో నా తొలి ఆసియా గేమ్స్ నుంచి ఇప్పటి నాలుగో ఆసియా గేమ్స్ వరకు.. 12 ఏళ్లుగా భారత్ కోసం నా సర్వస్వం ధారపోశాను. ఈ ప్రయాణం నాకు ఎంతో ప్రత్యేకమైనది. అందుకే ఈ క్షణాన్ని కూడా అనుభూతి చెందనివ్వాలి. ఒక్క బాధాకరమైన ఫలితం నా మొత్తం ప్రయాణాన్ని నిర్వచించలేదు. నా టీమ్‌తో కలిసి ఇప్పటికే జరిగిన తప్పులపై సమీక్షిస్తున్నా. వాటిని సరిదిద్దుకుంటా. నేను బాధపడుతున్నా.. అన్న మాట వాస్తవం. ఇంతగా బాధపడుతున్నానంటే ఇప్పటికీ నాకు ఈ ఆటపై అంతే ప్రేమ ఉందని అర్థం. నాకు ఇంకా గెలవాలనే కోరిక ఉంది. కోర్టులో నా సర్వస్వం ఇస్తూనే ఉంటా' అని సింధు ధీమా వ్యక్తం చేసింది.

# మెస్సి మ్యాజిక్..వీడియో వైరల్





ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి మరోసారి తన మ్యాజిక్ చూపించాడు. ఇంటర్ మయామి తరఫున ప్రాతినిధ్యం వహిస్తోన్న మెస్సి.. కొలంబస్ క్రూతో జరిగిన మేజర్ లీగ్ సాకర్(మీఎూ) మ్యాచ్‌లో అద్భుతమైన ఫ్రీ కిక్‌తో గోల్ చేశాడు. అత్యంత ఇరుకైన కోణం నుంచి మెస్సి కొట్టిన ఫ్రీ కిక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్‌లో కొలంబస్ క్రూ తొలుత ఆధిక్యంలోకి వెళ్లింది. 28వ నిమిషంలో జోసెఫ్ మార్టినెజ్ పెనాల్టీని గోల్‌గా మలిచి జట్టుకు 1-0 ఆధిక్యం అందించాడు. అయితే కేవలం ఐదు నిమిషాలకే మెస్సి తన మార్కు చూపించాడు. గోల్‌పోస్ట్‌కు కుడి వైపున అత్యంత ఇరుకైన కోణంలో లభించిన ఫ్రీ కిక్‌ను నేరుగా గోల్‌పోస్ట్ వైపు పంపించాడు. బంతి అద్భుతంగా నెట్‌లోకి దూసుకెళ్లడంతో గోల్‌కీపర్‌తో పాటు మైదానంలోని మెస్సి సహచరులు కూడా ఆశ్చర్యపోయారు. దీంతో ఇంటర్ మయామి 1-1తో స్కోరు సమం చేసింది. ఈ గోల్‌తో మెస్సి ఈ సీజన్‌లో తన రెగ్యులర్ సీజన్ గోల్స్ సంఖ్యను 21కి పెంచుకున్నాడు. ఈ గోల్ వైరల్ అవుతుండటంతో అభిమానులు 'ఇది అసాధ్యం' అంటూ కామెంట్లు పెడుతున్నారు.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 29 సెప్టెంబరు 2026 X

# కల్కి సీక్వెల్‌లో క్రేజీ ట్విస్ట్..

## మళ్లీ సీన్‌లోకి దుల్కర్ సల్మాన్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిం చిన విజువల్ వండర్ కల్కి 2898 ఏడీ ఎంతటి ఘనవిజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. సైన్స్ ఫిక్షన్, పురాణాల కలయికతో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించింది. కల్కిగా ప్రభాస్..నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు అందరి దృష్టి ఈ సినిమా సీక్వెల్ అయిన కల్కి 2 పైనే నెలకొంది. ఈ సీక్వెల్‌కి సంబంధించి రోజుకో ఆసక్తికరమైన వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సెకండ్ పార్ట్‌లో కూడా దుల్కర్ సల్మాన్ కీలక పాత్రలో కనిపించనున్నాడట. కల్కి మొదటి భాగంలో మలయాళ వర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ కెప్టెన్ పాత్రలో కనిపించాడు. భైరవను పెంచిన పెంపుడు తండ్రి పాత్రలో అతిథి పాత్రలో మెరిసి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాడు. అయితే పార్ట్-1లో ఆయన కనిపించింది కొన్ని నిమిషాలే అయినప్పటికీ, కథాగమనంలో ఆ పాత్ర ఎంతో కీలకమైనదిగా నిలిచింది. కాగా, ఇప్పుడు రాబోయే సీక్వెల్ కల్కి 2లో కూడా దుల్కర్ సల్మాన్ నటించబోతున్నారని పరిశ్రమ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. పార్ట్-2 లో దుల్కర్ సల్మాన్ పాత్రకు సంబంధించిన మరికొన్ని కీలక సన్నివేశాలను నాగ్ అశ్విన్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భైరవ గతానికి సంబంధించిన ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో కెప్టెన్ పాత్ర నిడివి మరింత ఎక్కువగా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ - దుల్కర్ మధ్య సీన్స్ పీక్స్ ఉండబోతున్నా యట. తొలి భాగంలో వదిలేసిన కొన్ని కీలకమైన ముడులను సీక్వెల్‌లో దుల్కర్ పాత్ర ద్వారానే విప్పబోతున్నాడని టాక్. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న ఈ సీక్వెల్‌లో దుల్కర్ సల్మాన్ మళ్లీ కనిపించనుండటంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వినీదత్ నిర్మిస్తు న్న ఈ సీక్వెల్ షూటింగ్ త్వరలోనే మరింత వేగవంతం కానుంది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎన్ని రికార్డులు తిరగరాస్తాడో చూడాలి.

## 'ఓజీ' తర్వాత తెలుగులో

# రాజకుమారి మరో పాట



మోడ్రన్ రిలేషన్‌షిప్స్, మానవ సంబంధాలు, తరాల మధ్య మారుతున్న ఆలోచనా విధానాలను కథాంశంగా తెరకెక్కిన చిత్రం 'ఇంప్యూర్'. అమెరికాలో స్థిరపడిన తెలుగు అమ్మాయి వారాహి మల్లిపాముల కథ అందించడంతో పాటు నటిగా, నిర్మాతగా ఈ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. నిశాంతి ఇవని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో యష్ను, వారాహి, సాయి కృష్ణ ప్రధాన పాత్రల్లో నటించారు. తల్లి శ్రీదేవి మల్లిపాములతో కలిసి వారాహి ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 2న 'ఇంప్యూర్' థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన 'ఇంప్యూర్' ట్రైలర్‌తో పాటు 'ఓఎంజీ' (ఓ మై గాడ్) పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తెలుగు మూలాలు ఉన్న ప్రముఖ అమెరికన్ ర్యాపర్, సింగర్ రాజకుమారి ఈ పాటను ఆలపించడం ఈ పాట ప్రత్యేకత. ఈ చిత్రంతో రాజకుమారి సంగీత దర్శకురాలిగా కూడా పరిచయం అవుతున్నారు. 'ఓఎంజీ'తో పాటు మరో పాటను కూడా ఆమె పాడారు. సినిమాలో ప్రత్యేక అతిథి పాత్రలోనూ రాజకుమారి కనిపించనున్నట్లు నిర్మాత శ్రీదేవి మల్లిపాముల తెలిపారు. రాజకుమారి గతంలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ నటించిన 'జవాన్' టైటిల్ ట్రాక్‌తో పాటు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'లోని 'ధోప్...' పాటను ఆలపించారు. పవన్‌కళ్యాణ్ నటించిన 'ఓజీ' లోని 'ఫైర్ స్టోర్మ్' పాటతోనూ ఆమె తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. 'ఓజీ' పాట తర్వాత తెలుగులో రాజకుమారి పాడిన మరో పాటగా 'ఇంప్యూర్'లోని 'ఓఎంజీ' నిలిచింది. ఈ పాటకు కదలి సత్యనారాయణ తెలుగు సాహిత్యం అందించారు. నిర్మాత శ్రీదేవి మల్లిపాముల మాట్లాడుతూ "కాలంతో పాటు సమాజంలోనూ ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఆ మార్పులను ప్రతిబింబిస్తూ మోడ్రన్ రిలేషన్‌షిప్స్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిం చాం. మహిళలను సమాజం చూసే కోణాన్ని సున్నితం గా ప్రశ్నించే అంశాలు ఇందులో ఉన్నాయి. మానవ సంబంధాల నేపథ్యంలో ఆధునిక తరం, అంతకు ముందు తరం మధ్య ఎలాంటి అనుబంధం ఉండాలనే విషయాన్ని ఈ సినిమా చెబు తుంది. జెన్‌జీతో పాటు అన్ని వయసుల ప్రేక్షకులను, అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం" అని తెలిపారు.

# అప్పుడు వెంకీకి నేనెవరో తెలియదు: త్రివిక్రమ్



"చాలా ఆసక్తికర కాన్సెప్ట్‌తో ఈ సినిమా చేశాం. ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయి. 'ఆదర్శ కుటుంబం'.. ఇది మామూలు కుటుంబం కాదు..వేరే లెవల్‌లో ఉంటుంది" అని అన్నారు హీరో వెంకటేశ్. ఆయన కథానాయకుడిగా త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించిన చిత్రం 'ఆదర్శ కుటుంబం- హౌస్ నెం 47'. శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్ హీరోయిన్లు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మించారు. సినిమా అక్టోబరు 9న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన వేడుకలో ఈ చిత్రం నుంచి 'నారాయణ మ్మ' అంటూ సాగే పాటను విడుదల చేశారు. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. ప్రభ, రామ్ మిర్యాల ఆలపించారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్ మాట్లాడుతూ.. 'పెళ్లికాని ప్రసాద్' లాంటి పాత్రలు అయిపోయాయి కాబట్టి, ఓ సరికొత్త స్క్రిప్ట్‌తో త్రివిక్రమ్ వచ్చారు. ఈ సినిమాను మీరంతా తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. ఇందులో యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ సెంటిమెంట్ అన్నీ ఉంటాయి. చినబాబు, నాగవంశీ మంచి మనుషులు. వారి బ్యానర్‌లో సినిమా చేయడం సంతోషంగా ఉందని అన్నారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ.. విక్టరీ వెంకటేశ్ నా అభిమాన నటుడు. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో 'పవిత్రబంధం' చిత్రం కోసం మొదటి డైలాగ్ రాశాను. అప్పుడు ఆయనకు నేనెవరో తెలియదు. ఒక రోజు 'అతనెవరు? చాలా బాగా డైలాగ్స్ రాస్తున్నారు' అని ముత్యాల సుబ్బయ్యగారితో మాట్లాడుతూ మెచ్చుకోవడం చూశా. 'నువ్వు నాకు నచ్చావ్' కథ చెప్పడానికి వెళ్ళినప్పుడు, నేను చెప్తే గుర్తు చేసుకున్నారు. అలా నా జర్నీ మొట్టమొదట ఆయనతోనే స్టార్ట్ చేశాను. ఆయన నాతో ఎంత క్లోజ్ గా ఉన్నప్పటికీ, నేను కాస్త భయంగానే ఉంటాను. గౌరవంతో కూడిన ఇష్టం వలన వచ్చిన భయం అనుకుంటాను అది. ఇన్ని సినిమాలు చేసిన తర్వాత కూడా ఆయన సినిమా పట్ల అంతే తపన చూపిస్తూ ఉంటారు. ఒంట్లో బాగోకపోయినా సరే డబ్బింగ్ పూర్తి చేశారని అన్నారు. హీరోయిన్లు శ్రీనిధి శెట్టి, డింపుల్ హయతి, నివేదా పేతురాజ్, సంగీత దర్శకుడు తమన్, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దాదా.. బాలయ్య ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్



నటసింహం నందమూరి బాలకృష్ణ వయసు పెరుగుతున్న కొద్దీ యంగ్ హీరోలకు గట్టి పోటీనిస్తూ, అంతకంటే రెట్టింపు స్పీడ్‌తో సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తున్నారు. ప్రస్తుతం 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఆయన 'దాదా' సినిమా చేస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తోన్న ఈ భారీ మాస్ ఎంటర్‌టైనర్‌కు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఇస్తున్న మాస్ వైబ్స్ వేరే లెవల్‌లో ఉన్నాయి. ఈ చిత్రంలో బాలయ్య సరసన చందమామ కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో మంచు మనోజ్ ఓ పవర్‌ఫుల్ పాత్రలో అలరించబోతు న్నారు. అయితే జూన్‌లో ఈ సినిమా లోని ఒక హై వోల్టేజ్ యాక్షన్ సీన్ చిత్రీకరిస్తుండగా బాలయ్యకి గాయమైన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు చిన్న శస్త్రచికిత్స జరగగా, వైద్యుల సలహా మేరకు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రస్తుతం బాలయ్య ఫ్యాన్స్‌కి ఊరటనిచ్చే ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ బయటకు వచ్చింది. బాలకృష్ణ పూర్తిగా కోలుకున్నారని, మళ్ళీ మునుపటి జోష్‌తో సెట్స్‌లోకి అడుగుపెట్టేం దుకు రెడీ అవుతున్నారని సమాచారం. లేటెస్ట్ ఫిలింనగర్ టాక్ ప్రకారం 'దాదా' కొత్త షెడ్యూల్ సెప్టెంబరు 29 నుంచి మైసూర్‌లో ప్రారంభం కానుందట. ముందుగా ఇతర కీలక నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కించేందుకు డైరెక్టర్ గోపీచంద్ మలినేని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇక అక్టోబర్‌లో నటసింహం స్వయంగా ఈ మైసూర్ షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నారట. బాలయ్య సెట్స్‌లోకి అడుగుపెట్టగానే ఆయనపై కొన్ని భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ఎమోషనల్ అండ్ డ్రామా ఎపిసోడ్స్ ను షూట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ఈ షెడ్యూల్‌తో పెండింగ్ ఉన్న ప్రధాన సన్నివేశాలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా ముగించి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల వేగాన్ని పెంచాలని టీమ్ భావిస్తోంది. అయితే అభిమానులకు వేధిస్తున్న ఓ ముఖ్యమైన ప్రశ్న.. ఈ సినిమా అనుకున్న సమయానికి థియేటర్లలోకి వస్తుందా? దాదాను డిసెంబరు 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తామని ముహూర్తం ఖరారు చేశారు. కానీ బాలయ్య షూటింగ్‌లో పాల్గొనడంపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో డిసెంబరు 24 రిలీజ్ సాధ్యమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేతిలో కేవలం పరిమిత సమయం మాత్రమే ఉంది. ఈ కొద్దిరోజుల్లోనే పెండింగ్ షూటింగ్ పూర్తి చేయాలి, కొంత వీఎఫ్ఎక్స్, రీ-రికార్డింగ్, డబ్బింగ్ పనులు ముగించాలి. దాంతో పాటు ప్రమోషన్స్, ప్రీ-రిలీజ్ ఈవెంట్స్ ప్లాన్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు పండుగ సీజన్ సంక్రాంతికి వెళ్దామంటే.. అక్కడ ఇప్పటికే భారీ పోటీ నెలకొంది. అందుకే మేకర్స్ రిలీజ్ డేట్ ఒత్తిడిని పక్కన పెట్టి, ముందుగా సినిమా చిత్రీకరణను సాఫీగా పూర్తి చేయడంపైనే దృష్టి పెట్టారట. మరి ఈ ప్రతిబంధకాలను దాటుకుని నందమూరి బాలకృష్ణ అనుకున్నట్లు గానే డిసెంబరు 24న 'దాదా'గా థియేటర్లలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద మాస్ తాండవం చేస్తారో లేదో చూడాలి.

## 'బాహుబలి' క్లిప్‌తో

# అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ మరోసారి టాలీవుడ్ సినిమా సన్నివేశాన్ని తన సందేశం కోసం ఉపయోగించుకుంది. ఇటీవల నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి'లోని యాక్షన్ సన్నివేశాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇరాన్.. తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'బాహుబలి' నుంచి ఓ ఫైట్ క్లిప్‌ను పోస్ట్ చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తన సోషల్ మీడియా ఖాతాలో 'బాహుబలి'లోని కీలకమైన యుద్ధ సన్నివేశాన్ని షేర్ చేసింది. కాలకేయుల సైన్యంతో బాహుబలి పోరాడే సన్నివేశాలు ఈ వీడియోలో ఉన్నాయి. ఈ క్లిప్‌కు ఇరాన్ తన దేశ వైఖరిని వివరించే సందేశాన్ని జోడించింది. తమ దేశం ఎవరికీ తలవంచబోదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఐక్యరాజ్యసమితి సమావేశంలో స్పష్టం చేసిన విషయాన్ని రాయబార కార్యాలయం గుర్తు చేసింది. బాహుబలి కాలకేయు లను ఎలాగైతే ఎదుర్కొన్నాడో.. మా మాతృభూమి కోసం మేం కూడా మా రక్తాన్ని త్యాగంగా ధారపోస్తాం. మేం ఎప్పటికీ తలవంచం.. మోకాళ్లపై వంగం" అని పేర్కొన్నారు. మొన్న 'భగవంత్ కేసరి'.. ఇప్పుడు ప్రభాస్ 'బాహుబలి' సన్నివేశాన్ని ఉపయోగించడంతో మరోసారి తెలుగు సినిమా సోషల్ మీడియా లో అంతర్జాతీయ స్థాయిలో చర్చకు వచ్చింది.